


# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

ఫిబ్రవరి 2009

సంపుటి: 1

సంచిక: 1




## గ్రామీణాభివృద్ధికి దోహదపడే శిక్షణాసంస్థ "అపార్డ్"





1954లో నెలకొల్పిన డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ భవనం.
ఈ శిక్షణా సంస్థే అనేక పరిణామాల అనంతరం “అపార్డ్”గా మారింది.

స్థానిక పాలన
గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 1 సంచిక: 1

ఫిబ్రవరి, 2009



చీఫ్ ఎడిటర్

ఫణి కుమార్

ఎడిటోరియల్ బోర్డు

డి. రామకృష్ణ, ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)

కె. అంబరీష్, ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)

సెబాస్టియన్ రాజు, ఎ.పి.ఏ.ఎస్. (రిటైర్డ్)

బ్రిగేడియర్ డి.వి. రావు

మహమ్మద్ తకీయుద్దీన్

ఎమ్.ఏ. కుమార రాజా

హెచ్. కూర్మారావు

డాక్టర్ ఆర్. అరుణ జ్యోతి

ఎన్. విజయ కుమార్

బి. నరేంద్రనాథ్ రావు

డాక్టర్ వి.ఎస్.ఎస్. ప్రసాద్

డాక్టర్ సి. కృష్ణ మోహనరావు



ప్రచురణ

ఎ.ఎం.ఆర్. అపార్డ్

రాజేంద్రనగర్

హైదరాబాద్-500 030

ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ & ఫ్యాక్స్ : 040-24018656

E-mail ID: peshicomamapard@ap.gov.in


# విషయ సూచిక


సంపాదకీయం - పల్లెప్రగతికి పట్టుకొమ్మ ..... 2

రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి - సందేశం ..... 3

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి. చిన్నా రెడ్డి - సందేశం ..... 4

పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి - సందేశం ..... 5

గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ కె. రాజు - సందేశం ..... 6

పంచాయితీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీమతి చిత్రా రామచంద్రన్ - సందేశం ..... 7

సుశిక్షిత సైన్యం. . . కేరాఫ్ 'అపార్డ్' ..... 8

వాటర్‌షెడ్ యాజమాన్యాన్ని మెరుగుపరచుకోవటం ఎట్లా? ..... 9

అభివృద్ధి ఫలాలు అట్టడుగుస్థాయికి చేరాలంటే... ..... 11

ఆరోగ్యమే మనకు మహాభాగ్యం ..... 13

పంచాయితీ రాజ్ సంస్థలు - వాటి ప్రణాళికలు ..... 16

ఉపాధి హామీ ఊరిని కాపాడింది ..... 18

వ్యవసాయంలో మహిళల పాత్రే ఎక్కువ ..... 20

దేశంలోనే ప్రథమంగా మన రాష్ట్రంలో
ప్రభుత్వ - స్వచ్ఛంద సంస్థల సంయుక్త సంఘం ..... 21

'అపార్డ్' శిక్షణా శిబిరాలు ..... 22

భారతదేశంలో పంచాయితీరాజ్ అభివృద్ధి కోసం
కేంద్ర ప్రభుత్వం నియమించిన వివిధ కమిటీలు ..... 23

ఆనాటి బంజరు భూమి ఈ నాటి బంగారు భూమి ..... 24

పంచాయితీలు పచ్చగా ఉండాలంటే... ..... 26

ఉపాధి హామీ మా బ్రతుకులకు హామీ ..... 30

గ్రామీణాభివృద్ధికి దోహద పడే శిక్షణా సంస్థ 'అపార్డ్' ..... 32

బీడు భూముల్లో బంగారు పంటలు ..... 36

బతుక్కి భరోసా - జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ..... 39

ఉపద్రవాలను ఎదుర్కోవటం ఎట్లా? ..... 41

అందరికీ అవసరమైంది, కావల్సింది "ఓపెన్ సోర్స్" ..... 42

వృధాగా పోయే నీటికి అడ్డుకట్ట ..... 48

దూర విద్యా విధానంలో 'అపార్డ్' శిక్షణ ..... 49

ఆంధ్రులకు చిరస్మరణీయుడైన ఆంగ్లేయుడు సి.పి. బ్రౌన్ ..... 50

అపార్డ్, టాటా ఇన్‌స్టిట్యూట్‌ల/అవగాహనా ఒప్పందం ..... 54

బడుగుల 'సామాజిక సాధికారత-సమానత్వం'
కోసం 'అపార్డ్'లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు ..... 55

మన మాటలు పోగులు పెడుతున్నాయ్! ..... 56

మన గ్రామం, మన సమస్యలు, మన పణాళికలు ..... 58

ప్రతి చేతికి పని ప్రతి బిడ్డకి చదువు ..... 62

సంపాదకీయం

# పల్లె ప్రగతికి పట్టుకొమ్మ

దేశాభివృద్ధికి పల్లెసీమలే పట్టుకొమ్మలని గాంధీ మహాత్ముడనేవారు. ఎందుకంటే, భారతదేశం గ్రామాల్లోనే నివశిస్తుంది కాబట్టి. దేశ, రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల్లో పల్లెలదే ప్రముఖస్థానం. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతాయి.

ఈ గ్రామీణాభివృద్ధి సాధించడంలో మూడంచెల్లో పనిచేస్తున్న స్థానిక పరిపాలనా వ్యవస్థే కీలకం. ఈ వ్యవస్థకు సరైన విధులు, చాలినన్ని నిధులు అందించటంతో పాటు, వ్యవస్థలో బాధ్యులుగా ఉన్న అధికారులకు, వ్యవస్థకు నాయకత్వం వహించే ప్రజా ప్రతినిధులకు శిక్షణ ఇవ్వటం అవసరం. వారు సరైన దృక్పథం అలవరచుకునేలా చేయటం మరీ మరీ అవసరం.

1954లో చిరుమొలకగా ప్రారంభమై, నానాటికీ స్థాయి మెరుగుపరచుకుంటూ నేటికి మహావృక్షంగా ఎదిగిన 'అపార్డ్' తన సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు దాటింది. గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ వ్యవస్థ కోసం సుశిక్షితులైన అధికార, ప్రజాప్రతినిధుల బృందాలను తయారుచేసే పనిలో బహుముఖమైన కార్యక్రమాలను అమలుచేస్తోంది.

ఈ కార్యక్రమాల్లో భాగంగానే గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ వ్యవస్థ కోసం ఇప్పడు 'స్థానిక పాలన' అనే మాసపత్రికను 'అపార్డ్' ప్రారంభిస్తున్నది. గ్రామీణాభివృద్ధికి అవసరమైన అంశాలను చర్చించటంతో పాటు, క్షేత్ర స్థాయిలోని అభివృద్ధి అనుభవాలను పంచుకోవటంలో కూడా ఈ పత్రిక ఉపయోగపడుతుందని భావిస్తున్నాం.

గ్రామసభలు, గ్రామ ప్రణాళికలు వంటి అంశాలే కాక, గ్రామీణాభివృద్ధిలో ఎదురయ్యే ఆటంకాలు, అడ్డంకులు, సమస్యలు, వాటికి పరిష్కారాలు మొదలైనవన్నీ ఈ పత్రికలో చర్చకు రావాలని ఆశిస్తున్నాం. గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ రంగాల్లో పనిచేస్తున్నవారు, సంబంధం ఉన్నవారు తమ తమ అభివృద్ధి అనుభవాలను, ఆలోచనలను ఈ గ్రామీణ వికాస మాసపత్రికతో పంచుకోవాలని కోరుతున్నాం. ఒక్క మాటలో చెప్పాలంటే, పల్లె ప్రగతికి ఈ పత్రిక పట్టుకొమ్మలా ఉండాలని కోరుకుంటున్నాం.

**ఫణి కుమార్**
కమిషనర్



డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి
రాష్ట్ర ముఖ్యమంత్రి

# సందేశం

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి విషయాలపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహించే సంస్థ ఏ.యం.ఆర్. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ 'స్థానిక పాలన' అనే పత్రికను ప్రారంభించడం ఎంతో ముదావహం.

మన రాష్ట్రంలో 70 శాతం ప్రజలు గ్రామాలలో నివశిస్తున్నారు. అందువలన గ్రామీణాభివృద్ధి ద్వారానే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం. ఇదే మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణాభివృద్ధికోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. వీటిని నిర్వహించటంలో పంచాయితీరాజ్ సంస్థలు ప్రధాన భూమిక నిర్వహిస్తున్నాయి.

ఈ పత్రిక గ్రామీణాభివృద్ధి రంగాలలో పనిచేసే వారికి ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల గురించిన సమాచారం అందించడమే కాకుండా క్షేత్రస్థాయిలో పనిచేసేవారి అనుభవాలు పంచుకోవడానికి ఉపయోగకరంగా ఉండాలని ఆశిస్తున్నాను.

(డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి)



**శ్రీ జి. చిన్నారెడ్డి**
గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

# సందేశం

ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ వారు గ్రామీణ వికాసానికి దోహద పడే "స్థానిక పాలన" పత్రికను ప్రారంభిస్తున్న సందర్భంలో నా అభినందనలు తెలియజేస్తున్నాను. గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ రంగంలో పని చేసే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, కార్యకర్తలకు తాజా సమాచారం అందిస్తూ నూతన కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యలను విశ్లేషించి చర్చించాల్సిన బాధ్యత ఉంది. ఈ రెండు విధులను నిర్వహించటానికి ఈ పత్రిక వేదిక కాగలదు.

ఈ పత్రికలో గ్రామీణ వికాసానికి దోహదపడేటటువంటి వ్యాసాలు, అనుభవాలు, నూతన పథకాల సమాచారం, వార్తా విశేషాలు తదితర అంశాలను ప్రచురించటం ద్వారా గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ సంస్థల్లోని పనిచేసే వారికి కార్యక్రమాల అమలులో ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆశిస్తున్నాను.

జి. చిన్నారెడ్డి
(శ్రీ జి. చిన్నారెడ్డి)



**శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి**
పంచాయతీ రాజ్ మంత్రివర్యులు

# సందేశం

గ్రామీణాభివృద్ధిలో పంచాయితీ రాజ్ సంస్థలు కీలకపాత్ర వహిసుతన్నాయి. వాటికి నాయకత్వం వహించే ప్రజాప్రతినిధులకు, పనిచేసే సిబ్బందికి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి అంశాలపై సమగ్ర అవగాహన అవసరం. శిక్షణా కార్యక్రమాల ద్వారా ఏ.యం.ఆర్. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ ఈ అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నది.

అపార్డు ప్రారంభిస్తున్న 'స్థానిక పాలన' పత్రిక క్షేత్ర స్థాయిలో పనిచేసే పంచాయితీ రాజ్ సిబ్బందికి ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై సమగ్ర సమాచారం అందించడాన్ని ఉపయుక్తంగా ఉంటుందని, అలాగే పంచాయితీ రాజ్ అంశాలపై చర్చకు ఈ పత్రిక వేదిక కాగలదని ఆశిస్తున్నాను.

(శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి)



**శ్రీ కె. రాజు,** ఐ.ఏ.ఎస్.
ముఖ్య కార్యదర్శి, గ్రామీణాభివృద్ధి శాఖ

# సందేశం

అభివృద్ధికి అనేక కోణాలు ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి రంగంలో పనిచేసే వారికి ఈ విషయంపై స్పష్టమైన అవగాహన అవసరం. ఈ రంగంలో వివిధ దృక్పథాలు, జరిగే మార్పులు, విధానాలు, ప్రజల మధ్య మరింత విస్తృతంగా ప్రచారం కావాలి. అప్పుడే గ్రామీణాభివృద్ధి పథకాలు మరింత విజయవంతమౌతాయి. గ్రామీణాభివృద్ధిపై విశ్వవిద్యాలయ స్థాయిలోను, పరిశోధనా సంస్థలలోను విస్తృత చర్చ జరుగుతుంది. వాటిపై జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో వ్యాసాలు ప్రచురితమవుతున్నాయి. ఈ వ్యాసార సారాంశాన్ని క్షేత్ర స్థాయిలో పనిచేసే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ముఖ్యంగా సామాన్య ప్రజానీకానికి అందించవలసిన అవసరం ఉంది.

ఈ సందర్భంలో ఎ.యం.ఆర్–ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ "స్థానిక పాలన" పత్రికను ప్రారంభించాలని నిర్ణయించడం ముదావహం. ఈ పత్రిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాసానికి దోహదపడుతుందని ఆశిస్తున్నాను.

కె. రాజు
(శ్రీ కె. రాజు)



**శ్రీమతి చిత్రా రామచంద్రన్,** ఐ.ఏ.ఎస్.
కార్యదర్శి, పంచాయితీరాజ్ శాఖ

# సందేశం

స్థానిక సంస్థలను సమర్థవంతంగా నిర్వహించడానికి, ఆయా సంస్థలలో పనిచేసే ప్రజాప్రతినిధులు, అధికార్లకు నిత్యం ఈ రంగాలలో జరిగే మార్పులకై స్పష్టమైన పరిజ్ఞానం ఎంతైనా అవసరం. ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలపై గురించిన సమాచారం వారికి అందచేయవలసి ఉంది.

ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఏ.యం.ఆర్. అపార్డ్ వారు పత్రికను ప్రారంభించడం ఆనందదాయకం. ఈ పత్రిక ద్వారా పంచాయితీ రాజ్ సంస్థలలో జరుగుతున్న మార్పులు, చేపడుతున్న నూతన కార్యక్రమాల గురించిన తాజా సమాచారం అందించడం ద్వారా పంచాయితీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి దోహద పడగలదని ఆశిస్తూ, నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

చిత్రా రామచంద్రన్

(శ్రీమతి చిత్రా రామచంద్రన్)






# సుశిక్షిత సైన్యం... కేరాఫ్ 'అపార్డ్'

- ప్రభుత్వోద్యోగుల శక్తి, సామర్థ్యాల పెంపే లక్ష్యం.
- ప్రభుత్వ లక్ష్యాల సాధనలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న వైనం
- గ్రామీణాభివృద్ధికి చేయూత

ప్రపంచీకరణ నేపథ్యంలో కాలానుగుణంగా వస్తున్న మార్పులు, వృత్తిపరంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా, సకాలంలో లక్ష్యాలను సాధించేలా ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక శిక్షణలు ఇస్తూ ప్రభుత్వ ఆశయ సాధనలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తోంది. ఎలిమినేటి మాధవరెడ్డి రాష్ట్ర గ్రామాభివృద్ధి శిక్షణా సంస్థ. నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు అందజేస్తూ... ఉద్యోగులకు ఆయా అంశాల్లో తర్ఫీదునిస్తూ సుశిక్షిత సైన్యంగా మలుస్తోంది. ఆ సైన్యాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికి అందిస్తోంది. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలన్న జాతిపిత మహాత్మగాంధీ స్ఫూర్తితో దినదిన ప్రవర్ధమానం చెందుతోంది అపార్ట్ (ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్).

ఇది కంప్యూటర్ యుగం. హోటల్ బిల్లు నుంచి ఎయిర్ టిక్కెట్ వరకు అంతా కంప్యూటర్లదే హడావిడి. పని కూడా సులువే. ప్రభుత్వ శాఖల్లోనూ వీటి సేవలు వేగంగా విస్తరించాయి. అయితే అతికొద్ది మందికి మాత్రమే వీటిపై అవగాహన ఉంది. మరి మిగతా వారి సంగతేంటి?

ఉద్యోగ విధి నిర్వహణలో బాగా రాణించాలంటే శక్తి, సామర్థ్యాలు తప్పనిసరి. ఇవి ఉన్నవారికి అతి తక్కువ కాలంలోనే పదోన్నతుల పంట పండుతుంది. ఈ అవకాశం కొద్దిమందికే దక్కుతుంది. ఇక మిగతా ఉద్యోగుల మాటేంటి? వారికెప్పుడు ఈ సువర్ణ అవకాశం దక్కేది?

అత్యధిక మెజార్టీతో ఒకాయన మండలాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రజల్లో మంచి కీర్తి, ప్రతిష్ఠలే ఉన్నాయి. మంచి గుర్తింపే ఉంది. కానీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలేంటో తెలియవు. ప్రజలకు ఏం చేయాలో తెలియదు. ఒక్క మాటలో చెప్పాలంటే తన కనీస బాధ్యతలు, అధికారాలు కూడా తెలియవు. అయినా... ప్రజలు మళ్ళీ ఆ ప్రజాప్రతినిధినే ఎన్నుకుంటారా?

వీటన్నింటికీ సమాధానం 'అపార్డ్'. ఉద్యోగుల విధి నిర్వహణలో బాగా రాణించాలంటే అవసరమైన శిక్షణలు, సలహాలు, సూచనలను ఇవ్వడమే కాకుండా వారి బాధ్యతలను బోధిస్తుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది. ప్రజాప్రతినిధులకు సైతం కర్తవ్య ప్రబోధను చేస్తుంది. అందులో భాగంగానే వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను రూపొందించి, దాన్ని సమర్థవంతంగా అమలుజేస్తోంది.

### పంచాయతీ రాజ్ శాఖలో 5,485 మంది ఉద్యోగులకు కంప్యూటర్ శిక్షణ:

పంచాయతీ రాజ్ వ్యవస్థలోని 5,485 మంది అధికారులకు, ఉద్యోగులకు కంప్యూటర్‌పై పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ (అపార్డ్) ప్రత్యేక శిక్షణలకు కార్యోన్ముఖం అయింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉద్యోగులు వినియోగించుకొనేలా చేయడమే ఈ శిక్షణల ముఖ్యోద్దేశం. అందులో భాగంగా రాష్ట్రంలోని ఎంపీడీవో సూపరింటెండెంట్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులకు కంప్యూటర్ అవగాహన, పలు కంప్యూటర్ లాంగ్వేజ్‌లను చక్కగా బోధిస్తోంది. ఇంకా ఇంటర్నెట్‌ను ఎలా వినియోగించుకోవాలి, మెయిల్స్ పంపడం వంటి అంశాలలో కూడా తగిన శిక్షణ ఇస్తోంది. ఇప్పటి వరకు 582 మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చింది. 2010 మార్చి నాటికి మిగతా వారికి కూడా తర్ఫీదునివ్వాలని నిర్ణయించింది.

### విధి నిర్వహణపై 'రెవెన్యూ'కి శిక్షణ

గ్రామస్థాయి రెవెన్యూ పరిపాలన మొదలుకొని కీలకభూమికైన భూసేకరణ వరకు సంబంధించిన అధికారులకు, ఉద్యోగులకు విధినిర్వహణ బాధ్యతలపై అపార్డ్ ప్రత్యేక శిక్షణలను అందజేసింది. తహసీల్దార్, డిప్యూటీ తాహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు బాధ్యతాపరమైన విధివిధాలను తెలియజేసింది. రెవెన్యూ పరిపాలనలో సమీకృత గ్రామాల అకౌంట్లు, అజోమిష్, జమాబందీ, భూరికార్డులను సక్రమంగా నిర్వహించడం, రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు అనుగుణంగా పరిపాలనా పరమైన మార్పులు, అవలంబించాల్సిన పద్ధతులు, అసైన్డు భూముల చట్టం, పౌరసరఫరాల వ్యవస్థను పటిష్టంగా అమలు చేసేందుకు చేపట్టాల్సిన చర్యలు, ఎన్నికల ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధివిధానాలు, తదితర కీలకాంశాలపై శిక్షణలను అందిస్తోంది.

(మిగతా భాగం 25వ పేజీలో...)

# వాటర్‌షెడ్ యాజమాన్యాన్ని మెరుగుపరచుకోవటం ఎట్లా?

రాష్ట్రంలో నీటిపారుదలలో సమర్థతను పెంచడానికి ప్రవేశ పెట్టిన నీటి పారుదల యాజమాన్య అభివృద్ధి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి ఈ దిగున పేర్కొన్న సూచనలను కొన్ని నివేదికల ఆధారంగా రూపొందించారు.

6. ప్రతి చెల్లింపును తీర్మానం ద్వారా ఆమోదించి, బ్యాంకు చెక్కుల ద్వారా చెల్లింపు జరపాలి. తద్వారా పారదర్శకత ఉండటమే కాకుండా, డబ్బు దుర్వినియోగం కాదు.
7. ప్రాజెక్టు ఆఫీసు నుంచి తీసుకొనే అడ్వాన్సులను మూడు నెలల్లో తీర్చాలి.



1. నీటి పారుదల యాజమాన్యంలో యూజర్ గ్రూపులు ముఖ్యపాత్రను పోషిస్తాయి. ఒక్కో పథకానికి 8 నుంచి 70 వరకు యూజర్ గ్రూపులను ఏర్పాటు చేయాలి.
2. పాత నీటి సంఘాల స్థానంలో కొత్తగా 'గ్రామ పంచాయతీ నీటిపారుదల యాజమాన్య సంఘాన్ని' ఏర్పాటు చేయాలి. ఈ సంఘంలో పంచాయతీ కమిటీ సభ్యులందరూ మరియు ప్రతి యూజర్ గ్రూపు నుంచి ఒక్కో ప్రతినిధి ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు. గ్రామ సమాఖ్య అధ్యక్షులు మరియు ఒక స్వయం సహాయక సంఘ నాయకులు దఫాలుగా మారుతూ ఉంటారు. ఈ కమిటీ నీటి పారుదల యాజమాన్య విషయాలను మాత్రమే చూస్తుంది.
3. ప్రణాళికల తయారీకి 'సబ్ వాటర్‌షెడ్'ను ప్రమాణంగా తీసుకోవాలి.
4. వాటర్‌షెడ్ వార్షిక ప్రణాళికలను, సబ్ వాటర్‌షెడ్ స్థాయిలో ఖరారు చేయాలి.
5. వార్షిక ప్రణాళికను తెలుగులో తయారు చేసి ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉంచాలి.

**కమిటీలకు వడ్డీ రూపంలో వచ్చిన మొత్తాని సంబంధిత అకౌంట్‌లో జమచేయాలి. అప్పుడే ఆ మొత్తాన్ని చిల్లర ఖర్చులకు వినియోగించాలి. అలా చేయని పక్షంలో ఆ మొత్తాన్ని వాటర్‌షెడ్ అభివృద్ధి నిధి ఖాతాలో జమచేయాలి.**

8. ప్రతి నెల చివరి రోజు పాస్‌బుక్‌ను, కాష్‌బుక్‌ను అప్‌డేట్ చేయించాలి.
9. అడ్వాన్సుల సెటిల్‌మెంట్ పెండింగ్‌లో వుంటే ప్రాజెక్టు అకౌంట్స్ కంప్లీషన్ రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి పంపకూడదు.
10. కమిటీలకు వడ్డీ రూపంలో వచ్చిన మొత్తాని సంబంధిత అకౌంట్‌లో జమచేయాలి. అప్పుడే ఆ మొత్తాన్ని చిల్లర ఖర్చులకు వినియోగించాలి. అలా చేయని పక్షంలో ఆ మొత్తాన్ని వాటర్‌షెడ్ అభివృద్ధి నిధి ఖాతాలో జమచేయాలి.
ప్రాజెక్టు డైరెక్టర్ ఖాతా ద్వారా వచ్చిన వడ్డీ భారత ప్రభుత్వ ఖాతాకు జమచేయాలి.
11. గ్రామ పంచాయతీ వాటర్‌షెడ్ అకౌంట్‌ను ఏటా చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా ఖచ్చితంగా ఆడిట్ చేయించాలి. ఈ పద్ధతి చిత్తూరు జిల్లాలో అమల్లో ఉంది. దీనికోసం ఒక్కో వాటర్‌షెడ్ ఏటా 2000 రూపాయలను ఖర్చు చేస్తోంది.
12. రికార్డుల్లోకి ఎక్కించకుండా ఎటువంటి చెల్లింపులు చేయరాదు. పాక్షిక చెల్లింపులకైనా పనుల తాలూకా కొలతలను రికార్డుల్లోకి ఎక్కించాలి.
13. ప్రాజెక్టు నిర్మాణ సందర్భంలో కట్టడాలకు నష్టం జరిగితే వెంటనే మరమ్మత్తులు చేయించాలి.
14. వాటర్‌షెడ్ పథకం కింద లబ్ధిపొందిన పొలం తాలూకు వివరాలన్నింటినీ రికార్డుల్లోకి ఎక్కించాలి.

15. సాగులో లేని ప్రభుత్వ భూముల్లో కాలువలు తవ్వితే, రెండో ఏడాది ఆ భూమిలో టేకు తదితర సామాజిక అడవులను పెంచాలి.
16. మెట్ట భూముల్లో పండ్ల తోటలను వేయడానికి మొదటి 3-4 ఏళ్లు కుండల ద్వారా నీటిని పోసి పెంచితే, అటువంటి వాటికి బోర్‌వెల్‌ను మంజూరు చేయాలి. దీనివల్ల నిధులను ఆదా చేయవచ్చు. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని మండలాలలో ఇటువంటి పథకాలకు మంచి ఆదరణ వస్తున్నది.
17. శాస్త్రీయ పద్ధతులను పాటించకుండా కేవలం రాళ్లు, మట్టితో కట్టల నిర్మాణం చేపడుతున్నారు. దీనివల్ల ప్రయోజనం కన్నా నష్టాలే అధికమని గుర్తించాలి.
18. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యాక నివేదికను రెండు భాగాలుగా విభజించాలి. మొదటి భాగంలో ఏ విభాగానికి ఎంత ఖర్చు చేసిందీ తెలియ జేయాలి. రెండోదానిలో ఫైనల్ ఆడిట్ రిపోర్టును జతచేయాలి.



19. నెలవారీ రిపోర్టులో ఏ పనికి ఎంత ఖర్చు అయింది. ఎంత రాబడి వచ్చిందీ స్పష్టంగా ఉండాలి. దీనివల్ల పర్యవేక్షణ సులువవుతుంది.

**యూజర్ గ్రూపు ఏర్పాటు**

ప్రణాళికను తయారు చేయడంలో యూజర్ గ్రూపుల భాగస్వామ్యాన్ని మెరుగుపరిచేందుకు నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.

1. వాటర్‌షెడ్ పథకం ఎంపిక జరిగిన వెంటనే గ్రామ పంచాయతీతో సంప్రదించి 500 హెక్టారుల భూమిని గుర్తించాలి.
2. భూముల యాజమాన్య వివరాలను సేకరించాలి.
3. వాటర్‌షెడ్ పరిధిని స్పష్టంగా నిర్ణయించాలి.
4. వాటర్‌షెడ్‌ను 8-10 సబ్ వాటర్‌షెడ్‌లుగా విభజించి, వాటి పరిధులను నిర్ణయించాలి.
5. ప్రతి వాటర్‌షెడ్ పథకం కిందకి వచ్చే భూయాజమాన్యాల వివరాలను స్పష్టంగా రికార్డు చేయాలి.
6. ఒక్కో వాటర్‌షెడ్ పథకాన్ని ఒక్కో యూనిట్‌గా నిర్ణయించాలి. దీనివల్ల ప్రణాళిక రూపొందించడం సులువు అవుతుంది.
7. ఒక్కో వాటర్‌షెడ్ కిందకు వచ్చే రైతులందరినీ పిలిచి యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేయాలి.

**నీటిపారుదల యాజమాన్యంపై యూజర్ గ్రూప్స్‌కు సరైన అవగాహన, యాజమాన్యంలో అవి చురుకుగా పాలు పంచుకోవడం, మరియు ప్రణాళికల అమలు, యాజమాన్యం యూజర్ గ్రూపుల మధ్య సమన్వయం పెంపొందించుకోవడంపై వాటర్‌షెడ్ పథకాల విజయాలు ఆధారపడి ఉంటాయి.**

8. భూ యాజమాన్యాల వివరాలను ఆయా యూజర్ గ్రూపులకు అందించాలి.
9. ఒక్కో గ్రూపు ఒక్కో ప్రతినిధిని ఎన్నుకోవాలి.
10. వాటర్‌షెడ్ పరిధిలో ఉండే మెట్ట భూమి, సాగులో వున్న భూమి, సాగులో లేని ప్రైవేటు భూములను గుర్తించాలి.
11. ఒక్కో రకం భూమికి ఒక్కో ప్రణాళికను ఏర్పాటు చేయాలి.
12. ప్రణాళిక రూపొందించేటప్పుడు ప్రతి సభ్యుణ్ణి సంప్రదించి, వారి పాస్‌బుక్‌ను పరిశీలించి ప్రణాళికను రూపొందించాలి.
13. ఒక్కో గ్రూపుకు 2 లేదా 3 రోజులు కేటాయించి విడివిడిగా ప్రణాళికలను రూపొందించాలి. అనంతరం అన్ని గ్రూపుల ప్రణాళికలను సభ్యులందరి సమక్షంలో చర్చకు పెట్టాలి. అవసరమైన నిధులను అంచనా వేయాలి. నిధుల కొరత ఉంటే సవరణకు ప్రతిపాదనలు చేయాలి.
14. తుది నిర్ణయానికి 'గ్రామ సభ'ను సమావేశపర్చాలి.
15. గ్రామసభ ఆమోదం లభించాక, ఆ ప్రతిపాదనలను గ్రామ పంచాయతీ వాటర్‌షెడ్ కమిటీలో మళ్లీ చర్చించాలి.

**యూజర్ గ్రూపుల ఏర్పాటు**

వాటర్‌షెడ్ పథకాలపై ఆధారపడ్డ వారిని యూజర్స్ అని వ్యవహరిస్తారు. వారు భూమి స్వంతదారులైనా కావచ్చు లేదా భూమిలేని వారైనా కావచ్చు.

నీటిపారుదల యాజమాన్యంపై యూజర్ గ్రూప్స్‌కు సరైన అవగాహన, యాజమాన్యంలో అవి చురుకుగా పాలు పంచుకోవడం, మరియు ప్రణాళికల అమలు, యాజమాన్యం యూజర్ గ్రూపుల మధ్య సమన్వయం పెంపొందించుకోవడంపై వాటర్‌షెడ్ పథకాల విజయాలు ఆధారపడి ఉంటాయి.

**ఏర్పాటు పద్ధతులు**

- వాటర్‌షెడ్ పథకం కోసం సేకరించిన 500 హెక్టారుల భూమిని 8 నుంచి 10 సబ్ వాటర్‌షెడ్‌లుగా విభజించాలి.
- సబ్ వాటర్‌షెడ్‌ల సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించాలి.
- భూ యాజమాన్య వివరాలను సేకరించాలి.
- రైతులందరినీ గ్రూపులుగా విభజించాలి. ఒక్కో గ్రూపునకు ఒక్కో సమన్వయ కర్తను గ్రూపు సభ్యులు ఎన్నుకుంటారు.

**యూజర్ గ్రూపులకు శిక్షణ**

వాటర్‌షెడ్ పథకాలపై రైతులందరికీ అవగాహన కల్పించాలి. ఒక్కో యూజర్ గ్రూపు నుంచి 5 లేదా 6 గురిని ఎంపిక చేసి విజయవంతంగా నడిచే వాటర్‌షెడ్‌లను చూపించాలి. విజయపథంలో నడిచే వాటర్‌షెడ్ ప్రతినిధులతోనూ ఇతర స్వయం సహాయక సంఘ సభ్యులతోనూ చర్చలు జరపాలి. ★

# అభివృద్ధి ఫలాలు అట్టడుగుస్థాయికి చేరాలంటే...

"వ్యవస్థలో స్వాతంత్ర్యం వెల్లివిరియాలంటే అది అట్టడుగు నుండే ప్రారంభం కావాలి. అందుకు ప్రతీ గ్రామం పూర్తి అధికారాలతో, ఒక గణతంత్ర వ్యవస్థ లేదా ఓ పంచాయితీ రాజ్ అయినా కావాలి"...

ఈ నాటికీ మనదేశ జనాభాలో సుమారు 72 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివశిస్తున్నారు. మరీ గ్రామీణ భారతాన్ని తీర్చిదిద్దాలంటే ముందు మన పంచాయితీరాజ్ వ్యవస్థను మెరుగుపర్చుకోవాలి. ఎప్పుడైతే ఈ గ్రామీణ పంచాయితీరాజ్ వ్యవస్థ మెరుగవుతుందో, అనాడే అది నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థ సైతం కాగలదు.

"వ్యవస్థలో స్వాతంత్ర్యం వెల్లి విరియాలంటే అది అట్టడుగు నుండే ప్రారంభం కావాలి. అందుకు ప్రతీ గ్రామం పూర్తి అధికారాలతో, ఒక గణతంత్ర వ్యవస్థ లేదా ఓ పంచాయితీ రాజ్ అయినా కావాలి" అన్న జాతిపిత వ్యాఖ్య అక్షర సత్యం. అందుకనే అనాది నుంచి మన దేశంలో నెలకొన్న పంచాయితీ రాజ్ వ్యవస్థకు మారుతున్న కాలంతో తుది మెరుగులు దిద్దుకొంటూ వస్తూనే వున్నాం. ఎందుకంటే ఈ నాటికీ మనదేశ జనాభాలో సుమారు 72 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివశిస్తున్నారు. మరీ గ్రామీణ భారతాన్ని తీర్చిదిద్దాలంటే ముందు మన పంచాయితీరాజ్ వ్యవస్థను మెరుగుపర్చుకోవాలి. ఎప్పుడైతే ఈ గ్రామీణ పంచాయితీరాజ్ వ్యవస్థ మెరుగవుతుందో, అనాడే అది నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థ సైతం కాగలదు.

ప్రాచీనకాలం నుంచీ పంచాయితీరాజ్ వ్యవస్థ మన దేశంలో వేళ్ళూనుకొని వున్నప్పటికీ, అవి నిజమైన ప్రజాప్రతినిధుల సంస్థలుగా లేవు. కారణం నాటి సాంఘిక, భౌగోళిక కారణాలు. మరి ఈనాడు ప్రజాస్వామ్య విలువలు మనకు అవసరం. ప్రాచీన పంచాయితీ స్థానికంగా ఉన్నటువంటి ఐదు ప్రధాన వృత్తుల వారి ప్రాతినిధ్యంతో కొనసాగుతుండేది. అయితే 19వ శతాబ్దపు రెండో భాగంలో నాటి గవర్నర్ జనరల్ రిప్పన్ ఉదారతతో, ఈ స్థానిక స్వపరిపాలనా సంస్థలు పునరుజ్జీవనం పొందాయి. 1919, 1935 సంవత్సరాల్లో ఈ స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గాను కొన్ని చట్టాలనూ రూపొందించడం జరిగింది.

తదనంతరం స్వతంత్ర్య పాలనకై రూపొందించుకున్న మన రాజ్యాంగంలో 40 ప్రకరణ (ఆదేశ సూత్రాలు)లో గ్రామ పంచాయితీల ప్రస్తావన వుంది. "గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయడానికి రాజ్యం చొరవ తీసుకుని, సమన్వయం ప్రతిపత్తితో వ్యవహరించడానికి తగిన అధికారాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ కారణంగానే మన మొదటి పంచవర్ష ప్రణాళికా ముసాయిదాలోనే గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశారు. ఆ మేరకు కేంద్రం చొరవ తీసుకుని 1952 నాటికే సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధికి కీలకాంశాలైన 1) వ్యవసాయం 2) విద్య 3) ఆరోగ్యం 4) కుటీర పరిశ్రమలు 5) రవాణా–వార్తా సౌకర్యాలను గుర్తించారు. అంతటితో ఆగిపోకుండా, 1953 నాటికి ఈ పథకాన్ని 'జాతీయ విస్తరణ సేవా పథకం'గా దేశవ్యాప్తంగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమ ప్రగతిని అంచనా వేసేందుకై ఓ ప్రణాళికా సంఘాన్ని రూపొందించారు. తదుపరి 1956 నాటికల్లా ఈ ప్రజాస్వామ్య వికేంద్రీకరణను సరిదిద్దేందుకై బల్వంతరాయ్ అధ్యక్షతన ఓ కమిటీని నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ నివేదిక పంచాయితీ రాజ్ వ్యవస్థకు పునాది.

**గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రతీ ఐదేళ్ళకోసారి, పార్టీ రహిత విధానంలో జరగాలి. - బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ**

బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సూచనలు

1. సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమ నిర్వహణలో ప్రజల ప్రమేయం లేనందున, దాని స్థానంలో మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
2. ఈ మూడంచెల్లో అట్టడుగు గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ, తాలుకా లేదా మండల స్థాయిలో పంచాయితీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేయాలి. గ్రామ పంచాయితీ స్థాయిలో ప్రత్యక్ష ఎన్నికలు, మిగతా రెండు స్థాయిల్లో పరోక్ష ఎన్నికలు జరగాలి.
3. గ్రామ పంచాయితీలను స్థానిక విధులకు పరిమితం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను సమితీ స్థాయిలో చేపట్టాలని సూచిస్తూనే, వీటిని పర్యవేక్షించే బాధ్యతను మాత్రం జిల్లా పరిషత్‌లకు ఇవ్వాలని సూచించారు.
4. గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రతీ ఐదేళ్ళకోసారి, పార్టీ రహిత విధానంలో జరగాలి.
5. వీటి స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకవసరమైన ఆర్థిక వనరుల కల్పనతో పాటు, పాలనాపరమైన మద్ధతును రాష్ట్ర అధికార పార్టీ అందివ్వాలనీ సూచించారు.

ఈ సూచనలను జాతీయాభివృద్ధి మండలి సమీక్షించి, వాటిని అమలు చేయాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించింది.

ఇన్ని మార్పులు చోటుచేసుకున్న తర్వాత, పంచాయితీరాజ్ వ్యవస్థ మన రాష్ట్రంలో నవంబర్1, 1959 న ప్రారంభమైంది. ఈ వ్యవస్థ ఆవిర్భావంతో గ్రామీణాభివృద్ధి అంచెలంచెలుగా వృద్ధి చెందింది. గ్రామీణ ప్రజల్లో చైతన్యాన్ని నింపింది. ద్వితీయ శ్రేణి నాయకత్వం రూపుదిద్దుకుంది. గ్రామీణ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన వేదిక మీద కొచ్చింది. జీవనోపాధి

కల్పించడంలో విజయవంతమై గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం పెరిగేలా చేసింది. ఇదే సమయంలో రాష్ట్ర జాతీయ స్థాయి నాయకుల్లో కంపనాలు మొదలయ్యాయి. అంతవరకూ తమకు ఎదురంటూ లేని పరిస్థితి నుంచి స్థానిక స్థాయిలో ప్రత్యర్థులు తయారవుతున్నారనే భయం మొదలయ్యింది. అధికార వర్గాలు ఈ స్థానిక సంస్థల పట్ల కాస్త ఉదాశీనంగా వ్యవహరించడం మొదలైనందు వల్ల, 1970 నాటికల్లా ఈ వ్యవస్థలో నిర్లిప్తత చోటుచేసుకుంది. ప్రజల్లో సైతం ప్రారంభం నాటి ఉత్సాహం కొరవడింది.

ఈ క్రమంలో 1977లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ అశోక్ మెహతా నేతృత్వాన ఓ కమిటీని నియమించి పంచాయితీ రాజ్ వ్యవస్థను సమీక్షించమని కోరింది. అశోక్ మెహతా కమిటీ 1978లో తమ సిఫార్సులు కేంద్రానికి సమర్పించింది.

## మన పంచాయితీ రాజ్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రయోగశాల

దేశవ్యాప్తంగా 537 జిల్లా పంచాయితీలు 6097 మండల పంచాయితీలు, 2,34,676 గ్రామ పంచాయితీలు, జిల్లా పరిషత్ స్థాయిలో 11,825 మంది ప్రతినిధులు, మండల పంచాయితీ స్థాయిలో 1,10,070 మంది ప్రతినిధులు, గ్రామ పంచాయితీ స్థాయిలో 20,73,715 మంది ప్రతినిధులు ఉన్నారు. వీరంతా ఓటర్ల ద్వారానే ఎన్నికయ్యారు.

వీరిలో జిల్లా పంచాయితీ స్థాయిలో 41 శాతం మహిళలు, 18 శాతం షెడ్యూల్డ్ కులాలు, 11 శాతం షెడ్యూల్డ్ తెగలు, మండల పంచాయితీ స్థాయిలో 43 శాతం మహిళలు, 22 శాతం షెడ్యూల్డ్ కులాలు, 13 శాతం షెడ్యూల్డ్ తెగలు, గ్రామ పంచాయితీ స్థాయిలో 40 శాతం మహిళలు, 16 శాతం షెడ్యూల్డ్ కులాలు, 11 శాతం షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**అశోక్‌మెహతా కమిటీ సూచనలు**

1. ప్రస్తుతం గ్రామాల్లో వున్న మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల మండల పంచాయితీ, జిల్లా పంచాయితీలను ఏర్పాటు చేయాలి. గ్రామ పంచాయితీల నిర్వహణ ఆర్థికంగా భారమైనందున దాన్ని రద్దు చేయడం మంచిది.
2. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అర్థవంతం కావాలంటే, పాలనను ప్రజల ముంగిటకే తీసుకెళ్ళాలి. కొనసాగుతున్న పంచాయితీ సమితి స్థానంలో, వైఫల్యాలలో, జనాభా రీత్యానూ చిన్నదైనా మండల పంచాయితీలని ఏర్పాటు చేయాలి. అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలు బాధ్యత మండల, జిల్లా పంచాయితీల మధ్య విభజించాలి.
3. ఎన్నికల్లో రాజకీయ పక్షాలను అధికారయుతంగా పోటీ చేయనివ్వాలి. అప్పుడే జవాబుదారీతనం పెరిగి, ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడానికి వీలవుతుంది.
4. పదవీకాలాన్ని ఐదేళ్ళ నుంచి నాలుగేళ్ళకు తగ్గించాలి. తద్వారా ప్రజాప్రతినిధుల్లో నిర్లిప్తతా భావం తొలగించవచ్చు.
5. పంచాయితీ వ్యవస్థలను స్థానిక ప్రభుత్వాలుగా బలోపేతం చేయాలంటే, వాటికి ఇతోధిక పాలన, ఆర్థిక పరిపుష్టిని కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వ జోక్యాన్ని పరిమితం చేయాలి.
6. పదవీకాలం ముగిసినా, లేక రద్దయినా ఆరు నెలల్లోగా ఎన్నికలను నిర్వహించాలి.

ఈ సిఫార్సులను జాతీయాభివృద్ధి మండలి పరిశీలించి, రాష్ట్రాలకు పంపించింది. ఈ కాలంలో కేంద్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా ఈ సిఫార్సుల అమలు కుంటుపడింది.

ఆంధ్రప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, జమ్ముకాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో పాక్షికంగానైనా ఇవి అమలు జరిగాయి. తదుపరి 1984లో నియమించిన హనుమంతరావ్ కమిటీ జిల్లా స్థాయిలో ప్రత్యేక ప్రణాళిక కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్ లేదా ఓ మంత్రి అధ్యక్షతన ఇది ఏర్పడాలని సూచించింది.

1985లో నియమించిన జివికె రావ్ కమిటీ గ్రామీణాభివృద్ధి ప్రణాళికా రూపకల్పనలో, స్థానిక స్వపరిపాలనా సంస్థలకు చురుకైన పాత్ర కల్పించాలని, పంచాయితీరాజ్ సంస్థలకు క్రమం తప్పక ఎన్నికలు జరిపించాలని, సీనియర్ ఐ.ఎ.ఎస్ అధికారిని జిల్లా అభివృద్ధి అధికారిగా నియమించాలని సిఫార్సు చేసింది.

1986లో ఎల్.ఎం. సిఘ్వీ కమిటీ పంచాయితీ రాజ్ వ్యవస్థలకు రాజ్యాంగపర హోదాలను కల్పించాలని, గ్రామ సభలను పునరుజ్జీవింప చేయాలనీ, న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేయాలనీ సూచించింది. ఈ కమిటీల సూచనలన్నింటినీ దృష్టిలో పెట్టుకునే 1989లో రాజీవ్ ప్రభుత్వం 64వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. అయితే దీనిలో కొన్ని అంశాలు రాష్ట్ర అధికారాలను దెబ్బతీసేవిగా, స్థానిక సంస్థల్లో కేంద్ర ప్రమేయాన్ని పెంచేవిగాను ఉన్నాయని పార్లమెంటు తిరస్కరించింది. పార్లమెంటు ఆమోదంతో, ఆపై పలు రాష్ట్ర శాసనసభల అంగీకారంతో 73వ రాజ్యాంగ సవరణ చట్టంగా ఆమోదం పొందింది. ఇది 24.4.1993 నుంచి అమల్లోకి వచ్చింది. పంచాయితీ రాజ్ సంస్థలకు 29 అంశాలపై గ్రామ, మండల, జిల్లా పరిధుల్లో సంపూర్ణ అధికారాలు ఇవ్వాలని 73వ రాజ్యాంగ సవరణ సూచించింది. సుమారుగా ఇదే కాలంలో చోటు చేసుకున్న రాజ్యాంగంలోని 40 అధికరణం స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా ఉండాలనే ఆకాంక్షను వ్యక్తం చేసింది. అంతేకాకుండా 99వ అధికరణలో పార్లమెంటు గురించి, 168వ అధికరణలో రాష్ట్ర చట్ట సభల గురించి వాడిన పదజాలాన్నే, సవరించిన 243వ అధికరణలో స్థానిక ప్రభుత్వాల విషయంలోను ఉటంకించాలి. అంటే దీనర్థం జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాలకిచ్చే గౌరవం, స్వాతంత్ర్య ప్రతిపత్తి ఈ స్థానిక ప్రభుత్వాలకూ వర్తింపచేయాలన్నదే వాటి లక్ష్యం.

**ఎన్నికల్లో రాజకీయ పక్షాలను అధికారయుతంగా పోటీ చేయనివ్వాలి. అప్పుడే జవాబుదారీతనం పెరిగి, ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడానికి వీలవుతుంది.**

**పంచాయితీ వ్యవస్థలను స్థానిక ప్రభుత్వాలుగా బలోపేతం చేయాలంటే, వాటికి ఇతోధిక పాలన, ఆర్థిక పరిపుష్టిని కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వ జోక్యాన్ని పరిమితం చేయాలి.**

***– అశోక్‌మెహతా కమిటీ***

ఇంతటి ప్రాముఖ్యత గల పంచాయితీ రాజ్ వ్యవస్థను, చైతన్యవంతంగా తీర్చి దిద్దిన రోజున, నిజంగానే నాటి జాతిపిత ఆశలు ఆచరణలోకి వచ్చినట్లవుతుంది. దీంతో అధికార వికేంద్రీకరణ సజావుగా జరిగి, అభివృద్ధి ఫలాలు అట్టడుగు సామాన్యునికి చేరువవుతాయి.

పంచాయితీ రాజ్ వ్యవస్థే స్వతంత్ర గ్రామీణాభివృద్ధికి పునాది. ★

# ఆరోగ్యమే మనకు మహాభాగ్యం

ఆరోగ్యమే మహాభాగ్యం అని మనందరకు తెలుసు. ఇది కోటానుకోట్ల సంవత్సరాలనుండి మానవుడు నేర్చుకున్న సత్యం. అందరికీ ఆరోగ్యం ఒక సామాజిక సమస్య. ప్రజల ఆరోగ్య రక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. ఆరోగ్యం అంటే రోగం లేకుండా బలహీనతతో ఉండటం కాదు, ఉత్సాహంగా తన దైనందిన జీవన కార్యక్రమాలను, శ్రమ తెలియకుండా చేసుకుంటూ, బలంగాను, పుష్టిగానూ, జ్ఞానసాధనమైన మనస్సు కలిగి ఉండి, లౌకిక వ్యవహారాలపై ఆసక్తిని కలిగి దీర్ఘకాలం జీవిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషిచేయటం. ఆరోగ్యవంతమైన వ్యక్తి కష్టపడి పనిచేసి, దేశ ప్రగతికి సహాయపడతారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు తమ వ్యక్తిగత సుఖమే కాకుండా కుటుంబ, సామాజిక, గ్రామ క్షేమాభివృద్ధికి దోహదం చేస్తారు. అలాంటివారు ఎక్కువగా కలిగి ఉన్న దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా పరిగణిస్తారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తుల సమాజంతో కూడిన గ్రామాలు దేశ ప్రగతికి సోపానాలు.

ఆరోగ్య రంగంలో మనలను ఈ క్రింది అంశాలు కలవరపెడుతున్నాయి. 1) శిశుమరణాల రేట్లు ఎక్కువ స్థాయిలో ఉన్నాయి. 2) బాలలను పౌష్టికాహారలోపం బాధిస్తున్నది. 3) ప్రసూతి సమయంలో తల్లుల మరణాల రేటు ఎక్కువ స్థాయిలో ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని గర్భవతులు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. ప్రజలు తీసుకునే ఆహార పదార్థాలలో పోషక పదార్థాలు తక్కువగా ఉన్నాయి.

**ప్రజల ఆరోగ్య స్థితి చాలా రకాలైన పరిస్థితుల మీద ఆధార పడి ఉంటుంది. వాటిలో ముఖ్యంగా ఆరోగ్య సేవల అనుకూలత, అందుబాటు, పారిశుద్ధ్య పరిస్థితులు, మంచినీటి వసతులు, అత్యావసర వస్తువుల సరఫరా, పనిచేసే పద్ధతులు, ఆదాయం గృహవసతులు మొదలైన విషయాల మీద ఆధారపడి ఉంటుంది. ఈ పరిస్థితులన్నిటి ప్రభావం ముందుగా స్త్రీ మీద, చిన్నపిల్లల మీద పడుతుంది. కనుక వారి ఆరోగ్యస్థితిని బట్టి ఆ దేశం లేక గ్రామం అభివృద్ధి చెందినదీ, లేనిదీ నిర్ధారిస్తారు.**

ప్రజల ఆరోగ్య స్థితి చాలా రకాలైన పరిస్థితుల మీద ఆధార పడి ఉంటుంది. వాటిలో ముఖ్యంగా ఆరోగ్య సేవల అనుకూలత, అందుబాటు, పారిశుద్ధ్య పరిస్థితులు, మంచినీటి వసతులు, అత్యావసర వస్తువుల సరఫరా, పనిచేసే పద్ధతులు, ఆదాయం గృహవసతులు మొదలైన విషయాల మీద ఆధారపడి ఉంటుంది. ఈ పరిస్థితులన్నిటి ప్రభావం ముందుగా స్త్రీ మీద, చిన్నపిల్లల మీద పడుతుంది. కనుక వారి ఆరోగ్యస్థితిని బట్టి ఆ దేశం లేక






గ్రామం అభివృద్ధి చెందినదీ, లేనిదీ నిర్ధారిస్తారు.

మన ప్రజలందరి ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడి మన జీవన ప్రమాణాలు పెరగాలంటే పంచాయితీలు ముఖ్యంగా ఈ కింది విషయాలను మెరుగపరచవలసిన ఆవశ్యకత ఉంది.

- అపరిశుభ్ర వాతావరణం, పారిశుద్ధ్య లేమి వల్ల వచ్చే అంటు వ్యాధులను నివారించాలి.
- శుభ్రమైన రక్షిత మంచినీటిని లేదా త్రాగునీటిని సమకూర్చాలి.

**ప్రజల మానసిక ప్రవృత్తిలో ప్రధానమైన మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రజలు ఆరోగ్య సూత్రాలను తమ శ్రేయస్సు దృష్ట్యా, సమాజ శ్రేయస్సు దృష్ట్యా పాటించాలి. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలో మహిళలు త్రాగుడుకు వ్యతిరేకంగా ప్రారంభించిన ఉద్యమాన్ని మరువరాదు. ఇవి ఎవరో చెప్పితే వచ్చేవికావు. ప్రజల్లో వాటంతట అవి వచ్చేటట్లు చూడాలి.**

- మురుగు నీటి పారుదల, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి.
- తల్లి, బిడ్డల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరచి మరణాల సంఖ్యను తగ్గించాలి.
- దారిద్ర్యం, అమాయకత్వం వలన కలిగే లోపపోషణ లేదా ఆహార లోపం వల్ల వచ్చే వ్యాధులను అరికట్టాలి.
- ఎన్నో ప్రమాదకరమైన వ్యాధులనుండి, మరణాల నుండి రక్షించి వికలాంగులు కాకుండా కాపాడే వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి.
- సరియైన గృహవసతి సౌకర్యాలను కల్పించాలి.
- ఆరోగ్య, వైద్య సదుపాయాలను అందుబాటులో సమకూర్చాలి.
- అవసరమైన మందులతో ఆరోగ్య ప్రసూతి కేంద్రాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలి.
- గ్రామ స్వయం సమృద్ధిని సాధించి, అందరికీ అన్ని సదుపాయాలు సమగ్రంగా, సమానంగా అందజేయుటకు జనాభా పెరుగుదలను అరికట్టాలి.

పౌష్టికాహార లోపం వల్ల భారతదేశంలో సాలీనా 2 కోట్ల 70 లక్షలకు మించి శిశువులు, బాలలు కృశించి జబ్బులకు గురవుతున్నారు. వారిలో మూడవ వంతు శిశువులకు, బాలబాలికలకు టీకాలు కూడాలేవు.

"చిన్నపుడు ఆరోగ్యం చెడితే ఇంక మళ్ళీ కుదుటపడదు. మొదటనే పూర్ణారోగ్యముంటే తరువాత జీవితంలో ఎంతటి అనారోగ్యాన్నైనా నిగ్రహిస్తుంది. ఆటలకీ, విశ్రాంతికీ, స్నేహానికీ, విద్యకీ వ్యవధి నివ్వకపోతే ఆ చాకిరి మనిషిని పీల్చి పిప్పి చేస్తుంది. మానసికంగా కుంగిపోయి వైకల్యం తెప్పించడానికి కారణం అవుతుంది. ఆరోగ్యంగా ఉండటం మనిషి జన్మహక్కు." – చలం

ప్రజల మానసిక ప్రవృత్తిలో ప్రధానమైన మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రజలు ఆరోగ్య సూత్రాలను తమ శ్రేయస్సు దృష్ట్యా, సమాజ శ్రేయస్సు దృష్ట్యా పాటించాలి. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలో మహిళలు త్రాగుడుకు వ్యతిరేకంగా ప్రారంభించిన ఉద్యమాన్ని మరువరాదు. ఇవి ఎవరో చెప్పితే వచ్చేవికావు. ప్రజల్లో వాటంతట అవి వచ్చేటట్లు చూడాలి. అంతేకాదు రోగాలను నయం చేయడమే కాదు వారిని ఆరోగ్యవంతుల్ని చేయాలనే తలంపుతో, ఆరోగ్య సేవలను విస్తృత పరిచి ఆరోగ్య వ్యవస్థను సమగ్రంగా రూపొందించాలి. ఆరోగ్యానికి, నైతిక విలువలకు అతి సన్నిహిత సంబంధం ఉంది. నైతిక విలువలను పెంపొందిస్తూ అందరికీ ఆరోగ్యం చేకూర్చాలి.

గ్రామ ప్రజల ఆరోగ్యం మెరుగుపరచేందుకు ఆహారపదార్థాలకు సంబంధించిన పరిజ్ఞానం ఉంటే మంచి ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉంటారు.

సమతులాహారం అంటే మనకు అందుబాటులో చౌకగా శరీరానికి పోషకాలను అందించే అన్ని ఆహార పదార్థాలను కలిపి భుజించే ఆహారం. దీనినే పోషకాహారం అని కూడా అంటారు. సమతులాహారం అంటే చాలా ఖర్చుతో కూడిన ఆహారం అనే అపోహను గ్రామస్థులలో తొలగించాలి. సమతులాహారంపై మంచి అవగాహన కలిపించాలి. మనం తినే ఆహార పదార్థాలు ఈ క్రింది విధంగా విభజించవచ్చు.

1) శక్తినిచ్చే ఆహారం
2) పెరుగుదలకు తోడ్పడే ఆహారం
3) రక్షణ నిచ్చే ఆహారం

1. **శక్తి నిచ్చే ఆహారం:** ఇది చౌకగా అందరికీ అందుబాటులో ఉండే ధాన్యాలు, దుంపలు, బియ్యం, గోధుమ, జొన్న, సజ్జలు, రాగులు, బంగాళాదుంపలు, కంద మొదలగు దుంపలు. నెయ్యి, నూనెలలో కూడా శక్తి ఎక్కువగా ఉంటుంది. చక్కెర, బెల్లం కూడా శక్తినిచ్చే ఆహార పదార్థాలే. మనం పని చేయడానికి శక్తి ఎంతో అవసరం. కాబట్టి రోజూ మనం తినే ఆహారంలో ఈ శక్తినిచ్చే ఆహార పదార్థాలు ఎంత అవసరమో గ్రామ ప్రజలకు తెలియజేయాలి.
2. **పెరుగుదలకు తోడ్పడే ఆహారం:** శరీరంలో అన్ని అవయవాలు పెరగడానికి, అవయవాలు సరిగా పని చేయడానికి రోగ నిరోధక శక్తి పెంపొందటానికి, రక్త పుష్టికి మనకు మాంసకృత్తులు ఎక్కువగా అవసరం. ఈ మాంసకృత్తులు ముఖ్యంగా మన ఆహారంలో పప్పుల నుండి, పాల నుండి, మాంసం, గ్రుడ్లు, చేపలు మొదలగునవి ఆహార పదార్థాల నుండి సమృద్ధిగా లభిస్తాయి. పెరిగే పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు యిచ్చే ఆహారంలో మాంసకృత్తులు ఎక్కువగా ఉన్న ఈ ఆహార పదార్థాలను చేర్చడానికి ప్రయత్నించాలి.
3. **రక్షణనిచ్చే ఆహారం:** మనకు జబ్బులు రాకుండా శరీరాన్ని కాపాడేందుకు విటమినులు, ఖనిజ లవణాలు అనబడే పోషకాలు దోహదపడతాయి. ఈ పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, పాలు, రకరకాలు కూరగాయలు మొదలైనవి. పైన పేర్కొన్న ఆహార పదార్థాల గురించి, గ్రామాలలో వాటి అందుబాటు చర్చించాలి.

"చిన్నపుడు ఆరోగ్యం చెడితే ఇంక మళ్ళీ కుదుటపడదు. మొదటనే పూర్ణారోగ్యముంటే తరువాత జీవితంలో ఎంతటి అనారోగ్యాన్నైనా నిగ్రహిస్తుంది. ఆటలకీ, విశ్రాంతికీ, స్నేహానికీ, విద్యకీ వ్యవధి నివ్వకపోతే ఆ చాకిరి మనిషిని పీల్చి పిప్పి చేస్తుంది. మానసికంగా కుంగిపోయి వైకల్యం తెప్పించడానికి కారణం అవుతుంది. ఆరోగ్యంగా ఉండటం మనిషి జన్మహక్కు." - చలం

**సగటున గ్రామ ప్రజలు తీసుకుంటున్న, తీసుకోవలసిన ఆహార పదార్థాలు:**

| ఆహార పదార్థాలు | తీసుకుంటున్నవి గ్రా/రోజుకి | తీసుకోవలసినవి గ్రా/రోజుకి |
|---|---|---|
| 1. కాయధాన్యాలు | 534 | 670 |
| 2. పప్పులు | 28 | 60 |
| 3. ఆకుకూరలు | 7 | 40 |
| 4. దుంపలు | 40 | 80 |
| 5. కూరగాయలు | 29 | 80 |
| 6. పాలు | 82 | 250 |
| 7. నూనెలు | 13 | 15 |

ఆహార పదార్థాలు తీసుకోవలసిన పరిణామం కంటే ఎంతో తక్కువగా తీసుకోవడానికి ముఖ్యకారణం ఆర్థిక స్థోమత. కాని ఎన్నో ఇతర కారణాల వల్ల కూడా మన గ్రామీణులు అందుబాటులో ఉన్న ఆహారాన్ని వినియోగించుకోలేక పోతున్నారు. అందుకు ముఖ్య కారణం ఆహారంపై సరియైన అవగాహన లేకపోవడం, రకరకాల అపోహలు. ఈ అంశాలను వివరంగా వారితో చర్చించాలి.

ఆహార లోపం వల్ల వచ్చే జబ్బులు ముఖ్యంగా రక్తహీనత, రేజీకటి, పిల్లలలో పెరుగుదల కుంటుపడటం, క్వాషియార్కర్, మరాస్మస్ మొదలగు జబ్బుల గురించి గ్రామస్థులకు వివరించాలి. అందుబాటులో ఉన్న అన్ని ఆహార పదార్థాల వాడకం ముఖ్యంగా ఆయా కాలాల్లో దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు విరివిగా ఉపయోగించుకోవడం ద్వారా రక్తహీనత, రేజీకటి నివారించవచ్చు. పెరిగే పిల్లలకు అన్నంతో పాటు రోజు కొంచెం పప్పు తప్పని సరిగా పెట్టాలి. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఆహారంలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు చేర్చాలి. ఆహార పదార్థాలపై గల అపోహలను తొలగించాలి.

ప్రజలు స్థానికంగా దొరికే ఆహార పదార్థాలను సమృద్ధిగా వాడుకునేటట్లు చేయాలి. పోషక విలువలు నష్టపోకుండా ఆహారం వండుకోవాలి. ఆహారానికి, ఆరోగ్యానికి గల సంబంధం వారికి వివరించాలి. ఆరోగ్య–ఆహార సంబంధిత ప్రభుత్వ కార్యక్రమాలను సక్రమంగా వినియోగించుకోవాలి. పెరటితోటల పెంపకం చేపట్టి పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు చౌకగా పొందే అవకాశం కల్పించుకోవాలి. ఆహార అవసరాలను బట్టి కుటుంబ సభ్యులందరూ ఆహారాన్ని సమంగా వినియోగించుకోవాలి. పోషకాహార పరిజ్ఞానంపై గ్రామ పంచాయితీ వారు ప్రజలలో అవగాహన కలిగించాలి. ★

# పంచాయితీ రాజ్ సంస్థలు - వాటి ప్రణాళికలు

భారతదేశంలో పంచాయతీ రాజ్ సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తిస్తూ చేసిన 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణలు పంచాయతీరాజ్ చరిత్రలో మైలురాళ్ళుగా పేర్కొనవచ్చును. 73వ రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 243 జి.(ఎ) మరియు (బి) ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థలు స్థానిక ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి, సామాజిక న్యాయం సాధించడానికి ప్రణాళికలు తయారు చేయటమే గాక, ఈ లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించబడిన పథకాలను అమలు పరిచే బాధ్యతలు నిర్వర్తించవలసి ఉన్నది. వివిధ స్థాయిలలోని పంచాయతీ రాజ్ సంస్థలు అనగా గ్రామ పంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులు రూపొందించిన ప్రణాళికలు, జిల్లాలోని పట్టణ ప్రాంతాలలోని పురపాలక సంఘాలు రూపొందించిన ప్రణాళికలను క్రోడీకరించి జిల్లా మొత్తానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించటానికి గాను 74వ రాజ్యాంగ సవరణలోని 243 జడ్.(డి) ప్రకరణను అనుసరించి అన్ని జిల్లాల్లోను జిల్లా ప్రణాళికా కమిటీలు ఏర్పాటయ్యాయి. జిల్లా ప్రణాళికా కమిటీల స్వరూప స్వభావాలను, విధి విధానాల మీద రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా కమిటీల చట్టం (40/2005)'ను అమలులోకి తీసుకొని రావటమే కాక, జిల్లా ప్రణాళికా రచనా ప్రక్రియపై మార్గదర్శకాలను కూడా జారీ చేసింది.

**అభివృద్ధిపథంలో జిల్లా వెనుకబడటానికి గల మూల కారణాలను జిల్లా స్థాయి అధికారులతో ఏర్పడిన సాంకేతిక సలహా బృందం ముందుగా విశ్లేషించి ఒక నివేదికను రూపొందిస్తుంది. ఈ నివేదికలో మానవ అభివృద్ధి రంగం, మౌలిక సదుపాయాల రంగం, ఉత్పాదక రంగం (వ్యవసాయం, సహజవనరుల సంరక్షణ మొదలగునవి) లలో నేటివరకూ జిల్లా సాధించిన ప్రగతి, ఇంకనూ సాధించవలసిన పురోభివృద్ధిని గురించి తీసుకొనవలసిన చర్యలు మొదలగునవి పొందుపరుస్తారు.**

జిల్లా ప్రణాళికా రచనలో వివిధ దశలు ఈ క్రింద విధంగా ఉంటాయి.

**జిల్లా స్థాయి విజనింగు ప్రక్రియ**

అభివృద్ధిపథంలో జిల్లా వెనుకబడటానికి గల మూల కారణాలను జిల్లా స్థాయి అధికారులతో ఏర్పడిన సాంకేతిక సలహా బృందం ముందుగా విశ్లేషించి ఒక నివేదికను రూపొందిస్తుంది. ఈ నివేదికలో మానవ అభివృద్ధి రంగం, మౌలిక సదుపాయాల రంగం, ఉత్పాదక రంగం (వ్యవసాయం, సహజవనరుల సంరక్షణ మొదలగునవి) లలో నేటివరకూ జిల్లా సాధించిన ప్రగతి, ఇంకనూ సాధించవలసిన పురోభివృద్ధిని గురించి తీసుకొనవలసిన చర్యలు మొదలగునవి పొందుపరుస్తారు. జిల్లా ప్రణాళికా కమిటీ ఈ విజను డాక్యుమెంటను పరిశీలించి జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు గాను వివిధ ప్రాధాన్యతా రంగాలను ఎంపిక చేసుకోవాలి.

ప్రాధాన్యతా రంగాలను ఎంపిక చేసుకొనే సమయంలో జాతీయ, రాష్ట్రస్థాయిలో అన్వయించుకున్న శతాబ్దపు అభివృద్ధి లక్ష్యాలయిన 1. పేదరిక, ఆకలి బాధల నిర్మూలన 2. సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించుటం, 3. స్త్రీ, పురుష సమానత్వం, మహిళా సాధికారత సాధన 4. శిశు మరణాలను తగ్గించటం 5. బాలింతల ఆరోగ్యం మెరుగుపరచటం 6. హెచ్.ఐ.వి/ఎయిడ్స్, మలేరియా తదితర వ్యాధుల నివారణ 7. పర్యావరణ సుస్థిరత సాధించటం 8. సమిష్టి సహకారం కొరకు ప్రపంచ వ్యాప్త భాగస్వామ్యాన్ని పెంపొందించటం వంటి రంగాలను ప్రాధాన్యతా రంగాలుగా గుర్తించటానికి తగిన చర్యలు తీసుకోవాలి.

ఎంపిక చేసుకున్న ప్రాధాన్యతా రంగాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పన (ఉదాహరణకు పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం, త్రాగునీటి సరఫరా వ్యవస్థ, పశుగణ కేంద్ర భవన నిర్మాణం, అంగన్‌వాడీ భవన నిర్మాణం వంటివి), ఆయా శాఖల ద్వారా ప్రజలకు అవసరమైన కనీస సేవలను అందచేయడానికి లక్ష్యాలను నిర్దేశించుకోవటం జరుగుతుంది. గుర్తించబడిన ప్రాధాన్యతా రంగాలలో మౌలిక వసతుల కల్పనే ప్రణాళికా లక్ష్యం కాకుండా ఈ రంగాలలో మానవ వనరుల అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలకు కూడా విజను డాక్యుమెంటులో చోటు కల్పించాలి.

ఈ విజను డాక్యుమెంటును ప్రాధాన్యతా రంగాలను జిల్లాలోని అన్ని మండల పరిషత్తులకు, గ్రామ పంచాయతీలకు, నగర పాలక సంస్థలలో విస్తృత ప్రచారం నిమిత్తం, ఆయా సంస్థలు జిల్లా విజనుకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకునే నిమిత్తం పంపాలి.

**ప్రాధాన్యతా రంగాలను ఎంపిక చేసుకొనే సమయంలో జాతీయ, రాష్ట్రస్థాయిలో అన్వయించుకున్న శతాబ్దపు అభివృద్ధి లక్ష్యాలయిన 1. పేదరిక, ఆకలి బాధల నిర్మూలన 2. సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించుటం, 3. స్త్రీ, పురుష సమానత్వం, మహిళా సాధికారత సాధన 4. శిశు మరణాలను తగ్గించటం 5. బాలింతల ఆరోగ్యం మెరుగుపరచటం 6. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ మలేరియా తదితర వ్యాధుల నివారణ 7. పర్యావరణ సుస్థిరత సాధించటం 8. సమిష్టి సహకారం కొరకు ప్రపంచ వ్యాప్త భాగస్వామ్యాన్ని పెంపొందించటం వంటి రంగాలను ప్రాధాన్యతా రంగాలుగా గుర్తించటానికి తగిన చర్యలు తీసుకోవాలి.**

గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రణాళిక రూపకల్పనకు ముందుగా గ్రామంలో వివిధ సామాజిక బృందాలతో అనగా గ్రామైక్య సంఘాలు, రైతుమిత్ర సంఘాలు, నీటి వినియోగదారుల సంఘాలు, విద్యా కమిటీలు, తల్లుల కమిటీలు మొదలగు సంఘాల సభ్యులతో విస్తృతంగా చర్చించి ఆయా రంగాలలో మరింత అభివృద్ధి సాధించడానికి తీసుకొనవలసిన చర్యలు, చేపట్టవలసిన పనులను గుర్తించాలి.

**గ్రామ పంచాయతీ ప్రణాళిక**

గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రణాళిక రూపకల్పనకు ముందుగా గ్రామంలో వివిధ సామాజిక బృందాలతో అనగా గ్రామైక్య సంఘాలు, రైతుమిత్ర సంఘాలు, నీటి వినియోగదారుల సంఘాలు, విద్యా కమిటీలు, తల్లుల కమిటీలు మొదలగు సంఘాల సభ్యులతో విస్తృతంగా చర్చించి ఆయా రంగాలలో మరింత అభివృద్ధి సాధించడానికి తీసుకొనవలసిన చర్యలు, చేపట్టవలసిన పనులను గుర్తించాలి. తదుపరి గ్రామసభను నిర్వహించుకొని అప్పటికే వివిధ రంగాలలో గుర్తించిన అవసరాలను ప్రాధాన్యీకరించాలి. ఈ ప్రక్రియలో గ్రామ స్థాయిలో ఎంపిక చేసుకున్న 3 స్వచ్ఛంద కార్యకర్తల బృందం తోడ్పడుతుంది. ప్రాధాన్యీకరించిన అవసరాలలో గ్రామ పంచాయతీల పరిధిలో గల అంశాలయిన అంతర్గత రహదారులు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, తదితర పనులకు అందుబాటులో ఉన్న నిధులు సర్దుబాటు చేస్తూ గ్రామ పంచాయతీ సమావేశంలో నిర్ణయం తీసుకొని వార్షిక, దీర్ఘదర్శి (పర్‌స్పెక్టివ్) ప్రణాళికలను తయారు చేసి మండల పరిషత్తుకు పంపాలి.

మండల పరిషత్తు పరిధిలో నిర్వహించే అంశాలయిన వ్యవసాయం, ఆరోగ్యం, పాఠశాల నిర్వహణ, చిన్ననీటి వనరుల నిర్వహణ, మండల పరిషత్తు రహదారులు, మహిళా శిశు సంక్షేమం, ఇతర సాముదాయక ఆస్తుల నిర్వహణ వంటి రంగాలకు చెందిన అభివృద్ధి ప్రణాళికలు మండల స్థాయిలో రూపకల్పన చేయాలి.

జిల్లా పరిషత్తు పరిధిలో నిర్వహించే అంశాలయిన సెకండరీ విద్య, జిల్లా పరిషత్తు రహదారుల నిర్వహణ, త్రాగునీటి పథకాలు, సాంఘిక సంక్షేమం మొదలైన రంగాలకు చెందిన వార్షిక, దీర్ఘదర్శి అభివృద్ధి ప్రణాళికలను జిల్లా పరిషత్తు తయారు చేయవలెను. అంతేకాక అన్ని మండల పరిషత్తుల నుండి వచ్చిన ప్రణాళికలను క్రోడీకరించి, జిల్లా పరిషత్తు ప్రణాళికతో జతచేసి జిల్లా ప్రణాళికా కమిటీకి పంపవలెను.

**మండల పరిషత్తు ప్రణాళిక**

మండల పరిషత్తు పరిధిలో నిర్వహించే అంశాలయిన వ్యవసాయం, ఆరోగ్యం, పాఠశాల నిర్వహణ, చిన్ననీటి వనరుల నిర్వహణ, మండల పరిషత్తు రహదారులు, మహిళా శిశు సంక్షేమం, ఇతర సాముదాయక ఆస్తుల నిర్వహణ వంటి రంగాలకు చెందిన అభివృద్ధి ప్రణాళికలు మండల స్థాయిలో రూపకల్పన చేయాలి.

మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించేటప్పుడు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ గ్రామాలకు లబ్ధి చేకూరే ప్రాజెక్టులను చేపట్టవలెను. మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల నుండి అందిన ప్రణాళికలను క్రోడీకరించి జిల్లా పరిషత్తుకు సమర్పించే బాధ్యతను కూడా మండల పరిషత్తు నిర్వహించవలెను. గ్రామ పంచాయతీ ప్రణాళికలను క్రోడీకరించటానికి ముందుగా మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన 'సాంకేతిక సలహా బృందం' పంచాయతీ ప్రణాళికలోని సాంకేతిక పరమైన అంశాలను పరిశీలించి తగు సూచనలు చేస్తారు.

**జిల్లా పరిషత్తు ప్రణాళిక**

జిల్లా పరిషత్తు పరిధిలో నిర్వహించే అంశాలయిన సెకండరీ విద్య, జిల్లా పరిషత్తు రహదారుల నిర్వహణ, త్రాగునీటి పథకాలు, సాంఘిక సంక్షేమం మొదలైన రంగాలకు చెందిన వార్షిక, దీర్ఘదర్శి అభివృద్ధి ప్రణాళికలను జిల్లా పరిషత్తు తయారు చేయవలెను. అంతేకాక అన్ని మండల పరిషత్తుల నుండి వచ్చిన ప్రణాళికలను క్రోడీకరించి, జిల్లా పరిషత్తు ప్రణాళికతో జతచేసి జిల్లా ప్రణాళికా కమిటీకి పంపవలెను.

**మునిసిపాలిటీలలో ప్రణాళికా ప్రక్రియ**


పైన ఉదహరించిన రీతిలోనే అన్ని మునిసిపాలిటీలలో ప్రజాభాగస్వామ్యంతో వార్డు సభల ద్వారా ప్రాధాన్యీకరించబడిన అవసరాలకు తగిన ప్రణాళికలు తయారు చేసి, వార్షిక, దీర్ఘ దర్శి ప్రణాళికలను ఆమోదించి జిల్లా ప్రణాళికా కమిటీకి పంపవలెను.

**జిల్లా ప్రణాళికా కమిటీ పాత్ర**

పంచాయతీ రాజ్ సంస్థల ప్రణాళికలను పట్టణ స్థాయి స్థానిక సంస్థల ప్రణాళికలను క్రోడీకరించి జిల్లా వార్షిక, దీర్ఘదర్శి ప్రణాళికలను తయారు చేస్తుంది. ఈ ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ వారి పరిశీలనకు పంపాలి.

జిల్లా ప్రణాళికలను క్రోడీకరించేటప్పుడు ఎస్.సి./ఎస్.టి. వర్గాల వారికి సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి ప్రణాళికలలో తగిన కేటాయింపులు చేసిన విషయాన్ని నిర్ధారించుకోవాలి. రాష్ట్ర ప్రణాళికా నిధులతో చేపట్టే ప్రాజెక్టులలో ఎస్.సి. వర్గాలకు కనీసం 16.2% ఎస్.టి వర్గాలకు 6.6.% నిధులు కేటాయిచాలి.

*– డా॥ వి. శివశంకర ప్రసాద్, జూనియర్ ఫాకల్టీ, అపార్డ్, హైదరాబాద్*



# ఉపాధి హామీ ఊరిని కాపాడింది

రాష్ట్రంలో అల్పపీడన ద్రోణి ఏర్పడిందన్న వార్త ఆ గ్రామస్తులు వింటే చాలు చిగురుటాకుల్లా వణికిపోతారు ఆ గ్రామ ప్రజలు. ఆకాశం నిండా మబ్బులు కమ్మితే తట్టా బుట్టా సర్దుకొని బంధువుల ఇండ్లకు పయనం పడతారు వారు. కాని ఉపాధి హామీ పథకం జిల్లాలో అమలయ్యాక ఆ గ్రామ ప్రజలకు కొండంత ధైర్యం వచ్చింది. అందివచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని వరద బారి నుండి ఆ గ్రామాన్ని కాపాడుకున్నారు ఆ గ్రామ దళితవాడ ప్రజలు.

టంగుటూరు మండలం బాపూజీ కాలనీ మూసినది పక్కనే ఉండడంతో పై నుండి కురిసిన వర్షాల వలన వరదనీరు ఆ గ్రామాన్ని ముంచెత్తింది. దీంతో ఇంట్లో నీరు చేరి వారాల తరబడి నీటిలోనే జీవితాన్ని గడపవలసిన దుస్థితి ఏర్పడింది. వారు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు పరిస్థితి వివరించిప్పటికీ, వరద నీరు గ్రామంలోనికి చొరబడకుండా కరకట్ట నిర్మించాలంటే లక్షలలో పని అని, అదిగో చూస్తాం, ఇదిగో చూస్తాం అని మాటలతోనే సరిపుచ్చేవారు. కాని యధావిధిగా వర్షాలు వచ్చినప్పుడు బాపూజి కాలనీ గ్రామస్థులు నరకయాతన అనుభవించేవారు.






ఒక్క వేసవి కాలం తప్ప మిగతా కాలంలో వారి కష్టాలు చెప్పనలవి కాదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామాలలో వలసలు నివారించటానికి, గ్రామాభివృద్ధికి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ పథకంతో వారికి అదృష్టం తలుపు తట్టినట్లయింది. ఆగమేఘాల మీద పని విలువను అంచనా వేశారు. గ్రామంలోని 162 కుటుంబాలలోని స్త్రీ, పురుషులు సమానంగా కరకట్ట నిర్మాణానికి నడుంకట్టారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహకారంతో రూ. 6,39,000/- అధికారుల సహకారంతో మంజూరు చేయించుకున్నారు. యంత్రాలతో చేయవలసిన భారీపనిని ఆ కష్ట జీవులు తమ స్వేధం చిందించి తమ ఊరిని కాపాడుకున్నారు. పిల్లా పాపలతో వరదలు వచ్చినప్పుడు అల్లాడే దుస్థితి నుంచి బయటపడ్డారు. ఇప్పుడు ఎన్ని వరదలు వచ్చినా తమ గ్రామాన్ని ఏమి చేయలేవని ధీమాగా చెబుతున్నారు. సమిష్టి కృషితో ప్రభుత్వ సహకారంతో తమ గ్రామాన్ని కాపాడుకునేందుకు బాపూజీ కాలనీ వాసులు పూనుకున్న వైనం చుట్టుప్రక్కల గ్రామాల వారికి ఆదర్శప్రాయమైంది.

**గ్రామాన్ని కాపాడుకున్నాం : జోగి ఆదిలక్ష్మి :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వలన ఒక ప్రక్క ఉపాధి పొందుతూ మరో పక్క గ్రామాన్ని కాపాడుకోవడం ఆనందంగా ఉంది. నిత్యం వెళ్ళే కూలీ పనుల కంటే ఈ పథకం ద్వారా రోజుకు రూ. 100/- సంపాదించగలుగుతున్నాం.

**బీమా సౌకర్యం బాగుంది : సవలం లక్ష్మి :** ఉపాధి హామీ పథకం మా గ్రామాన్ని, మా కుటుంబాలను కాపాడింది. ఇక్కడే పనిచేసే వారికి 25 మందికి బీమా సౌకర్యం ఏర్పాటు చేశారు. మొదట ఈ పనికి రానన్న వాళ్ళు ఇప్పుడు మేము వస్తాం, మే వస్తాం అని ఆసక్తి చూపుతున్నారు.

**- జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ప్రకాశం జిల్లా**



# వ్యవసాయంలో మహిళల పాత్రే ఎక్కువ


*నేడు వ్యవసాయ రంగంలో 82 శాతం స్త్రీలు పని చేస్తున్నారు. విత్తనాలు బాగుచేయడం, శుద్ధి చేయడం, ఎండబెట్టడం, విత్తనం నాట్లు వేయటం, నీరుకట్టడం, కలుపు తీయడం, కోతలు కోయడం, కల్లాలు బాగుచేయడం, మోపులు మోయడం, నూర్చడం, తూర్పార పట్టడం, చెరగటం, బస్తాల కెత్తడం, కంది, చెరకు వంటివి నరకడం, దూది తీయడం, మిరప, పొగాకు గ్రేడింగ్ చేయటం మొదలైన ఎన్నో వ్యవసాయ పనులను మహిళ చేపట్టి సమర్థవంతంగా చేస్తూ ఉంది. లెక్కల ప్రకారం ఈనాడు ఒక ఎకరం వరి పంటలో 52 మందిలో 42 మంది మహిళలు 10 మంది మాత్రమే పురుషులు పని చేస్తున్నారు.*

అయితే వీరికిచ్చే వేతనాలు మాత్రం అతి తక్కువగా ఉన్నాయి. బురదలో వంగి, వెనుకకు నడుస్తూ నాట్లు వేయడం, కంది నరకడం వంటివి తేలికపాటి పనులా? షెడ్యూలు కులాల, తెగల మహిళల్లో భర్త పాలేరుగా ఉంటే అతని కుటుంబం మొత్తం యజమాని ఇంటి పనులు చేయాలి. దానికి వేతనం ఉండదు.

ఆదిమ కాలం నుండి గమనించినట్లయితే సమాజ పరిణామంలో స్త్రీలు మొదట వ్యవసాయదారులుగా ఉన్నారు. పురుషుడు వేటకు వెళితే స్త్రీలు ఆహార సేకరణ, వ్యవసాయం, వ్యవసాయానికి అవసరమైన బుట్టలు, కుండలు చేయడం చేసేవారు. పరిణామక్రమంలో వచ్చిన అనేక మార్పులలో వ్యవసాయ పరికరాల అభివృద్ధి, ఉత్పత్తి సంబంధాలలో వచ్చిన మార్పుల వల్ల స్త్రీలలో అత్యధికులు వ్యవసాయ కార్మికులుగా మారారు. భూమిపై వారికి ఏ విధమైన హక్కులేదు.

వ్యవసాయం ఒక పరిశ్రమగా గుర్తించడం వలన భూస్వాములు, ధనిక రైతులు వ్యవసాయంపై పెట్టే ఖర్చు తగ్గించి ఉత్పత్తి పెంచడం ధ్యేయంగా పెట్టుకున్నారు. వ్యవసాయం జరగాలంటే భూమి, విత్తనాలు, ఎరువులు, యంత్రాలు, కార్మికులు అవసరం వీటిలో మొదటిది తగ్గించడం సాధ్యం కాదు. కాబట్టి కార్మికుల సంఖ్య తగ్గించడం, వ్యవసాయ కూలీ తగ్గించడం






మొదలయిన వాటిని పాటించారు. పని దినాలు తగ్గాయి. కూలీల సంఖ్య తగ్గింది. మహిళలు ముఖ్యంగా పనులు కోల్పోయారు.

ఈ పరిస్థితుల్లో ఒక పంచాయితీ కనీసం ఈ కింద పేర్కొన్న కర్తవ్యాలు నెరవేర్చవచ్చు.

1. కనీస వేతనాల అమలు
2. వేతన వ్యత్యాసాలు తొలగించడం
3. భూ సంస్కరణలు అమలు చేయడం
4. దేవాలయ, పంచాయితీ భూములు, ప్రభుత్వ బంజర్లను, స్త్రీలకు ఉపాధి కొరకు ఇవ్వడం
5. పాడిపరిశ్రమ అభివృద్ధి, గడ్డి పెంపకం కోసం స్త్రీలకు పంచాయితీ భూములని కేటాయించడం
6. శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయటం. ★

# దేశంలోనే ప్రథమంగా మన రాష్ట్రంలో ప్రభుత్వ-స్వచ్ఛంద సంస్థల సంయుక్త సంఘం

ప్రజాహిత కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకొనేందుకు ప్రభుత్వ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఒక సంయుక్త సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఇటువంటి సంఘం ఏర్పాటు కావడం దేశంలోనే ఇది మొట్టమొదటిసారి. రాష్ట్రస్థాయిలో ఈ సంఘానికి రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. గ్రామీణాభివృద్ధి శాఖ నోడల్ డిపార్టుమెంట్‌గా ఉంటుంది. స్వచ్ఛంద సంస్థల సహకార బాధ్యత గతంలో రాష్ట్ర ప్లానింగ్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఉండేది.

2004లో ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయానికి ఒక రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి ఆధ్వర్యంలో ఒక సంఘం ఏర్పాటైంది. ఈ అధికారి ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ హోదాలో పని చేస్తారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ప్రజలతో పనిచేసే స్వచ్ఛంద సంస్థల అనుభవాలను ప్రభుత్వ అధికారులతో పంచుకోటానికి రెండు సంస్థల మధ్య నిరంతర సంబంధాలను కలిగి ఉండటానికి ఈ సంఘం కృషి చేస్తుంది.

ఈ రెండు సంస్థల మధ్య రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జిల్లా స్థాయిలో కూడా సంయుక్త సంఘాలను ఏర్పాటు చేశారు.

**రాష్ట్ర స్థాయి సంఘం**

రాష్ట్ర స్థాయి సంఘంలో కార్య నిర్వాహకులు ఈ విధంగా ఉంటారు.

1. అధ్యక్షులు - ముఖ్యమంత్రి
2. ఉపాధ్యక్షులు- గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి
3. గ్రామీణాభివృద్ధిలో అనుభవమున్న రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి.- కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు
4. సభ్యులు - పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ
5. సభ్యులు - పాఠశాల విద్యాశాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ
6. సభ్యులు - ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ
7. సభ్యులు - సాంఘిక, సంక్షేమశాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ
8. సభ్యులు - గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ
9. సభ్యులు - అటవీశాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ
10. సభ్యులు - మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ
11. మెంబర్ కన్వీనర్ - ప్రణాళికా శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ
12. 17 మంది ఎన్జీవో ప్రతినిధులు - వీరిలో ఆరుగురిని ప్రభుత్వం నియమిస్తుంది. వీరి పదవీకాలం రెండేళ్ళు.

**రాష్ట్రస్థాయి సంఘం విధులు**

1. ప్రభుత్వం చేపట్టే పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరేందుకు కొత్త మార్గాలను అన్వేషించడం, సమాచారాన్ని, అనుభవాలను ఇచ్చిపుచ్చుకోవడం, వివిధ సమస్యలపై నిరంతర చర్చలు జరపటానికి ఈ రాష్ట్రస్థాయి సంఘం వేదికగా ఉంటుంది.
2. ప్రభుత్వ-స్వచ్ఛంద సంస్థల సహకారంతో పనిచేసే ప్రాజెక్టులకు సంబంధించి కొత్త మార్గదర్శకాలను రూపొందించడం, అమల్లో ఉన్నవాటికి అవసరమైన సవరణలను ప్రతిపాదించడం ఈ సంఘం బాధ్యత.
3. అమల్లో ఉన్న పథకాలపై సమీక్షలు జరిపి, అవరోధాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవడం.
4. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల సహకారానికి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వర్క్‌షాపులను నిర్వహించడం.
5. ప్రజాసేవలకు ముందుకొచ్చే కొత్త సంస్థలకు కనీస ప్రమాణాలను రాష్ట్ర స్థాయి సంయుక్త సంఘం నిర్ణయిస్తుంది.
6. స్వచ్ఛంద సంస్థల డేటాబేస్‌ను తయారు చేసి, వాటికి సంబంధించిన సకల సమాచారాన్ని సిద్ధం చేయడం.
7. వివిధ ప్రభుత్వ పథకాల అమలుకు జిల్లా స్థాయిలో స్వచ్ఛంద సంస్థలతో ఒక యంత్రాంగాన్ని రూపొందించడాన్ని కూడా ఈ సంఘం పర్యవేక్షిస్తుంది.
8. ముఖ్య సమస్యలపై పనిచేసే స్వచ్ఛంద సంస్థలకు తగిన ఊతం ఇవ్వడం.
9. వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అధ్యయనం చేయడం, సమీక్షలు జరపడం, ప్రభుత్వ సహకారంతో పనిచేసే స్వచ్ఛంద సంస్థల పటిష్టానికి చర్యలు తీసుకోవడం.
10. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల మధ్య విబేధాలు తలెత్తినప్పుడు ప్రజలు ఇబ్బందులు పాలు కాకుండా ఒక యంత్రాంగాన్ని రాష్ట్ర జిల్లా స్థాయిల్లో నియమించే బాధ్యతను రాష్ట్రస్థాయి సంఘం చూస్తుంది.

ప్రభుత్వ-స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పనిచేసే పథకాలు సక్రమంగా అమలు జరిగేందుకు రాష్ట్రస్థాయి సంఘం- పథకాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ, అంచనా వేయడం వంటి బాధ్యతలను నిర్వహిస్తుంది. దీన్నే పరిపాలనా పరిభాషలో 'డైమ్ (ఈరిలీలి) మోడల్' గా వ్యవహరిస్తారు.

**జిల్లా స్థాయి కమిటీలు**

ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పనిచేసే పథకాల నిర్వహణకు ఏర్పాటైన జిల్లా స్థాయి సమన్వయం సంఘం ఈ క్రింది ప్రతినిధులతో ఏర్పాటవుతుంది.

1. జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి - అధ్యక్షులు
2. జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షలు - ఉపాధ్యక్షులు
3. జిల్లా కలెక్టర్ - ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్
4. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ - మెంబర్ కన్వీనర్
5. డ్వాక్రా ప్రాజెక్ట్ డైరెక్టర్ - సభ్యులు
6. జిల్లా విద్యాశాఖాధికారి - సభ్యులు
7. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి - సభ్యులు
8. జిల్లా అటవీశాఖాధికారి - సభ్యులు
9. ఐ.ఎఫ్.డి.ఎ. ప్రాజెక్ట్ ఆఫీసర్ - సభ్యులు

10. ముఖ్య ప్రణాళికాధికారి – సభ్యులు
11. మహిళా, శిశు సంక్షేమాధికారి – సభ్యులు
12. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు (17 మంది) – జిల్లాలో పనిచేసే స్వచ్ఛంద సంస్థలకు చెందిన 6 గురిని కలెక్టర్ నియమిస్తారు.

**జిల్లా స్థాయి సమన్వయ సంఘాల విధులు**

1. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల మధ్య తలెత్తే వివాదాలను ఈ జిల్లా స్థాయి సమన్వయ సంఘం పరిష్కరిస్తుంది. తద్వారా ఆయా సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి కృషి చేస్తుంది.
2. ప్రణాళికల్లో మార్పులు, అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్రస్థాయి సమన్వయ సంఘానికి కావాల్సిన సమాచారాన్ని అందజేస్తుంది.
3. స్వచ్ఛంద సంస్థల పనితీరును అంచనా వేసేందుకు స్వయం నిబంధనలను రూపొందిస్తుంది.
4. ఎప్పటికప్పుడు సమాచారాన్ని రాతపూర్వకం నిల్వ చేయడం. ముఖ్యంగా . . .
   - i. జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి రాతపూర్వకంగా నిక్షిప్తం చేయడం.
   - ii. పేదరిక నిర్మూలన, అభివృద్ధి పథకాలలో ప్రభుత్వ–స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్య యంత్రాంగంపై సమాచార సేకరణ.
   - iii. వివిధ భాగస్వామ్య పథకాల తీరుతెన్నులు.
   - iv. నియామక పద్ధతులు, ప్రతి భాగస్వామ్య పథకం కింద పనిచేస్తున్న సంస్థల వివరాల సేకరణ.
   - v. భాగస్వామ్య పథకాల అమలు ప్రభావంపై అంచనా.
   - vi. భాగస్వామ్య పథకాలపై జరిగే సమావేశాల మినిట్స్‌ను నిర్వహించడం.
   - vii. రాష్ట్రస్థాయి సంఘం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా స్థాయి సంఘాలకు ఎంపిక చేయడం.
   - viii. భాగస్వామ్య పథకాల తీరుతెన్నులపై రాష్ట్రస్థాయి సంఘపు సమన్వయంతో సమీక్షలు జరిపి మదింపు చేయడం.
   - ix. జిల్లా స్థాయి సమన్వయ సంఘం వీలైనంత ఎక్కువగా సమావేశమవ్వాలి. కనీసం మూడు నెలల కొకసారి తప్పనిసరిగా సమావేశమవ్వాలి. ★

# 'అపార్డ్' శిక్షణా శిబిరాలు

*రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, సంక్షేమం, సహాయ పునరావాస శాఖ, రెవెన్యూ శాఖల అధికారులకు ప్రతినిధులకు అవసరమైన అనేక శిక్షణా కార్యక్రమాలను ఎ.మాధవరెడ్డి – ఎ.పి. అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ(అపార్డ్) నిర్వహిస్తుంది. ఈ సంస్థ వివిధ శాఖలకు అవసరమైన అధ్యయనాలను, పనితీరులపై మదింపు నివేదికలను కూడా తయారు చేస్తుంది.*

గత ఏడాది పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపద్రవ నిర్వహణ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అంశాలపై 12 శిక్షణా శిబిరాలను నిర్వహించి 501 మందికి శిక్షణనిచ్చింది.

**పంచాయతీరాజ్ శిక్షణా కార్యక్రమాలు:**

**ఎన్నికైన ఎస్.సి/ఎస్.టి ప్రజాప్రతినిధుల శిక్షణావసరాలపై వర్క్‌షాప్**

'అపార్డ్' రెండు రోజుల పాటు నిర్వహించిన రెండు వర్క్‌షాప్‌లలో ఎన్నికైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల ప్రజాప్రతినిధులకు అవసరమైన శిక్షణా తరగతులపై చర్చించింది.

**ప్లాన్ ప్లస్ సాఫ్ట్‌వేర్‌పై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్**

మరో రెండు రోజుల పాటు రెండు బ్యాచ్‌లకు 'ప్లాన్ ప్లస్ సాఫ్ట్‌వేర్'పై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లను నిర్వహించింది.

**జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ పథకంపై శిక్షణ**

'అపార్డ్' ఆధ్వర్యంలో మరోశిక్షణా కార్యక్రమంలో జాతీయగ్రామీణ ఉపాధి గ్యారంటీ పథకంపై ట్రైనర్లకు వివిధ అంశాలపై శిక్షణనిచ్చారు. ఇందులో జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ పథకం తీరుతెన్నులు, శిక్షణా పద్ధతులు, సమాచార హక్కు, సోషల్ ఆడిట్ మరియు ఇ.జి.ఎస్. సాఫ్ట్‌వేర్‌లపై శిక్షణతో పాటు రెండు రోజుల క్షేత్రస్థాయి సందర్శనా కార్యక్రమాలను నిర్వహించారు. చివరిరోజు కార్యక్రమంలో శిక్షణకు హాజరైన ప్రతినిధులు తాము నేర్చుకున్న విషయాలపై చర్చలు జరిపారు.

**రెవెన్యూ శాఖ శిక్షణా కార్యక్రమాలు: గ్రామ రెవెన్యూ అధికారులకు శిక్షణ**

మరో మూడు రోజుల పాటు గ్రామ రెవెన్యూ అధికారులకోసం నిర్వహించి శిక్షణా కార్యక్రమాలలో పని సామర్థ్యం పెంపొందించు కోవడం, ప్రజలకు సమర్థవంతంగా సేవలనందించడంపై శిక్షణా తరగతులను 'అపార్డ్' అధికారులు నిర్వహించారు. గ్రామరెవెన్యూ అధికారుల పరిజ్ఞానం, నైపుణ్యాన్ని పెంచడంతోపాటు ప్రజలకు సమర్థవంతంగా సేవలందించడంలో మెళకువలను నేర్పడం ఈ శిక్షణా శిబిరం ప్రధానోద్దేశం.

**మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లకు శిక్షణ**

మూడు రోజుల పాటు జరిగిన మండలరెవెన్యూ ఇన్స్‌పెక్టర్ల శిక్షణా శిబిరంలో సమర్థవంతంగా పేదలకు సేవలను అందించడం, పనిసామర్థ్యాన్ని మెరుగు పరుచుకోవడంపై 'అపార్డ్' అధికారులు బోధించారు.

**కంప్యూటర్ ట్రైనింగ్ కార్యక్రమాలు**

మండల పరిషత్ అభివృద్ధి అధికారులకోసం నిర్వహించిన శిక్షణా తరగతుల్లో కంప్యూటర్‌పై అవగాహన, మైక్రోసాఫ్ట్ అప్లికేషన్లు, ఇంటర్నెట్, మైక్రోసాఫ్ట్ ప్రాజెక్ట్, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ – ఎ.పి., మరియు ప్లాన్ ప్లస్ సాఫ్ట్‌వేర్‌లపై బోధనలు జరిగాయి. ఈ తరగతులను 'అపార్డ్' క్యాంపస్‌లోనూ రాజేంద్రనగర్‌లోని ఇ.టి.సి. క్యాంపస్‌లో నాలుగుబ్యాచ్‌లకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 92 మంది మండల అభివృద్ధి అధికారులు హాజరయ్యారు.

**పనితీరుపై అధ్యయనం**

కుటుంబ సంక్షేమ శాఖ, సర్వశిక్షా అభియాన్ చేపట్టిన కార్యక్రమాల అమలు తీరుతెన్నులపై 'అపార్డ్' అధ్యయనాలు జరుపుతోంది. ఇదిగాక... 'కపార్ట్'కు నిధుల కేటాయింపు, ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరుపై అధ్యయనాన్నీ, వాటర్‌షెడ్ పథకాలపై నిరంతర అధ్యయనాన్ని కూడా 'అపార్డ్' నిర్వహిస్తోంది.

★

# భారతదేశంలో పంచాయితీరాజ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన వివిధ కమిటీలు

1. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మరియు బహుళార్థ సాధన ప్రాజెక్టుల అధ్యయన కమిటి
   Team for the Study of Community Projects and National Extension Service (Chairman : Balwarnt Ray Mehta) 1957.
2. పంచాయితీల అధ్యయన కమిటీ ప్లానింగ్ కమిషన్ రిపోర్టు 1958
   Study team on Panchayats : Fifth evolution Report (Planning Commission) 1958.
3. పంచాయితీల గణాంకాలపై హేతుబద్ధ కమిటీ (వి.ఆర్. రావు 1960)
   Committee on Rationalisation on Panchayati Statistics
4. పంచాయితీరాజ్, కోపరేటివ్ సంస్థల అధ్యయన కమిటీ (అధ్యక్షులు – యస్.డి. మిశ్రా 1961)
   Working group on Panchayats and Coperatives (Chairman : S.D. Mishra), 1961
5. పంచాయితీ పాలనపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు – వి. ఈశ్వరన్ 1961)
   Study Team on Panchayats Raj Administration (Chairman : V. Iswaran), 1961
6. న్యాయ పంచాయితీలపై అధ్యయన కమిటి (అధ్యక్షులు – జి ఆర్ రాజగోపాల్ 1962)
   Study Team on Naya Panchayats (Chairman : G.R. Rajgopal), 1962
7. పంచాయితీరాజ్ ఉద్యమంలో 'గ్రామ సభ' పనితీరుపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు – ఆర్.ఆర్.దివాకర్ 1963)
   Study Team on the Position of Gram Sabha in Panchayati Raj Movement (Chairman : R.R. Diwakar), 1963
8. పంచాయితీరాజ్ బడ్జెట్ విధానాలపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు – యమ్.రామకృష్ణయ్య 1963)
   Study Group on Budgeting and Accounting Procedure of Panchayati Raj institutions (Chairman : M. Ramkrishnayya), 1963
9. పంచాయితీరాజ్ ఆర్థిక సంస్థలపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు – కె. సంతానం 1963)
   Study Team on Panchayati Raj Finances (Chairman : K. Santhanam), 1963
10. పంచాయితీరాజ్ ఎన్నికల అధ్యయన కమిటీ (అధ్యక్షులు – కె. సంతానం 1965)
    Committee on Panchayati Raj Elections (Chairman : K. Santhanam), 1965
11. పంచాయితీరాజ్ సంస్థల తనిఖీ మరియు గణాంకాల కమిటీ (అధ్యక్షులు – ఆర్.కె. కన్నా 1965)
    Study Team on the Audit and Accounts of Panchayat Raj Bodies (Chairman : R.K. Khanna), 1965
12. పంచాయితీరాజ్ శిక్షణా సంస్థల మూల్యాంకన కమిటీ (అధ్యక్షులు – జి. రామచంద్రన్ 1966)
    Evaluation Committee on Panchayati Raj Training Centres (Chairman : G. Ramachandran), 1966
13. ప్రణాళికా అభివృద్ధిలో పంచాయితీరాజ్ సంస్థ విధుల, అధ్యయన కమిటీ, ప్రణాళికా సంఘం 1966
    Study Team on the Role and Functions of Panchayati Raj Institutions in Planning and Development (Planning Commission, Committee on Plan Projects), 1966
14. భూ సంస్కరణల అమలులో పంచాయితీరాజ్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఏజన్సీ, భాగస్వామ్య అధ్యయన కమిటీ 1969
    Study Team on involvement of Community Development Agency and Panchayati Raj Institutions in the Implementation of Basic Land Reform Measures (Chairman : V. Ramanathan) 1969
15. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పంచాయితీరాజ్ అభివృద్ధి కమిటీ 1972 (అధ్యక్షులు – ఎన్. రామకృష్ణయ్య)
    Working Group for Formulation of Fifth Five Year Plan on Community Development and Panchayati Raj (Chairman : N. Ramakrishnayya), 1972
16. బహుళార్థ సాధక ప్రాజెక్టుల పంచాయితీరాజ్‌ల కమిటీ (శ్రీమతి దయాచౌబి 1976)
    Committee on Community Development and Panchayati Raj (Chairman : Smt. Daya Choubey), 1976
17. పంచాయితీరాజ్ సంస్థలపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు – అశోక్ మెహతా 1978)
    Committee on Panchayati Raj Institutions (Chairman : Asoka Mehta), 1978
18. గ్రామీణాభివృద్ధి దారిద్ర్య నిర్మూలనా పథకాల సమీక్షా కమిటీ (అధ్యక్షులు –జి.వి.కె. రావు 1985)
    Committee on Review the Existing Administrative Arrangement for Rural Development and Poverty Alleviation Programmes (Chairman : G.V.K. Rao), 1985
19. ఎల్.ఎన్.సింఘ్వీ కమిటీ
    L.N. Shingvi Committee On Panchayat Raj
20. పి.కె. తుంగన్ కమిటీ
    P.K. Thungan Committee

21. 73వ రాజ్యాంగ సవరణ
    73rd Constitution Amendment

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయితీరాజ్‌పై ఏర్పాటు చేసిన వివిధ కమిటీలు
1. హైపవర్ కమిటీ ఆన్ ఆర్గనైజేషన్ ఆఫ్ పంచాయితీరాజ్ బ్లాక్స్
2. హైపవర్ కమిటీ ఆన్ పంచాయితీరాజ్ 1964
3. హైపవర్ కమిటీ ఆన్ పంచాయితీరాజ్ 1972
4. పంచాయితీరాజ్ సంస్థల అధ్యయన కమిటీ 1981

పంచాయితీ రాజ్ పై ఏర్పాటు చేయబడిన ఇతర కమిటీలు
1. ఎన్. రామచంద్రారెడ్డి కమిటీ (1965)
2. యం.టి. రాజు కమిటీ (1968)
3. జలగం వెంగళరావు కమిటీ (1968)
4. బి.పి.ఆర్. విఠల్ కమిటీ (1992)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాయితీరాజ్ చట్టాలు
1. 1964 ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీ చట్టం
2. 1986 ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి చట్టం
3. 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం

**– డాక్టర్ బి.వి.వి. బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, సి.ఆర్.ఆర్. కాలేజ్, ఏలూరు**

# ఆనాటి బంజరు భూమి ఈనాటి బంగారు భూమి

*రామచంద్రపురం మండలం నెత్తకుప్పం గ్రామపంచాయితీ ఎల్.వి.పురం గ్రామానికి చెందిన 11 మంది ఎస్.టి. యానాది కుటుంబాలకు చెందిన బంజరు భూమి 28 ఎకరాలు 85 సెంట్లను ప్రభుత్వం 1974 సంవత్సరంలో ఇచ్చింది. ఈ ఎస్.టి. కుటుంబాల వారందరూ అడవికి వెళ్ళి తెచ్చే అటవీ ఫలసాయంతో జీవనం సాగించేవారు వారికి ఇచ్చిన ప్రభుత్వ భూమి అంతా ముళ్ళ పొదలతో రాళ్ళు రప్పలతో, గుట్టలతో కూడుకొని వ్యవసాయానికి వీలుకాని స్థితిలో సుమారు 35 సంవత్సరాలు నిరుపయోగంగా వుండినది.*

ఈ భూమిని ఇందిరప్రభ మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద అభివృద్ధి చేయటానికి నెత్తకుప్పం గ్రామ పంచాయితీ గ్రామసభలో చర్చించగా, సదరు సర్పంచి విముఖత చూపి, గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వలేదు. మండల స్థాయి అధికారులు శ్రీ శోభన్‌బాబు, ముఖ్యంగా శ్రీ గోపిచంద్, ఎ.పి.డి యస్.టి.ల పొలాలను సందర్శించి పనులను గుర్తించి, సర్పంచికి వివరించడమైనది. అయినప్పటికీ సర్పంచి గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వలేదు. మండల పరిషత్తు తీర్మానంతో ప్రతిపాదన పనులకు అంచనాలు తయారుచేసి డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌కి పంపడం జరిగింది. ఈ ప్రతిపాదనలను ఆయన పరిశీలించి కలెక్టరు దగ్గర మంజూరు చేయించి వెంటనే పంపడం జరిగింది.

పరిపాలనా మంజూరు అయిన వెంటనే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ క్రింద ముళ్ళ కంపలు, మొద్దుల తొలగింపు పని మొదలయింది. ఎస్.టి కుటుంబాల వారందరు కూడా వారి భూమి అభివృద్ధి చేసుకొనుటకు ఉత్సాహం చూపించి చేసుకున్నారు. వారు చేసిన పనికి ప్రతివారం పోస్టాఫీసు ద్వారా చెల్లింపులు జరిగాయి. జరుగుతున్న అభివృద్ధిని చూసి, యానాదులు, ఇదివరకు ఎప్పుడు ఇంత వేగవంతమైన అభివృద్ధిని చూడలేనని హర్షం వ్యక్తం చేశారు. మనుషులు చదును చేయలేని భూమిని ఇందిరప్రభలో యంత్రాల ద్వారా చదును చేయించి, రాళ్ళు తీయటం, మట్టి కట్టలు వేయడం జరిగింది. అప్పటికి భూమి అంతా కూడా ఏదో ఒక పంట వేసుకోవటానికి అనుకూలంగా తయ్యారయ్యింది. తరువాత గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా భూమిని అంతా ట్రాక్టర్ ద్వారా దున్నించి, మామిడి మొక్కల పెంపకం కోసం గుంతలు త్రవ్వి, మామిడి మొక్కలు నాటటం జరిగింది. ఇప్పుడు ఎస్.టి.లకు సంబంధించిన బంజరు భూమి అంతా మామిడి మొక్కలతో వనంలాగా తయ్యారయ్యింది. మొక్కల మధ్యలో అంతర పంటలకు చెల్లింపుల ఆసరాతో, ఒకసారి వేరుశెనగ పండించి రైతులు ఆదాయాన్ని పొందారు. మామిడి మొక్కలకు నీళ్ళు పోసుకుంటూ చెట్లను కాపాడుతున్నారు. తరువాత వారి కొరకు బ్లాకులో ఉపాధి పథకం ద్వారా 3 బోర్లను వేయించడం, విద్యుదీకరణ పనులు జరిగాయి. వారి పొలాలలో నీటి కుంటల త్రవ్వకం జరుగుతోంది. మామిడి మొక్కల సాగులో బిందు సేద్యం కోసం పనులు చురుకుగా జరుగుతున్నాయి.

దీనికి తోడు వారి పొలాలకు దగ్గరలోనే ఒక ఊట చెరువును మంజూరు చేయించి, వారికి రోజువారీ జీవనోపాధికి, నీటి నిల్వకొరకు చెరువు పని మొదలు పెట్టారు. రాతికటవలు, గెనాలకు రాతి కట్టడం పనులు జరుగుటకు సిద్ధంగా వున్నవి. ఇప్పటి వరకు ఈ భూముల సమగ్ర అభివృద్ధి కొరకు చేసిన ఖర్చు వివరాలు:

1. **గ్రామీణ ఉపాధి హామీ పథకం :**
   పొదలు తొలగించుట, భూమి చదును, రాతి కట్టడాలు, మామిడి మొక్కల పెంపకం. రూ. 12,46,722.00
2. **ఇందిరప్రభ సమగ్ర భూముల అభివృద్ధి (CLDP) :**
   యంత్రాలతో భూముల చదును, 3 బోర్లు వేయటం, విద్యుదీకరణ, మోటార్లు అమర్చటం, వివరాలు తెలిపే బోర్డు నిర్మాణం. రూ. 5,71,866.00
3. **ఎ.పి.యం.ఐ.పి ద్వారా :**
   బిందు సేద్యం రూ. 2,21,200.00

ప్రస్తుతం రెండవసారి వేరుశెనగ పంట పనులు చురుగ్గా సాగుతున్నాయి. రెండు సంవత్సరాల క్రితం నిరుపేద కూలీలుగా వున్న 11 మంది ఎస్.టి. కుటుంబాలు ఇప్పుడు రైతులుగా మారారు. వారు ఈ పొలాలలో ఎప్పటికీ పంటలు పండిస్తూ మామిడి మొక్కలను సంరక్షిస్తామని తెలిపారు. ఈ భూములలోని పండ్ల మొక్కలకు బిందు సేద్యం ద్వారా నీటి సదుపాయాన్ని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు గౌ॥ శ్రీ జి.చిన్నారెడ్డి 11.09.08 ప్రారంభించారు. ఈ పథకాల ద్వారా వారి పొలంలో పని చేసినందుకు వారికే డబ్బులు ఇస్తున్నందుకు, జీవనోపాధి లభించినందుకు, భూమి అభివృద్ధి అయినందుకు లబ్ధి పొందిన కుటుంబాల వారు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

**– సి. యల్. మురళి,** పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, చిత్తూరు.

(8వ పేజీ తరువాతి భాగం...)

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకుంది. ప్రతి గ్రామానికి సాగునీరందించి భూములను సస్యశ్యామలం చేస్తూనే త్రాగునీరును అందించాలని నిర్దేశించింది. అందులో భాగంగా ప్రాజెక్టులకు సింహభాగం ప్రభుత్వ నిధులను వెచ్చించి పనులను వేగవంతం చేస్తోంది. ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రధాన ఘట్టం భూసేకరణ. ఈ ప్రక్రియలోనే ఎన్నో అడ్డంకులు, సమస్యలు, సంబంధిత అధికారులకు ఎదురవుతాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొన్న అపార్డ్ భూసేకరణ చట్టాలను అధికారులకు వివరిస్తోంది. ప్రత్యేక తర్ఫీదునిస్తోంది. భూసేకరణ చట్టంలోని ప్రాథమిక ఉత్తర్వులు యు/ఎస్ 4 (1), డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ, 5 ఏ ఎంక్వయిరీ, అపార్ట్ ఎంక్వయిరీ, రైతులకు నష్టపరిహారం చెల్లింపు, తదితర అంశాలపై క్షుణ్ణంగా డిప్యూటీ కలెక్టర్లు, ప్రత్యేక డిప్యూటీ తాహసీల్దార్లకు శిక్షణనిచ్చింది.

### తుపాను, వరదల నియంత్రణలపై అవగాహన:

రాష్ట్రంలో తుపాను కారణంగా ఏటా సంభవించే నష్టం వేల కోట్లల్లోనే ఉంటుంది. తుపానుతో పాటుగా వరదలు కూడా అపార ప్రాణ, ఆస్తి నష్టాలను కలిగిస్తున్నాయి. తుపాన్ హెచ్చరికలు జారీ అయిన వెంటనే అధికారులు అప్రమత్తమైతే ఈ నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని భావించి పర్యావరణ, విపత్తు నియంత్రణ కేంద్రంతో అపార్డ్ ప్రభుత్వ శాఖలకు శిక్షణలు అందించేందుకు రంగంలోకి దిగింది. రెవెన్యూ, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, ఇరిగేషన్, రహదారులు, భవనాలు, పంచాయతీ రాజ్, రవాణా, వైద్య ఆరోగ్య, పౌరసంబంధాల శాఖలతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించింది. తుపాన్, వరద సమయాల్లో చేపట్టాల్సిన చర్యలను సంబంధిత అధికారులకు వివరించింది. దీనిపై ఎనిమిది విడతలుగా రెండ్రోజుల సదస్సులను ఏర్పాటు చేసింది.

అలాగే కోస్తా తీర ప్రాంత తొమ్మిది జిల్లాలోని పోలిసుశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు ప్రకృతి వైపరీత్య నియంత్రణలపై అవగాహన సదస్సును అపార్డ్ నిర్వహించింది. ప్రకృతి వైపరీత్య సమయాల్లో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను, నియంత్రణ ఏర్పాట్లలపై సంబంధిత అధికారులకు శిక్షణ ఇచ్చారు.

### మహిళా జడ్పీటీసీలకు శిక్షణ

రాష్ట్రంలోని 399 మంది మహిళా జడ్పీటీసీ సభ్యులకు మహిళల హక్కులు, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, సమర్థవంతంగా పాలక వర్గ సమావేశాలు నిర్వహించుకోవడం, ప్రణాళిక రూపకల్పన, త్రాగునీరు, పారిశుద్ధ్యం, జిల్లా పరిషత్ విధులు తదితర





కీలకాంశాల్లో అపార్డ్ శిక్షణ ఇస్తోంది. రాజకీయంగా, సామాజికంగా మహిళా ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించి వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేయడం అపార్డ్ లక్ష్యాల్లో ఒకటి.

### గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభివృద్ధికి అపార్డ్ విశేషంగా కృషి చేస్తోంది. అందులో భాగంగా గుంటూరులోని ఐఆర్ఎస్ఎ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ స్టడీస్ అండ్ అడ్మినిస్ట్రేషన్)తో కలిసి గ్రామీణ అభివృద్ధి యాజమాన్యంపై రెండేళ్ల పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోర్సును ప్రారంభించింది. దీనికి సంబంధించిన విధివిధానాలు, నిబంధనలపై ఐఆర్ఎస్ఎతో పలు ఒప్పందాలను చేసుకుంది. గ్రామీణ యాజమాన్య, దాని అనుబంధ కోర్సులను ప్రారంభించి విద్యాబోధన, పరిశోధనలు జరుపుతూ, ఒకదానికొకటి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేలా ముందుకు సాగాలని అంగీకార ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

గ్రామీణాభివృద్ధిలో భాగంగా అపార్డ్ మరో కీలక ఘట్టానికి తెరతీసింది. గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి లభించేలా శిక్షణలు ఇవ్వడం, రైతులకు, స్వయం సహాయక సంఘాలకు, వృత్తి కళాకారుల శక్తి, సామర్థ్యాలను పెంపొందించేందుకు ఎ.పి.ఐ.ఆర్.ఇ.డి (ఆంధ్రప్రదేశ్ బ్యాంకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రిప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్) నాబార్డు, మరికొన్ని బ్యాంకుల సహకారంతో ప్రత్యేక శిక్షణలు ఇచ్చేందుకు సంకల్పించింది. 2007 అక్టోబర్ నుంచి 2008 డిసెంబర్ నెలాఖరు వరకు 41 శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేసి 1162 మందికి శిక్షణ ఇచ్చింది. గ్రామీణ నిరుద్యోగ యువతలో దాగున్న శక్తి, సామర్థ్యాలను వెలికితీసి తద్వారా వారికి ఉపాధిని కల్పించడం ప్రధాన లక్ష్యం. అడ్వాన్సు హార్ట్‌వేర్, నెట్‌వర్క్ ప్లస్, సెక్యూరిటీ ప్లస్ కోర్సులను బెంగుళూరులోని ఐఐషెచ్‌టిల సహకారంతో అపార్డ్ ప్రత్యేక శిక్షణలను ఇచ్చింది. ఇంకా పీసీ హార్ట్‌వేర్ శిక్షణను జిల్లాస్థాయిలో కూడా ఇస్తోంది. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు కాంటియా (సిఒయం పిటిఐఎ) సర్టిఫికెట్ కోర్సుకు అర్హులవుతారు. దీనికి ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉండటంతో గ్రామీణ నిరుద్యోగ యువతలో ఈ కోర్సుపై ఎంతో ఆసక్తి ఏర్పడింది. అలాగే వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా రైతులకు, వృత్తి కళాకారులు ఆయా రంగాల్లో ఇంకా బాగా రాణించేలా సలహాలు, సూచనలను అందజేస్తోంది. ప్రభుత్వ ఆశలను, లక్ష్య సాధనలో అపార్డ్ తన వంతు బాధ్యతలను నిర్వరిస్తూ సుశిక్షిత సైన్యాన్ని రాష్ట్రానికి, దేశానికి అందిస్తూ దినదిన ప్రవర్ధమానం చెందుతోంది.

★

# పంచాయితీలు పచ్చగా ఉండాలంటే...

భారతదేశంలో పంచాయితీ విధానం ప్రాచీనకాలం నుంచి ఉంది. గ్రామాలలోని ప్రజలు వారి వారి సాంప్రదాయాలను పాటిస్తూ, తమ స్వవిషయాలను నిర్వహించుకుంటూ ఉండేవారు. గ్రామంలోని పెద్దలందరూ కలిసి వారికి సంబంధించిన విషయాలను స్థానికంగా చర్చించుకొని నిర్ణయాలను తీసుకునేవారు. అయితే జనాభా పెరుగుతున్న కొద్దీ, గ్రామంలోని వారందరూ ఒకచోట సమావేశమై వారందరికి సంబంధించిన విషయాలను గురించి చర్చించుకునే అవకాశం లేకుండా పోయింది. కనుక గ్రామంలోని ప్రజల సౌలభ్యం కోసం కొందరు పెద్దలను ఎంచుకొని గ్రామ విషయాలను చర్చించి నిర్ణయాలను తీసుకోవడానికి వారికి అధికారమిచ్చారు. క్రమక్రమంగా వారు పాలకులుగా రూపొందారు. నాయకుల ఎన్నికల విధానంలో మార్పు వచ్చింది.

> 1970 సంవత్సరం తర్వాత పంచాయితీ రాజ్య సంస్థలు క్రమక్రమంగా క్షీణదశను పొందనారంభించాయి. పంచాయితీ రాజ్య సంస్థలకు అధికార వికేంద్రీకరణ జరుగలేదు. వాటికి ఉన్న వనరులు అంతంతమాత్రమే. ఆ సంస్థలకు నియమిత కాలంలో ఎన్నికలు జరుపకుండటం, అసమర్థత, దుర్వినియోగం వంటి వాటిపై అనేక సందర్భాలలో ఆ సంస్థలను రద్దు చేయడం వంటి కారణాల వల్ల ఆ సంస్థలు బలహీనమయ్యాయి.

మన స్వాతంత్ర్యానంతరం మన రాజ్యాంగ నిర్మాతలు, పాలనా వ్యవస్థను గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వెళ్ళాలని భావించారు. భారత రాజ్యాంగం 'ఆదేశిక సూత్రాలలో 40వ నిబంధనలో స్థానిక సంస్థలుగా, గ్రామ పంచాయితీల స్థాపన ప్రాముఖ్యంగా చేర్చబడింది. 1959 సంవత్సరంలోను, ఆ తర్వాత అనేక రాష్ట్రాలు, అధ్యయన బృందం వేసిన సిఫారసుల ప్రకారం పంచాయితీ రాజ్య శాసనాలను చేసి, మూడు అంచెల పంచాయితీ రాజ్య సంస్థలను నెలకొల్పాయి.

మొదట్లో స్థానిక ప్రజలు, వారి నాయకులు ఆ సంస్థలు పని చేయడం పట్ల చాలా ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని చూపించారు. 1970 సంవత్సరం తర్వాత పంచాయితీ రాజ్య సంస్థలు క్రమక్రమంగా క్షీణదశను



పొందనారంభించాయి. పంచాయితీ రాజ్య సంస్థలకు అధికార వికేంద్రీకరణ జరుగలేదు. వాటికి ఉన్న వనరులు అంతంతమాత్రమే. ఆ సంస్థలకు నియమిత కాలంలో ఎన్నికలు జరువకుండటం, అసమర్థత, దుర్వినియోగం వంటి వాటిపై అనేక సందర్భాలలో ఆ సంస్థలను రద్దు చేయడం వంటి కారణాల వల్ల ఆ సంస్థలు బలహీనమయ్యాయి.

ఆ సంస్థలను తిరిగి శక్తివంతంగా రూపొందించ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రయత్నాలు చేశాయి. 1978 సంవత్సరంలో అశోక్‌మెహతా కమిటీ తన నివేదికలో అనేక సూచనలు చేసింది. తత్ఫలితంగా మండల పంచాయితీ వ్యవస్థ చోటు చేసుకుంది.

మన దేశంలో మహిళల తమకు తాముగా ముందుకు వచ్చి ఉద్యమాల్లో పాల్గొనేది నేటికీ తక్కువే అనాలి. అయితే స్వాతంత్ర్య సమర రంగంలో ఆనాటి పరిస్థితులకు ప్రభావితులై కొందరు స్త్రీలు రాజకీయ రంగంలో అడుగుపెట్టి పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. దేశంలోని ఆనాటి స్త్రీ జనాభాతో పోల్చితే ఆ విధంగా రాజకీయ ఉద్యమాల్లో పాల్గొన్న స్త్రీల సంఖ్య చాలా తక్కువే. అందులోనూ ఉద్యమాల్లో పాల్గొన్న వారు విద్యావంతులైన మధ్యతరగతి ఉన్నత తరగతులకు చెందిన స్త్రీలు మాత్రమే, విద్యావంతులు కాని మధ్య, ఉన్నత తరగతులకు చెందిన స్త్రీలు, నిరక్షరాస్యులైన పేద స్త్రీలు మరియు గ్రామీణ ప్రాంతాల్లోను పట్టణ ప్రాంతాల్లోను ఉంటున్న కడు పేదలకు రాజకీయాలతోగాని, ఉద్యమాలతో గాని ప్రమేయం లేదు.

దేశ జనాభాలో అత్యధిక భాగం నివసించే గ్రామ ప్రాంతాల అభివృద్ధికి పంచాయితీ రాజ్య వ్యవస్థకు రాజ్యాంగ పరమైన రక్షణలేనిదే ఈ మార్గం సుగమం కాదని గుర్తించిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 73వ రాజ్యాంగ సవరణకు నాంది పలికారు. 1990 సంవత్సరం ఏప్రిల్ 24వ చట్టం అమల్లోకి వచ్చింది.

### 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీ రాజ్ వ్యవస్థలో వచ్చిన ప్రధాన మార్పులు

1. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మూడు స్థాయిలలో పంచాయితీ రాజ్ వ్యవస్థను ఏర్పరచాలి.
2. గ్రామ పంచాయితీలలో గ్రామ సభలను ఏర్పాటు చేయాలి.
3. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు తప్పని సరిగా జరపాలి.
4. గ్రామ పంచాయితీ నుండి,జిల్లా పరిషత్ వరకు అన్ని స్థాయిలలోను మూడవ వంతు స్థానాలను మహిళలకు కేటాయించాలి.
5. రాష్ట్ర స్థాయిలో చట్టపరంగా రాష్ట్ర ఆర్థిక కమీషన్ ఏర్పాటు చేయాలి.
6. రాష్ట్ర స్థాయిలో పంచాయితీరాజ్ ఎన్నికల కమీషనర్ కార్యాలయం నియమించాలి.
7. భారత రాజ్యాంగం ఆర్టికల్ 334లో నిర్దేశించిన విధంగా జనాభా పాతిపదికన షెడ్యూల్డ్ కులాల, తెగల వారికి అన్ని స్థాయిలలో రిజర్వేషన్ కల్పించాలి. ఇందులో కూడా మూడవ వంతు మహిళలు ఉండాలి.
8. అన్ని స్థాయిలలో సభ్యుల ఎన్నిక ప్రత్యక్షంగా జరగాలి. మండల, జిల్లా పరిషత్ అధ్యక్ష ఎన్నికలు మాత్రం పరోక్షంగా జరగాలి.
9. పంచాయితీ రాజ్ సంస్థలకు రాజ్యాంగంలోని 11వ షెడ్యూలు ప్రకారం 29 రకాల కార్యక్రమాలను కేటాయించవచ్చునని సూచించింది.

సమాజంలో మహిళలు, అధికంగా వెనుకబడి ఉండటానికి కారణం వారిలో నెలకొని ఉన్న అవిద్యయే ప్రధానం. విద్యావతియైన స్త్రీ ఇంట, బైట కూడా గౌరవింపబడుతుంది. అవిద్యకు తోడుగా పేదరికం స్త్రీలను మరింత వెనకబడేటట్టు చేస్తుంది. కనుక సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మహిళలకు ఆర్థిక, విద్యారంగాలలో స్వయం సమృద్ధి చెందేటట్లు చూడాలి.

### 11వ అనుసూచికలోని అంశాలు

1. వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ
2. భూమి అభివృద్ధి, భూ సంస్కరణలు అమలు, భూముల ఏకీకరణ, భూసార రక్షణ.
3. చిన్న తరహా నీటి పారుదల, నీటి నిర్వహణ, నీటి వాలు అభివృద్ధి
4. పశు సంవర్ధన, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ
5. మత్స్య పరిశ్రమ
6. సామాజిక అడవులు, చేలల్లో చెట్లు పెంచుట
7. చిల్లర అటవీ ఉత్పత్తులు
8. లఘు పరిశ్రమ, ఆహార పదార్థాలను శుభ్రపరచటం
9. ఖాదీ, గ్రామ, కుటీర పరిశ్రమలు
10. గ్రామీణ గృహ నిర్మాణం
11. మంచినీరు
12. ఇంధనం, పశుగ్రాసం
13. రోడ్లు, కల్వర్టులు, వంతెనలు, ఫెర్రీలు, జలమార్గాలు, ఇతర రాకపోకల సాధనాలు
14. గ్రామీణ విద్యుదీకరణ, విద్యుచ్ఛక్తి పంపకం
15. సాంప్రదాయేతర విద్యుచ్ఛక్తి వనరులు
16. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు
17. విద్య-ప్రాథమిక, సెకండరీ పాఠశాలలు
18. సాంకేతిక శిక్షణ, వృత్తి విద్య
19. వయోజన, అనియత విద్య
20. గ్రంథాలయాలు
21. సాంస్కృతిక కార్యక్రమాలు
22. మార్కెట్లు, సంతలు
23. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, ఆసుపత్రుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, చికిత్సాలయాలు
24. కుటుంబ సంక్షేమం
25. స్త్రీ, శిశు అభివృద్ధి

స్త్రీలలో నిరక్షరాస్యత, సమాజంలో పురుషాధిక్యత ఉన్న నేటి పరిస్థితుల్లో, అట్టడుగున ఉన్న పాలనా స్థాయిలో విషయాలను చర్చించి నిర్ణయాలను తీసుకునే ప్రక్రియలో స్త్రీలు ప్రధానమైన పాత్ర వహించడానికి వారు మొదట్లో ఆందోళన పడవచ్చు. అనుభవంతో వారు ఎంతపనైనా చేయగలరనటంలో సందేహం లేదు. అ భయందోళనలన్నీ రంగ ప్రవేశం అయ్యే వరకే గాని వారు వాస్తవంగా కార్యక్రమాలను నిర్వహించడానికి ఉపక్రమించగానే వారిని వారిలో నిద్రాణంగా ఉన్న శక్తి మేల్కొనేటట్లు చేస్తుంది. ఈ ప్రపంచంలో ఏదీ బ్రహ్మ విద్య కాదు. సాధనపై అన్నీ సాధించవచ్చనటంలో సందేహం లేదు.

26. సాంఘిక సంక్షేమం, వికలాంగుల, బుద్ధి మాంద్యం కల వారి సంక్షేమం
27. బలహీన వర్గాల, ప్రధానంగా అనుసూచిత వర్ణాల, అనుసూచిత జాతుల సంక్షేమం
28. ప్రజా పంపిణీ వ్యవస్థ
29. సామాజిక సంపత్తుల నిర్వహణ

### పంచాయితీరాజ్ సంస్థ – స్త్రీలు

రాజ్యాంగ చట్టపు 15వ ఆర్టికల్‌లోని 3వ ఖండం స్త్రీ, శిశు సంక్షేమం కొరకు ప్రత్యేక నిర్దేశాలను రూపొందించడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది. ఈ నిర్దేశం ప్రకారం స్థానిక సంస్థలలో స్త్రీలకు స్థానాలను కేటాయించారు ప్రభుత్వం, రాజకీయ పక్షాలు మహిళల సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారానికి ప్రోత్సాహాన్ని ఇవ్వడం జరుగుతోంది. 1983వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా కర్ణాటక రాష్ట్రంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను స్థానిక సంస్థలలో స్త్రీలకు వరుసగా 25 శాతం, 9 శాతం స్థానాలను కేటాయించారు. రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాల్లో ఈ ప్రక్రియ మహిళల సమాజాభివృద్ధికి శ్రీకారం చుట్టిందనవచ్చు.

మన దేశంలో మహిళల తమకు తాముగా ముందుకు వచ్చి ఉద్యమాల్లో పాల్గొనేది నేటికీ తక్కువే అనాలి. అయితే స్వాతంత్ర్య సమర రంగంలో ఆనాటి పరిస్థితులకు ప్రభావితులై కొందరు స్త్రీలు రాజకీయ రంగంలో అడుగుపెట్టి పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. దేశంలోని ఆనాటి స్త్రీ జనాభాతో పోల్చితే ఆ విధంగా రాజకీయ ఉద్యమాల్లో పాల్గొన్న స్త్రీల సంఖ్య చాలా తక్కువే. అందులోనూ ఉద్యమాల్లో పాల్గొన్న వారు విద్యావంతులైన మధ్యతరగతి ఉన్నత తరగతులకు చెందిన స్త్రీలు మాత్రమే, విద్యావంతులు కాని మధ్య, ఉన్నత తరగతులకు చెందిన స్త్రీలు, నిరక్షరాస్యులైన పేద స్త్రీలు మరియు గ్రామీణ ప్రాంతాల్లోను పట్టణ ప్రాంతాల్లోను ఉంటున్న కడు పేదలకు రాజకీయాలతోగాని, ఉద్యమాలతో గాని ప్రమేయం లేదు. స్త్రీలలో అక్షరాస్యత, ఉన్నత విద్య నానాటికి పెరుగుతున్నప్పటికి అట్టి వారి సంఖ్య మొత్తం జనాభాలో అతి తక్కువ శాతంలోనే ఉందని చెప్పాలి.

దేశ జనాభాలో అత్యధిక భాగం నివసించే గ్రామ ప్రాంతాల అభివృద్ధికి పంచాయితీ రాజ్య వ్యవస్థకు రాజ్యాంగ పరమైన రక్షణలేనిదే ఈ మార్గం సుగమం కాదని గుర్తించిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 73వ రాజ్యాంగ సవరణకు నాంది పలికారు. 1990 సంవత్సరం ఏప్రిల్ 24వ చట్టం అమల్లోకి వచ్చింది.

సమాజంలో మహిళలు, అధికంగా వెనుకబడి ఉండటానికి కారణం వారిలో నెలకొని ఉన్న అవిద్యయే ప్రధానం. విద్యావతియైన స్త్రీ ఇంట, బైట కూడా గౌరవింపబడుతుంది. అవిద్యకు తోడుగా పేదరికం స్త్రీలను మరింత వెనకబడేటట్లు చేస్తుంది. కనుక సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మహిళలకు ఆర్థిక, విద్యారంగాలలో స్వయం సమృద్ధి చెందేటట్లు చూడాలి.

ప్రజాప్రాతినిథ్య సంస్థలలో స్త్రీలకు అధిక సంఖ్యలో స్థానాలను ప్రత్యేకించినప్పటికీ వారు విరివిగా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటారనటానికి అవకాశం లేదు. సంఖ్యాపరమైన పెరుగుదల, నాణ్యతా పెరుగుదలకు తోడ్పడే అవకాశం, స్త్రీలు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి సమాజ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ప్రస్తుత పరిస్థితుల్లో అంతగా కన్పించకపోయినా రానున్న రోజులకు ఆశాజనకమైన బాటలను చేయగలదని చెప్పవచ్చు. ఈ చర్య సమాజాభివృద్ధి కార్యక్రమాల్లో మైలురాయి వంటిది.

పంచాయితీ రాజ్ సంస్థలలో స్త్రీలకు స్థానాలను ప్రత్యేకించినందున, రాజకీయ రంగంలో స్త్రీల స్థితి మెరుగుపడుతుందని, దాని ప్రభావం ఇతర రంగాలపై కూడా ఉంటుందని మహిళా సంఘాలు ఆనందించాయి. స్త్రీలు తాము చేపట్టవలసిన కొత్త బాధ్యతల యెడల సందేహాలను వెలుబుచ్చడం, వెనుకంజ వేయడం సహజమే.

రాజ్యాంగ 73వ సవరణ చట్ట ఫలితంగా దేశంలోని రాష్ట్రాలలో చేసిన కొత్త పంచాయితీ రాజ్య చట్టాల ప్రకారం పంచాయితీ రాజ్య సంస్థలలో కనీసం 7.95 లక్షల స్త్రీలు పనిచేసే అవకాశం వచ్చింది. ఈ సంస్థలకు జరిగే ఎన్నికల్లో 15-20 లక్షల మంది స్త్రీలు పోటీ చేస్తున్నారు.

స్త్రీలలో నిరక్షరాస్యత, సమాజంలో పురుషాధిక్యత ఉన్న నేటి పరిస్థితుల్లో, అట్టడుగున ఉన్న పాలనా స్థాయిలో విషయాలను చర్చించి నిర్ణయాలను తీసుకునే ప్రక్రియలో స్త్రీలు ప్రధానమైన పాత్ర వహించడానికి వారు మొదట్లో ఆందోళన పడవచ్చు. అనుభవంతో వారు ఎంతపనైనా చేయగలరనటంలో సందేహం లేదు. అ భయందోళనలన్నీ రంగ ప్రవేశం అయ్యే వరకే గాని వారు వాస్తవంగా కార్యక్రమాలను నిర్వహించడానికి ఉపక్రమించగానే వారిని వారిలో నిద్రాణంగా ఉన్న శక్తి మేల్కొనేటట్లు చేస్తుంది. ఈ ప్రపంచంలో ఏదీ బ్రహ్మ విద్య కాదు. సాధనపై అన్నీ సాధించవచ్చనటంలో సందేహం లేదు.

రాజ్యాంగ 73వ సవరణ చట్ట ఫలితంగా దేశంలోని రాష్ట్రాలలో చేసిన కొత్త పంచాయితీ రాజ్య చట్టాల ప్రకారం పంచాయితీ రాజ్య సంస్థలలో కనీసం 7.95 లక్షల స్త్రీలు పనిచేసే అవకాశం వచ్చింది. ఈ సంస్థలకు జరిగే ఎన్నికల్లో 15–20 లక్షల మంది స్త్రీలు పోటీ చేస్తున్నారు. పంచాయితీ రాజ్య మూడంచెల సంస్థలలో మూడవ వంతు అధ్యక్ష స్థానాల్లో, అంటే సుమారు 76,200 మంది స్త్రీలు ఉంటారు. ఆయా గ్రామాల జనాభాను

**మూడవ వంతు స్థానాలలో స్త్రీలు స్థానిక ప్రభుత్వ ప్రభుత్వ బాధ్యతలను స్వీకరించినప్పుడు ఇది కొత్త వ్యవస్థకు దారితీసింది. ఈ విధంగా ఏర్పడే నవ సమాజంలో పురుషాధిక్యత స్థానంలో స్త్రీ పురుష సమానత్వం, సాంఘిక, రాజకీయ వర్గాల ఆలోచనా రీతుల్లోను, పద్ధతుల్లోను నెమ్మదిగా మార్పు కన్పిస్తుంది.**

బట్టి ప్రతి గ్రామ పంచాయితీలోను 5-14 మంది స్త్రీలు సభ్యులుగా ఉన్నారు. ఇంతకు పూర్వం కేవలం ఇద్దరో ముగ్గురో స్త్రీ సభ్యులు గ్రామ పంచాయితీలో ఉండేవారు.

మూడవ వంతు స్థానాలలో స్త్రీలు స్థానిక ప్రభుత్వ ప్రభుత్వ బాధ్యతలను స్వీకరించినపుడు ఇది కొత్త వ్యవస్థకు దారితీసింది. ఈ విధంగా ఏర్పడే నవ సమాజంలో పురుషాధిక్యత స్థానంలో స్త్రీ పురుష సమానత్వం, సాంఘిక, రాజకీయ వర్గాల ఆలోచనా రీతుల్లోను, పద్ధతుల్లోను నెమ్మదిగా మార్పు కన్పిస్తుంది. తద్వారా స్త్రీలు సమాజంలో నెలకొన్న పురుషాధిక్య భావానికి బదులుగా సమానత్వాన్ని తీసుకురాగలుగుతారు. కనుక వారిలో మానసిక పరిణామాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

### గ్రామాభివృద్ధికి పంచాయితీలు చేపట్టవలసిన విషయాలు

గ్రామాభివృద్ధికి కేంద్ర బిందువు పంచాయితీ. తమను ఎన్నుకున్న ప్రజల అవసరాలను తీర్చవలసిన బాధ్యత పంచాయితీ సభ్యులపై ఉంది. అసలు అభివృద్ధి అంటే ఏమిటి? ఇళ్ళు, రోడ్లు, విద్యుత్ సరఫరా మొదలయిన సౌకర్యాలు గ్రామాలకు కల్పించడమేనా అభివృద్ధి అంటే? గ్రామ ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ వున్నా, అక్షర జ్ఞానం లేకుండా నిరక్షరాస్యులై వున్నా, గ్రామంలోని పిల్లలకు పోషకాహార లోపం, అతిసార వ్యాధి వంటి వాటికి గురి అవుతున్నా, ప్రసవ సమయంలో తల్లులు మరణిస్తూనే ఉన్నా, మొదటి పుట్టిన రోజు చూడకుండానే శిశువులు కన్నుమూస్తూ వున్నా, పిల్లలు ప్రాణాంతక వ్యాధులకు గురి అయి బాధపడుతున్నా ఊరిలో రోడ్లు, భవనాలు, విద్యుచ్ఛక్తి వంటి వసతులు ఉన్నాయి. కాబట్టి, ఆ గ్రామాన్ని అభివృద్ధి చెందిన, లేదా చెందుతున్న గ్రామం అనగలమా? బడి వయస్సు పిల్లలు బడికి పోకుండా వివిధ పనులు చేసుకుంటూ ఉంటే, బడిలో కూర్చునే పిల్లలు సగం మంది అనారోగ్యులు అయినప్పుడు, లేదా ఊరిలోనే పిల్లల్లో సగం మంది బడిలో చేరనప్పుడు కూడా ఆ గ్రామాన్ని అభివృద్ధి చెందిన గ్రామం అని చెప్పగలమా? మన గ్రామంలోని పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా లేకపోతే లేదా చదవటం, వ్రాయటం, లెక్కలు చేయటం, శాస్త్రీయ జ్ఞానాన్ని పొందడానికి మనం అవకాశం కల్పించచపోతే, దేశంలోని, ప్రపంచంలోని ఇతర పిల్లలతో వారు సమంగా ఎదగగలరా? గ్రామంలోని ప్రజలు మూఢ నమ్మకాలతో ఉంటూ, ఆడపిల్లలకు చదువు అవసరం లేదు అనే అభిప్రాయంతో ఉంటే, మారుతున్న, అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడకుండా ఉంటే, ఆ గ్రామాన్ని అభివృద్ధి చెందిన గ్రామం అనగలమా? కాబట్టి అభివృద్ధి చెందిన గ్రామాలుగా మన గ్రామాల్ని చూసుకోవాలంటే గ్రామీణ ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపించాలి.

**గ్రామాభివృద్ధికి కేంద్ర బిందువు పంచాయితీ. తమను ఎన్నుకున్న ప్రజల అవసరాలను తీర్చవలసిన బాధ్యత పంచాయితీ సభ్యులపై ఉంది. అసలు అభివృద్ధి అంటే ఏమిటి? ఇళ్ళు, రోడ్లు, విద్యుత్ సరఫరా మొదలయిన సౌకర్యాలు గ్రామాలకు కల్పించడమేనా అభివృద్ధి అంటే?**

ఆరోగ్యం, పోషణ, త్రాగునీరు, పరిసర శుభ్రత, విద్య, పని కల్పించడం, స్త్రీ జాగృతి, వీటితో పాటు గ్రామాలలో ఆధునాతన ప్రపంచ ప్రభావంలోని యువతీ యువకులు జీవించే సదుపాయాలు అవసరం. విద్య, వైద్యం, శానిటేషన్, మరుగుదొడ్లు, పార్కులు, కమ్యూనిటీహాల్స్, లైబ్రరీలు, పిల్లల ఆటస్థలాలు, మార్కెట్ వగైరా చిన్న గ్రామాలకు చిన్నవి, పెద్ద గ్రామాలకు పెద్దవిగా అభివృద్ధి చేయాలి. పై సదుపాయాలతో పాటు ప్రజలు ప్రత్యేకంగా యువతీ యువకులు జీవించేందుకు దోహదపడే విధంగా, క్రమంగా సామాజిక సమానత్వం సాధించబడాలి.

అనేక గ్రామాలలో అంటరాని తనం సమసిపోయినప్పటికీ ఇంకా కొన్ని చోట్ల, కొన్ని విషయాలలో ఈ విభజన సమసిపోయే విధంగా శ్రద్ధ తీసుకోవాలి. గ్రామాలలో నివసించే ప్రజలు, ప్రత్యేకంగా యువతీ, యువకులు ఏదో కొన్ని ప్రత్యేక అంశాలలో తప్ప నిత్య జీవితంలో పట్టణాల వైపు ఎదురు చూసే పరిస్థితి లేకుండా సదుపాయాలు కలుగజేయాలి.

ఇలా గ్రామీణాభివృద్ధి అనగా ఆర్థికంగా, సామాజికంగా మానవ జీవన సరళికి అవసరమైన సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి. అప్పుడే భారతదేశంలో గ్రామాల సమున్నతి సాధ్యం. ★



# ఉపాధి హామీ మా బ్రతుకులకు హామీ

*ఎస్తేరమ్మ, మహాలక్ష్మీ ఇంకా ఆ కాలనీలోని ఆడవాళ్ళందరూ రూ. 40/- రూపాయల కోసం 4 మైళ్ళ దూరంలో ఉన్న పొగాకు కంపెనీకి పొద్దున్నే నాలుగు మెతుకులు నోట్లో కుక్కి టిఫిన్ తీసుకొని పరుగులు పెట్టేవారు.*

*రఫేలు, సుబ్బారావు ఇంకా ఆ ఊళ్ళో కూలీకి వెళ్ళే మగాళ్ళంతా ఏ బేల్దారి పనికో, లారీకో వెళ్ళే వారు అదీ లేకుంటే ఖాళీగా ఇంటిపట్టునే అరుగుల మీద పులి-మేక ఆటకు కూర్చునేవారు.*

ఇవన్నీ గతం తాలూకు జ్ఞాపకాలు. . . .

భారంగా పస్తులున్న రోజులు పోయాయి. . . .

ఏదో అద్భుతం జరిగినట్లుగా, వారి జీవితాలలో వారికే తెలియని మార్పులు వచ్చాన్నా, పని. . . . పని. . . .పని.

అమ్మ చెవి మెలి తిప్పి, నోట్లో అన్నం ముద్ద పెట్టినంత తీరుగా పని, డబ్బు.

ఈ వేసవి అంతా ఏపని లేకుండా ఖాళీగా ఉండాలా అనే బెంగ లేకుండా ఉపాధి హామీ పల్లె గుండెల తలుపు తట్టింది. అడిగిన వారికి, అడగని వారికి పని కల్పిస్తుంది. తమ ఊరిని, ఊరి పరిసరాలను ఊహించనంతగా ఉపాధి హామీ అభివృద్ధి చేస్తోంది. అదే ఉపాధి హామీ పథకం గొప్పతనం.

ప్రకాశం జిల్లా జె. పంగులూరు మండలంలోని అరికట్లవారిపాలెంలోని ప్రజానీకానికి అన్ని గ్రామాల ప్రజలలాగానే వారి జీవితమూ జరుగుతోంది. ఉపాధి హామీ పథకం వచ్చిన తరువాత ఆ గ్రామంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, గ్రామ సభలు నిర్వహించి కళారూపాల ద్వారా పథకం యొక్క పని తీరును, ఇతర పలు అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. మొదట్లో అన్ని పథకాలలాగానే ఈ పథకం కూడా తమకు ఒరగబెట్టేది ఏమి లేదని వారు పెదవి విరిచారు. క్షేత్ర స్థాయి సిబ్బంది ఆ గ్రామ సర్పంచ్, కార్యదర్శి తదితర గ్రామస్థులతోటి గ్రామంలో ఏ పనుల చేపట్టారో, వాటికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి వాటి వివరాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థకు అనుమతి కొరకు పంపించారు. రూ. 9,50,000/- నిధులతో ఆ గ్రామంలో ఉపాధి హామీకి అంకురార్పణ జరిగింది. పది మందితో ప్రారంభమైన ఉపాధి హామీ పథకం క్రమేణా ఊరి మొత్తాన్ని కదిలించింది. చినుకు చినుకు కలిసి ప్రవాహంగా మారినట్టు, ఆనోటా, ఈనోటా, ఉపాధి హామీ పథకం యొక్క ఉపయోగం ఊరందరికి తెలిసి

> దళారులు, మధ్యవర్తుల బెడద లేకుండా వారి కూలీ వారి పోస్టాఫీస్ ఖాతాలో జమ అవుతుంది. కుటుంబ అవసరాలు ఎప్పటికప్పుడు ఎవరిదగ్గర అప్పులు తీసుకోకుండా ఉపాధి హామీ ద్వారా వచ్చిన డబ్బుతో తమ కుటుంబ అవసరాలు గడుపుకుంటున్నారు. ఉన్న ఊళ్లోనే పని దొరకడంతో హాయిగా పనిచేసుకుంటున్నారు.





ఈ వేసవి అంతా ఏపని లేకుండా ఖాళీగా ఉండాలా అనే బెంగ లేకుండా ఉపాధి హామీ పల్లె గుండెల తలుపు తట్టింది. అడిగిన వారికి, అడగని వారికి పని కల్పిస్తుంది. తమ ఊరిని, ఊరి పరిసరాలను ఊహించనంతగా ఉపాధి హామీ అభివృద్ధి చేస్తోంది. అదే ఉపాధి హామీ పథకం గొప్పతనం.

వచ్చింది. కుల, మత విచక్షణ లేకుండా, కూలీ, రైతు భేదం లేకుండా దాదాపు 350 కూలీలు తమ పేర్లను నమోదు చేసుకొని జాబ్‌కార్డులు తీసుకొని పనిలో దిగారు. దళారులు, మధ్యవర్తుల బెడద లేకుండా వారి కూలీ వారి పోస్టాఫీస్ ఖాతాలో జమ అవుతుంది. కుటుంబ అవసరాలు ఎప్పటికప్పుడు ఎవరిదగ్గర అప్పులు తీసుకోకుండా ఉపాధి హామీ ద్వారా వచ్చిన డబ్బుతో తమ కుటుంబ అవసరాలు గడుపుకుంటున్నారు. ఉన్న ఊళ్లోనే పని దొరకడంతో హాయిగా పనిచేసుకుంటున్నారు.

"ఊరిలోనే పని దొరకడం నిజంగా మా అదృష్టం, మైళ్ళ దూరం నడిచి వెళ్ళి గొడ్డు చాకిరి చేసే&త రూ. 40/- కంటే ఎక్కువ రావు. ఈ పథకం మూలంగా మా కుటుంబంతా పస్తులు లేకుండా నాలుగు మెతుకులు తింటున్నారు." ఉన్నం నిర్మల

"అప్పులు తీర్చుకుంటున్నాము, ఒంగోలులో మా అబ్బాయి చదువుకునేందుకు నాలుగు డబ్బులు పంపుతున్నాము. ఈ పథకం మాకు నిజంగా ఒక వరం." ఆసోది సామ్రాజ్యం

ఏదో అద్భుతం జరిగినట్లుగా, వారి జీవితాలలో వారికే తెలియని మార్పులు

వద్దన్నా, పని. . . . పని. . . .పని.

అమ్మ చెవి మెలి తిప్పి, నోట్లో అన్నం ముద్ద పెట్టినంత తీరుగా పని, డబ్బు.

"ఈ పథకం వలన మా ఊరి మంచి నీటి చెరువులు బాగుపడ్డాయి. గతంలో మా ఊరంతా మంచినీటికి కటకటలాడేవారు. పశువులకు, మనుష్యులకు ఉపయోగపడే ఈ చెరువు ఉపాధి హామీ ద్వారా బాగు అయ్యింది. గతంలో వర్షం వచ్చినప్పుడు చెరువు నిండడానికి 40 రోజులు పట్టేది కాని ఇప్పుడు కేవలం వారం రోజులలోనే నిండే అవకాశముంది." ఉన్నం షద్రక్

ఈ గ్రామంలో పనులు ఎలా జరుగుతున్నాయో, పరిశీలించడానికి కేంద్రం నుండి ఉపాధి హామీ పథకం పరిశీలకునిగా వచ్చిన పాపారాయుడుకి, జిల్లా నీటి యాజమాన్య సంస్థకు చెందిన, విజయకుమార్‌కి అరికట్ల వారి పాలెం ఉపాధి హామీ కూలీలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూలీలు వారితో మాట్లాడుతూ గతంలో ఎన్నో పథకాలు వచ్చినా, ఎటువంటి పథకం తమ బ్రతుకుల్ని బాగు చేయలేదని, ఈ పథకం తమ జీవితాలలో క్రొత్త వెలుగులు నింపుతున్నదని, తమలాంటి పేదవారికి ఈ ఉపాధి హామీ పథకం కడుపు నింపుతున్నదని, ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

– జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ప్రకాశం జిల్లా



# గ్రామీణాభివృద్ధికి దోహదపడే శిక్షణా సంస్థ

# 'అపార్డ్'

*ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలలో పనిచేసే అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తమ పని సామర్థ్యాన్ని పెంపొందించుకొనేదుకు అవసరమైన శిక్షణను "ఎ.మాధవ రెడ్డి-ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్" (అపార్డ్) ఇస్తుంది. 1954లో కేంద్ర 'కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అండ్ కో-ఆపరేషన్' శాఖ ఆధ్వర్యంలో 'డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ ట్రైనింగ్ సెంటర్' పేరిట ఈ సంస్థ ప్రారంభమైంది. 2002లో దాన్ని "ఎ.మాధవరెడ్డి-ఆం.ప్ర. అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (AMR-APARD) గా పేరు మార్చి, రాష్ట్ర ప్రభుత్వం అనేక బాధ్యతలను అప్పగించింది.*

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు అనుబంధంగా పని చేస్తున్నవారికి శిక్షణనివ్వడం, ఆ శాఖ పురోగతికి మార్గాలను అన్వేషించడం, ఆ శాఖల పనితీరును గమనిస్తూ, వాటి కార్యకలాపాలను మదింపు చేయడం 'అపార్డ్' స్థాపన ప్రధానోద్దేశం. తద్వారా ప్రజలను స్థానిక స్వపరిపాలనలో పాలుపంచుకొనేలా చేసి, గ్రామీణాభివృద్ధికి దోహద కారులుగా మార్చడం 'అపార్డ్' అంతిమలక్ష్యం.

గ్రామీణాభివృద్ధిలో అతిముఖ్యమైన పాత్రవహించే మహిళా, శిశు సంక్షేమం, ఆరోగ్యశాఖ, రెవెన్యూశాఖ, గిరిజన సంక్షేమ శాఖల వంటి ఇతర శాఖలకు అవసరమైన శిక్షణా కార్యకలాపాలను 'అపార్డ్' నిర్వహిస్తుంది.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధికి పాటుపడే వ్యక్తులు, అధికారులకు ఆధునిక పద్ధతుల్లో శిక్షణనిచ్చి నిపుణులుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా 'అపార్డ్' పని చేస్తుంది.

'అపార్డ్' కేంద్రాలు: వివిధశాఖలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ఈ కింద పేర్కొన్న కేంద్రాలలో 'అపార్డ్' నిర్వహిస్తుంది.

- సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (CNRM)
- సెంటర్ ఫర్ డీసెంట్రలైజ్డ్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (CDPA)
- సెంటర్ ఫర్ విమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ (CWCD)
- సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డిజాస్టర్ (CMED)
- సెంటర్ ఫర్ ఐ.టి. అండ్ ఇ-గవర్నెన్స్ (I.T. & E-Governance)
- ల్యాండ్ సెల్

- సెంటర్ ఫర్ రీసర్చ్ అండ్ డాక్యుమెంటేషన్ (CRD)
- సెంటర్ ఫర్ సోషల్ ఎంపవర్‌మెంట్ అండ్ ఈక్విటి (CSE&E)
- సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్ (CDS)

వివిధ శాఖల్లో వివిధ రంగాల్లో ఆరితేరిన నిపుణులు, పరిశోధకుల ఆధ్వర్యంలో పేర్కొన్న సంస్థ పనిచేస్తున్నాయి.

**శిక్షణా కేంద్రాల కార్యకలాపాలు**

**సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (CNRM)**

ఈ సంస్థ ప్రకృతి వనరుల యాజమాన్య పద్ధతులు, గ్రామీణ ఉపాధి పథకాలపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

1. గ్రామీణాభివృద్ధికి పాటుపడేవారి శక్తి సామర్థ్యాల పెంపునకు కావలసిన శిక్షణనిస్తుంది.
2. పంచాయతీరాజ్ సంస్థల్లో పని చేసేవారికి అవసరమైన సలహాలు, సూచనలను ఇస్తుంది.
3. వాటర్‌షెడ్, గ్రామీణ ఉపాధి పథకాలు, బయోఫ్యూయల్ వినియోగం, గ్రామీణ వనరుల యాజమాన్యంపై అవగాహన కల్గిస్తుంది.
4. ఆదర్శ యాజమాన్య పద్ధతులను అవలంబించే సంస్థలను గుర్తించి వాటి కార్యకలాపాలను వివిధ రూపాల్లో రికార్డు చేస్తుంది.
5. సోషల్ ఆడిట్, సమాచార హక్కుపై శిక్షణనిస్తుంది.
6. వాటర్‌షెడ్ తీరుతెన్నులను మదింపు చేస్తుంది.
7. గ్రామీణాభివృద్ధికి కావాల్సిన శిక్షణావసరాలపై పాఠ్యాంశాలను రూపొందిస్తుంది.
8. జాతీయ సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థకు అనుబంధంగా పనిచేస్తుంది.
9. లాండ్‌సెల్ ద్వారా శిక్షణ పొందే రెవెన్యూ ఉద్యోగులకు గ్రామీణాభివృద్ధి అంశాలపై అవగాహన కలుగజేస్తుంది.
10. గ్రామీణాభివృద్ధి కోసం ఇతర సంస్థలు ఇచ్చే శిక్షణల వివరాలను సేకరిస్తుంది.
11. బయో-ఫ్యూయల్స్ వినియోగం, వాటి ఇంధన సురక్షణ పద్ధతులపై శిక్షణనిస్తుంది.

**సెంటర్ ఫర్ డీసెంట్రలైజ్డ్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (CDPA)**

పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవసరమైన శిక్షణా తరగతులను CDPA నిర్వహిస్తుంది. ఈ సంస్థ 1998లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ సంస్థ కార్యకలాపాల్లో ప్రధానమైనవి- ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రాతినిధ్య చట్టం 1994లో పేర్కొన్న సంస్థాగత సమస్యలు, పంచాయతీ రాజ్ సంస్థలలో వనరుల సమీకరణ, పెట్టుబడుల యాజమాన్యం, వికేంద్రీకరణ ప్రణాళిక, ఎస్.సి., ఎస్.టి., మరియు మహిళలకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ, పంచాయతీరాజ్ సంస్థల్లో సుపరిపాలన మొదలైనవి.

శిక్షణాకార్యకలాపాలు: పంచాయతీరాజ్ సంస్థల్లో పనిచేసే

- ప్రజాప్రతినిధులు, అధికారుల శిక్షణావసరాలను గుర్తించడం.
- పంచాయతీరాజ్ అన్ని స్థాయిల వారి శిక్షణకు పాఠ్యాంశాలను తయారు చేయడం.
- క్షేత్ర స్థాయి శిక్షణకు వీడియో ఫిల్మ్‌లు, స్లైడ్స్‌ను రూపొందించడం
- ఆదర్శ సంస్థలను పంచాయతీరాజ్ ప్రతినిధులకు చూపించడం
- ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల పని సామర్థ్యాన్ని పెంపొందించే వర్క్‌షాపులను నిర్వహించడం.

ఇవేకాకుండా, పరిశోధన, కన్సల్టెన్సీ సేవలను కూడా అందిస్తుంది. పంచాయతీరాజ్ సంస్థల్లో స్వపరిపాలనను పెంపొందించడానికి గల అవకాశాలను గుర్తిస్తుంది. పంచాయతీరాజ్ సంస్థల్లో ప్రజాభిప్రాయానికి తగిన ప్రాధాన్యత లభించేందుకు కృషిచేస్తుంది. పంచాయతీరాజ్ కార్యకలాపాలలో పాలుపంచుకునే వీలున్న శాఖలను సమన్వయ పరుస్తుంది. వికేంద్రీకరణ ప్రణాళికలను రూపొందించడానికి జిల్లా ప్రణాళికా సంఘాలకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. ఉపాధికల్పనా రంగంలో







సమర్థమైన యాజమాన్య పద్ధతులకు దోహదం చేసే అంశాలను గుర్తించడం ఈ కేంద్రం బాధ్యత.

**సెంటర్ ఫర్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ (CWCD)**

1998లో ఏర్పాటైన ఈ సంస్థ ప్రధానంగా-

- హెచ్.ఐ.వి./ఎయిడ్స్‌పై అవగాహన
- 'ఇందిరమ్మ' కార్యక్రమం
- ఆరోగ్యం, పౌష్టికాహారం
- మహిళా సాధికారికత
- బాలకార్మికులు
- స్వయం సహాయక సంఘాల యాజమాన్యం
- గిరిజన సంక్షేమ పథకాలు
- కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు
- విద్యాశాఖ కార్యక్రమాలు
- ప్రభుత్వ-స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం మొదలైన పథకాలపై పనిచేస్తుంది.

**సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డిజాస్టర్ (CMED)**

ఈ కేంద్రం 1994లో ఏర్పాటైంది. ఉపద్రవ నిర్వహణపై వివిధ శాఖల ఉద్యోగులకు శిక్షణను ఇస్తుంది. ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు ఉపద్రవ నివారణ వంటి అంశాలపై పరిశోధన, శిక్షణ, అధ్యయనం చేయడం, డేటాబేస్‌ను నిర్వహిస్తూ రాష్ట్ర పునరావాస, సహాయక శాఖతో కలిసి పనిచేస్తుంది. ఉపద్రవ ప్రమాద ప్రాంతాల్లో క్షేత్రస్థాయి అధికారులకు సన్నద్ధం, ప్రణాళిక, సంక్షోభనివారణ, పునరావాస, సహాయక చర్యలపై శిక్షణనిస్తుంది. ఉపద్రవాన్ని ఎదుర్కోవడం, ఉపద్రవాలపై అవగాహన కల్పించడానికి అవసరమైన శిక్షణనిస్తుంది. ఇవి కాక, వర్క్‌షాపులు, స్టడీ ప్రాజెక్టుల నిర్వహణ చేపడుతుంది.

**సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ డాక్యుమెంటేషన్ (CRD)**

2008లో ప్రారంభించిన ఈ కేంద్రం

- పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి రంగాలలో పరిశోధనా అవసరాలను గుర్తించడం
- దూర విద్యా విధానంలో శిక్షణ ఇవ్వడానికి అవసరమైన ఫిల్మ్ నిర్మించడం
- గ్రామీణాభివృద్ధి రంగంలో పరిశోధనలను, వ్యాసాలను ఈ రంగంలో పని చేస్తున్న వ్యక్తులకు అందుబాటులోనికి తీసుకురావడం
- లైబ్రరీ, డాక్యుమెంటేషన్ సెంటర్ నిర్వహణ చేస్తుంది

**ల్యాండ్ సెల్**

ఈ కేంద్రం 2005లో ఏర్పాటైంది. మండల రెవెన్యూ అధికారుల స్థాయినుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ స్థాయివరకు నిరంతర శిక్షణ ఇస్తుంది. అలాగే గ్రామస్థాయి సిబ్బందికి కూడా శిక్షణ తరగతులను నిర్వహిస్తుంది. రెవెన్యూ అధికారులకు నోడల్ ఏజెన్సీగా ఈ సంస్థ గుర్తింపు పొందింది.

రెవెన్యూ యంత్రాంగానికి అవసరమైన సంస్కరణలను ప్రతిపాదిస్తూ కొత్త జవసత్వాలు కలిగిస్తుంది.

- పని సామర్థ్యం, సత్వరసేవలను అందించడానికి అవసరమైన శిక్షణను ఇస్తుంది.
- భూముల పంపిణీలో పేదల అనుకూల వైఖరిని అధికారులకు కలుగజేస్తుంది.
- రెవెన్యూ పరిపాలనలో మార్పులకోసం సలహాలు, సూచనలను ఇస్తుంది.
- పేదలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వానికి సూచనలను ఇస్తుంది.
- గ్రామస్థాయి సిబ్బందికి భూముల నిర్వహణపై సరైన దృక్పథం కలుగజేయటానికి ల్యాండ్‌సెల్ కృషిచేస్తుంది.

**సెంటర్ ఫర్ ఐ.టి. అండ్ గవర్నెన్స్ (CIT&E-Govrn.)**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక సహాయంతో ఈ సంస్థ 2000వ సంవత్సరంలో ప్రారంభమైంది.

ప్రధాన కార్యకలాపాలు

- హార్డ్‌వేర్, ఇంట్రానెట్ వంటి మౌలిక సదుపాయాల కల్పన
- సంస్థలలో ఓపెన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ల అభివృద్ధి
- ప్రభుత్వ సిబ్బందికి, పంచాయతీరాజ్ సిబ్బందికీ, సాఫ్ట్‌వేర్‌ల వినియోగంపై శిక్షణ నివ్వడం

**'అపార్డ్' గురించి**

'అపార్డ్' అకాడమీలో 106 మంది ప్రతినిధులు ఉండటానికి మూడు హాస్టళ్లు ఉన్నాయి. నాలుగు AC లెక్చర్‌హాళ్లు, రెండు non-AC లెక్చర్‌హాళ్లు ఉన్నాయి. ఫ్యాకల్టీ మెంబర్లు, ఇతర సిబ్బంది నివసించేందుకు క్వార్టర్లు కూడా ఉన్నాయి. కొత్త ఆఫీసు 'గోల్డెన్ జూబ్లీబ్లాక్' లో ఉంది. అందులో అయిదు పెద్ద AC కాన్ఫరెన్స్‌హాళ్లు, ఆరు సిండికేట్‌రూమ్స్, ఆడిటోరియం, స్టడీరూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ ఉన్నాయి. నూతన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి 2008, జనవరి 26న ప్రారంభించారు. 144 మంది ప్రతినిధులకు వసతికల్పించే పెద్ద హాస్టల్ భవనం నిర్మాణంలో ఉంది.




### లైబ్రరీ

అకాడమీకి అనుబంధంగా ఉన్న లైబ్రరీలో 15వేల పుస్తకాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం నిర్మాణమైన ఈ లైబ్రరీలో పుస్తకాలను కంప్యూటరీకరిస్తున్నారు. దీన్ని ఇతర లైబ్రరీలతో అనుసంధానం చేస్తారు.

### వీడియోఫిల్మ్స్

దూర విద్యా విధానంలో శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించే వీడియోఫిల్మ్‌ను రూపొందిస్తోంది. అనేక శిక్షణాంశాలను, మాన్యువల్స్, హేండ్‌బుక్స్‌ను ప్రచురించి శిక్షణార్థులకు పంచిపెడుతోంది.

### ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్స్ (ETC)

పంచాయతీరాజ్ సంస్థలో పనిచేసే సిబ్బంది, ఎన్నికైన ప్రజాప్రతినిధుల శిక్షణ కోసం అయిదు ప్రాంతీయ ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఈ కేంద్రాలు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. అవి పొరుగునున్న జిల్లాలవారికి శిక్షణను నిర్వహిస్తాయి.

1. రాజేంద్రనగర్ ETC: రంగారెడ్డి, మెదక్, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్
2. సామర్లకోట ETC: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలు
3. బాపట్ల ETC: కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు
4. శ్రీకాళహస్తి ETC: చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం
5. హసన్ పర్తి ETC: వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్

ఈ కేంద్రాలన్నింటిలో ఆఫీసులు, క్లాస్‌రూమ్స్, హాస్టల్స్ వంటి సౌకర్యాలున్నాయి. ఈ కేంద్రాలను జిల్లా-సి.ఇ.వో స్థాయి ప్రిన్స్‌పాల్స్ నిర్వహిస్తారు.

ఈ కింది అంశాలు/రంగాలపై కూడా శిక్షణా కార్యక్రమాలను ఎక్స్‌టెన్షన్ సెంటర్లలో నిర్వహిస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శులకు, ఉపద్రవ, కరువు యాజమాన్య పద్ధతులు, పంచాయతీరాజ్ సంస్థలో అకౌంట్ల నిర్వహణ మొదలగు అంశాలపైన, విద్యార్థులకు, స్వయంపోషక సంఘాల సభ్యులకు ఎయిడ్స్‌పై అవగాహన, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, ఆరోగ్యం, పోషకాహారం తదితర అంశాలపై శిక్షణనిస్తారు. ★

## 2004 నుంచి 2008వరకు 'అపార్డ్' నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల వివరాలు

| సంవత్సరం | ప్రోగ్రామ్స్ సంఖ్య | శిక్షణా దినాలు | హాజరైన ప్రతినిధుల సంఖ్య |
|---|---|---|---|
| 2004-05 | 264 | 960 | 16618 |
| 2005-06 | 341 | 942 | 10868 |
| 2006-07 | 1395 | 2989 | 44907 |
| 2007-08 | 4933 | 13480 | 189743 |
| 2008-09 (ఆగస్టు వరకు) | 792 | 1812 | 28105 |



# బీడు భూముల్లో బంగారు పంటలు

## ఇందిరప్రభతో రైతు కూలీల బ్రతుకుల్లో వెలుగులు

*నాడు ఆ భూముల్లో పెద్ద పెద్ద బండరాళ్లు. . . అడవిని తలపించే చెట్లు. . . భూముల్లో పెరిగిన చెట్లనుకొట్టి తీసుకెళ్లి అమ్ముకోవడం అక్కడి రైతుల స్థితి. ఇందిరప్రభ పుణ్యమా అని ఆ భూములకు మోక్షం లభించింది. భూముల సేద్యానికి అనువుగా మారాయి. ఫలితంగా 125 ఎకరాల బీడు భూముల్లో పచ్చని పంటలు నేడు కళకళలాడుతున్నాయి.*

డోన్ పట్టణానికి 10 కి.మీ దూరంలో ఎర్రగుంట్ల గ్రామం వుంది. ఈ గ్రామంలో రైతులు వ్యవసాయ కూలీలే. ఇక కూలీల పరిస్థితి వివరించలేం.



సజ్జ పంటను చూసి నవ్వులు చిందిస్తున్న లక్ష్మిదేవి, అయ్యమ్మ



. . రోజు గడపడానికి కూలీలు వారి పొలాల్లో, పొలానికి ఆనుకున్న ముందు కొండగట్టుపై చెట్లు కొట్టుకొని, వాటిని అమ్ముకొని బ్రతకాల్సిందే లేదా సమీప గ్రామంలోని సున్నపు బట్టీలో కూలీకి వెళ్లాల్సిందే. ప్రభుత్వం వారికి 200 ఎకరాల భూమిని 30 ఏళ్ల క్రితం డి.కె. పట్టాగా ఇచ్చింది. పట్టా వచ్చిందన్న సంతోషంతో పొలానికి వెళ్లిన కూలీలకు నిరాశే ఎదురైంది. తమకు వచ్చిన భూమిలో ఎక్కడ కాలు పెడితే అక్కడ బండరాళ్లు వారిని వెక్కిరించాయి. భూమి సేద్యానికి పనికి రాదని అన్నారు. కొందరేమో తెగించి బండలు లేని చోట విత్తనాలేశారు. ఇలా ఒక తరం గడిచింది. పొలం యజమానులు వృద్ధులయ్యారు. పిల్లతరం కూడా చేతికి వచ్చింది. అయినా, పిల్లల బ్రతుకు కూడా కూలీలగానే కొనసాగుతోంది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు ఎర్రగుంట్ల గ్రామానికి వచ్చారు. ఇందిరప్రభ పథకం కింద భూములు అభివృద్ధి చేస్తామన్నారు. డి.కె. పట్టా భూములు కొంతమంది తీసుకొచ్చారు. మరికొందరేమో మళ్లీ ఇస్తామన్నారు. చివరి వరకు 44 మంది రైతులకు చెందిన 125 ఎకరాలు తీసుకునేసరికి అధికారులకు తల ప్రాణం తోకకు వచ్చింది. భూములను మూడు బ్లాకులుగా విభజించారు. ఉమ్మడి ప్రయోజనాల బృందాలను రూపొందించారు. మంజునాథ గ్రూపుకు సుగాలమ్మ, అయ్యమ్మలు నాయకులుగా ఎంపికయ్యారు. గణేష్ బృందానికి లక్ష్మిదేవి, సుబ్బమ్మలు, శ్రీరామ బృందానికి లక్ష్మణ్, వెంకటరమణమ్మలు నాయకులుగా ఎంపికయ్యారు.

**రాళ్లు, చెట్లు పోయాయి. నేలలు బాగుపడ్డాయి. రైతుల్లో సంతోషం కలిగింది. వర్షాలు కురవడంతో వేరుశెనగ, జొన్న, కొర్ర, సజ్జ, కంది పంటలు వేసుకున్నారు.**

తొలుత అధికారుల బృందం ప్రొక్లెయిన్ తీసుకొచ్చి మాజీ సర్పంచ్ సుగాలమ్మ పొలంలోని రాళ్లను తీయడం ప్రారంభించింది. పొలంలోని రాళ్లను తీస్తుంటే గ్రామమంతా చూసేందుకు తరలివచ్చింది. ఒక్కొక్కటిగా తీస్తూ ఇప్పటికి 125 ఎకరాలను పూర్తి చేసింది. ఈ క్రమంలో ప్రొక్లెయిన్‌లు రెండు మారాయి. భారీ ప్రొక్లెయన్ మాత్రమే రాళ్లను తొలిగించేందుకు నిలిచింది. పెకిలించిన బండలు పక్కకు జరిపేందుకు డోజర్‌లు తీసుకొచ్చారు. అది రాళ్లను పక్కకు జరిపింది. ఒక్కో బండ రాయి సైజు పది టన్నుల బరువు కూడా ఉంది. మనుషులు మోయగలిగే రాళ్లను ఉపాధి హామీ పథకం కింద కూలీలతో తొలగించుకున్నారు. పొలాల్లో గట్లు ఏర్పాటుచేసారు. దీని కోసం ఉపాధి హామీ పథకం కింద 5 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి. అలాగే రాళ్లు తొలగించుకొనేందుకు నాబార్డు ఆర్థిక సహాయంతో ఆర్.ఐ.డి.ఎఫ్ - 13 కింద 18 లక్షల రూపాయలు ఖర్చు చేసారు. రెండు కలిసి ఒక ఎకరాకు సుమారు 18 వేల రూపాయలు ఖర్చు అయ్యాయి. రాళ్లు, చెట్లు పోయాయి. నేలలు బాగుపడ్డాయి. రైతుల్లో సంతోషం కలిగింది. వర్షాలు కురవడంతో వేరుశెనగ, జొన్న, కొర్ర, సజ్జ, కంది పంటలు వేసుకున్నారు. వేరుశెనగ పంట దిగుబడి 50 శాతం మాత్రమే వచ్చింది. మిగిలిన పంటల దిగుబడి బాగా వస్తుందని ఆశతో వున్నారు. ఎర్రగుంట్ల గ్రామంలో త్రాగడానికి నీళ్లు లేవు. డోన్ నుండి పైపుల ద్వారా త్రాగేనీరు









వస్తుంది. పొలాలలో నీరు లేనందుకు జియాలజిస్టులు సర్వే చేశారు. 12 స్థలాలను ఎంపిక చేసారు. బోర్లలో నీరు పడితే తమ బ్రతుకులు మారుతాయని వారి ఆశ. బావుల్లో నీరు పడితే విద్యుత్ లైన్లు, మోటార్లు కూడ బిగించేందుకు అధికారులు సిద్దంగా వున్నారు. తొలకరి జల్లులు వచ్చేలోపే పొలాన్ని సాగుయోగ్యంగా మార్చడానికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ చేసిన ప్రయత్నం జిల్లాలో నాలుగు వేల ఎకరాల్లో పంటలు పండించింది. 7 కోట్ల రూపాయలతో 1500 మంది రైతులకు ఉపయోగంగా మారింది. డోన్ సహాయ ప్రాజెక్టు అధికారి రాజేంద్ర, డబ్ల్యుడిటి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు దగ్గర ఉండి తోడ్పాటు అందించిన తీరు ఇతరులకు మార్గదర్శకమైంది. భూములు బాగు పడి మంచి రోజులు వచ్చాయి. గుట్టలు మెట్టలుగా మారిన తీరు వారి మాటల్లోనే. . . .

**సుగాలమ్మ, మంజునాథ బృందం ఉమ్మడి ప్రయోజన బృందం లీడర్**

నాకు 3.5 ఎకరాల పొలం వుంది. రాళ్లు, చెట్లు వుండడంతో నేల సాగుకు యోగ్యంగా లేదు. 30 ఏళ్ల క్రితమే మాకు ప్రభుత్వం పొలం ఇచ్చింది. పొలాన్ని చూస్తూ చూస్తూనే ముసలివాళ్లమయ్యాం. నా కొడుకు వెంకటరమణతో కలిసి ఇపుడు నేలలో వున్న రాళ్లు, చెట్లు తొలగించుకున్నాం. 2 1/2 నెలల కాలం పట్టింది. నేల బాగయ్యింది. ఇప్పుడు పొలంలో కంది, కొర్ర పంటలు వేసుకున్నాం. పంటలు కూడ బాగా వచ్చాయి.

**లక్ష్మిదేవి, శ్రీరామ గ్రూపు లీడర్**

మా గ్రూపు సభ్యులకు తొలుత "నమ్మేకమే లేదు". పొలంలో వున్న రాళ్లు తొలగిస్తారట అంటూ గేలిచేసారు. అందుకే అధికారులు అడిగినపుడు పట్టాలు కూడ తీసుకొచ్చివ్వలేదు. సుగాలమ్మ పొలంలో రాళ్లు తొలగిన

పొలంలోని రాళ్లను తీస్తుంటే గ్రామమంతా చూసేందుకు తరలివచ్చింది. ఒక్కొక్కటిగా తీస్తూ ఇప్పటికి 125 ఎకరాలను పూర్తి చేసింది. ఈ క్రమంలో ప్రొక్లెయిన్‌లు రెండు మారాయి. భారీ ప్రొక్లెయన్ మాత్రమే రాళ్లను తొలిగించేందుకు నిలిచింది. పెకిలించిన బండలు పక్కకు జరిపేందుకు డోజర్‌లు తీసుకొచ్చారు. అది రాళ్లను పక్కకు జరిపింది. ఒక్కో బండ రాయి సైజు పది టన్నుల బరువు కూడా ఉంది. మనుషులు మోయగలిగే రాళ్లను ఉపాధి హామీ పథకం కింద కూలీలతో తొలగించుకున్నారు. పొలాల్లో గట్లు ఏర్పాటుచేసారు.





శ్రీమతి లక్ష్మీదేవి

నాకు 3.5 ఎకరాల పొలం వుంది. రాళ్లు, చెట్లు వుండడంతో నేల సాగుకు యోగ్యంగా లేదు. 30 ఏళ్ల క్రితమే మాకు ప్రభుత్వం పొలం ఇచ్చింది. పొలాన్ని చూస్తూ చూస్తూనే ముసలివాళ్లమయ్యాం. నా కొడుకు వెంకటరమణతో కలిసి ఇపుడు నేలలో వున్న రాళ్లు, చెట్లు తొలగించుకున్నాం. 2 1/2 నెలల కాలం పట్టింది. నేల బాగయ్యింది. ఇప్పుడు పొలంలో కంది, కొర్ర పంటలు వేసుకున్నాం. పంటలు కూడ బాగా వచ్చాయి.

తర్వాత ఇతరులలో నమ్మకం కలిగింది. పట్టాలు తీసుకొచ్చి ఇచ్చారు. ఇప్పుడు అందరి పొలాలు బాగయ్యాయి. పొలాల్లో పెరిగిన పంటను చూస్తే నేల పచ్చ చీర కట్టినట్టుంది. అడవి పందుల బెడద నుండి కాపాడుకొనేందుకు రొజుకొకరు రాత్రివేళల్లో కావలివుంటున్నాము. దిగుబడి బాగా వస్తే మా బ్రతుకులు మారతాయి.

మద్దిలేటి, లబ్దిదారుడు

మా భూముల్లో పంటలు పండవనుకున్నాము. నేలలో ఎక్కడ చూసిన బండరాళ్లే. అడుగు తీసి అడుగువేస్తే కొండరాళ్లే. అలాంటి భూమి ఇందిర ప్రభ పథకం కింద బాగయ్యింది. పొలంలో జొన్న పంటను వేశాను. పంట కాపునకు వచ్చింది.

గంథం వెంకటేశ్వర్లు, లబ్దిదారుడు

నేను పెద్దోళ్ల దగ్గర గాసగాడిగా వుండేవాడిని. పొలం బాగు చేస్తున్నారని వచ్చాను. పొలం బాగయ్యింది. నేలలో కొర్ర విత్తనాలు వేసుకున్నాము. పొలం పని జరిగే రోజుల్లో ఉపాధి హామీ పథకం కింద రాళ్లు ఏరివేయడంతో మాకు కూలీ కూడ దొరికింది. కడుపు కూడ నిండింది. పొలం కూడ బాగు పడింది. ఇందిర ప్రభ పుణ్యమా మా బంజరు భూములు బాగుపడ్డాయి.

– **శ్రీ పి. విల్సన్‌బాబు,** పదక సంచాలకులు,
జిల్లా నీటి యాజమాన్య సంస్థ, కర్నూలు

# బతుక్కి భరోసా - జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

*నైపుణ్యం అవసరం లేని, శారీరక శ్రమతో కూడిన కూలీ పనులు చేయడానికి ముందుకువచ్చే పేదవాళ్ళందరికీ ఆయా కుటుంబానికి కనీసం 100 రోజులు ఉపాధి హామీ కల్పించడం ద్వారా దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాల బతుకు భద్రత పెంపొందించడమే ఈ పథకం ఉద్దేశ్యం.*

గ్రామీణ ప్రాంతాలలో కూలీల బతుకులకు భద్రత

- కుటుంబానికి ఏడాదిలో కనీసం 100 రోజులు పని కల్పించడం
- నైపుణ్యం అవసరం లేని పనులనే గుర్తించడం
- కూలీ పనిచేయడానికి ముందుకు వచ్చే పెద్ద వాళ్ళకు పని ఇవ్వడం

వ్యక్తిగత, ఉమ్మడి,సామాజిక, మౌలిక వనరుల అభివృద్ధి

- కూలీ అవకాశాలు అందించడం.
- వనరుల బాగుతో కూలిలు పేదల బతుకులు మెరుగుపర్చడం.

పథకం అమలు, మన బాధ్యతలు

గ్రామీణ పేదలకు 'ఉపాధి' హక్కుగా చట్టం చేయబడి ఫిబ్రవరి 2, 2006 సంవత్సరం నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోనికి తీసుకురాబడి ముందుగా మన రాష్ట్రంలో కరువు ప్రాంతాలు అధికంగా గల 13 జిల్లాల్లో ప్రారంభించబడి, తరువాత 2007-08 సంవత్సరం నుండి అమలుకు శ్రీకారం చుట్టబడింది.

కానీ అమలులో పర్యవేక్షణా లోపం, గ్రామ పంచాయితీల వద్ద రికార్డులను నిర్వహించకపోవడం, పర్యవేక్షణలో అమలులో కొన్ని చోట్ల గ్రామ పంచాయితీలను పరిగణలోనికి తీసుకొనకపోవడం, 'పనుల అరమను' పర్యవేక్షించి, అందుకు తగ్గట్టుగా పనులు సకాలంలో జరిగేలా 'వారం వారం మండల స్థాయి సమావేశాలను' పటిష్ట పరుచుకొనకపోవడం, కొంతమంది పేదవారికి పథకం అందకపోవడం, మస్టరును పర్యవేక్షించకపోవడం, జాబ్ కార్డులో వివరాలు నమోదు కాకపోవడం, పని నిర్వహించే సమయంలో సాంకేతికంగా పటిష్టమైన సహకారం అందకపోవడం, క్షేత్ర స్థాయిలో యంత్రాంగం పారదర్శకతతో వ్యవహరించకపోవడం మొదలైన సమస్యలను గుర్తించటం జరిగింది.





రాజీలేని అంశాలు – కూలీల హక్కులు

1. ఉపాధి కోరిన కుటుంబాలకు సంవత్సరానికి కనీసం 100 రోజుల పనికల్పన
2. వారం లేదా 15 రోజుల కొకసారి కూలీ చెల్లింపు
3. పని చేసే చోట సౌకర్యాలు
4. ఆడ, మగ తేడా లేకుండా సమాన కూలీ
5. యంత్రాలు, కాంట్రాక్టర్లకు తావు లేకుండా కూలీలకు పని కల్పించడం.
6. గ్రామ సభలో గుర్తించి, గ్రామ పంచాయితీ, మండల/జిల్లా పరిషత్ ఆమోదించిన పనులనే చేపట్టడం.
7. పని కోరిన 15 రోజుల్లో పని పొందకపోతే నిరుద్యోగ భృతి.
8. పని ప్రదేశం 5 కి.మీ దూరంలో ఉంటే పది శాతం అదనపు కూలీ.

పోస్ట్ ఆఫీస్ ద్వారా చెల్లింపులు, సకాలంలో కూలీ చెల్లింపు, కంప్యూటరీకరణ ద్వారా ఆలస్యం కాకుండా చెల్లింపులు జరిపి, శిక్షణల ద్వారా పథకం అమలును పటిష్టపరచటమే కాకుండా వెబ్ రిపోర్టింగ్ ద్వారా పర్యవేక్షణా విధానాన్ని మెరుగుపరుచుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో రెండు సంవత్సరాలపాటు జరిగిన పథకం అమలులో ప్రజల భాగస్వామ్యంతో, సామాజిక తనిఖీ ద్వారా పథకం అమలు, పర్యవేక్షణను మెరుగుపరుచుకొనేందుకు కృషి చేయడం జరిగింది.

**మండల, జిల్లా స్థాయి యంత్రాంగం సాంకేతిక నాణ్యతల పట్ల శ్రద్ధ పెట్టినట్లయితే పేద రైతుల భూమిని సాగులోనికి తీసుకువచ్చి రైతుకు జీవనోపాధి కల్పించడం జరుగుతుంది.**

కానీ అమలులో పర్యవేక్షణా లోపం, గ్రామ పంచాయితీల వద్ద రికార్డులను నిర్వహించకపోవడం, పర్యవేక్షణలో అమలులో కొన్ని చోట్ల గ్రామ పంచాయితీలను పరిగణలోనికి తీసుకొనకపోవడం, 'పనుల అరమను' పర్యవేక్షించి, అందుకు తగ్గట్టుగా పనులు సకాలంలో జరిగేలా 'వారం వారం మండల స్థాయి సమావేశాలను' పటిష్ట పరుచుకొనకపోవడం, కొంతమంది పేదవారికి పథకం అందకపోవడం, మస్టరును పర్యవేక్షించకపోవడం, జాబ్ కార్డులో వివరాలు నమోదు కాకపోవడం, పని నిర్వహించే సమయంలో సాంకేతికంగా పటిష్టమైన సహకారం అందకపోవడం, క్షేత్ర స్థాయిలో యంత్రాంగం పారదర్శకతతో వ్యవహరించకపోవడం మొదలైన సమస్యలను గుర్తించటం జరిగింది.

కాబట్టి పై అంశాలను దృష్టిలో ఉంచుకొని పథకాన్ని పటిష్టపరచడానికి, అమలును సమర్థవంతంగా నిర్వహించడానికి, పథకం అమలులో,

*(మిగతా భాగం 57వ పేజీలో...)*

# ఉపద్రవాలను ఎదుర్కోవటం ఎట్లా?

ప్రపకృతి వైపరీత్యాల్య సందర్భంగా ఏర్పడే అత్యయిక పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోటానికి డివిజన్ స్థాయి అధికారులకు ఇటీవల శిక్షణా తరగతులు జరిగాయి. 'పర్యావరణ, ఉపద్రవ నిర్వహణా కేంద్రం (సి.ఎం.ఇ.డి.)' మరియు 'ఏ. మాధవరెడ్డి ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఏపార్డ్)' లు సంయుక్తంగా ఈ తరగతులలో నిర్వహించాయి. ఈ మొదటి బ్యాచ్ తరగతులకు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ఎందుకు ఈ శిక్షణ?**

ఈ శిక్షణా తరగతుల నిర్వహణకు నాలుగు ప్రధాన లక్ష్యాలున్నాయి.

1. ఉపద్రవాల తీరుతెన్నులు, ప్రజలపై ముఖ్యంగా పేద ప్రజలపై వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించడం.
2. ఉపద్రవ నిర్వహణలో కొన్ని ప్రధాన ప్రభుత్వ శాఖల పాత్రను వివరించడం.
3. ఉపద్రవ సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను సమాయత్తపరచడంపై అధికారులకు అవగాహన కల్పించడం.
4. జిల్లా స్థాయి ఉపద్రవ నిర్వహణా ప్రణాళికలపై చర్చించడం, ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా నిరంతర ప్రణాళికను రూపొందించడం ఈ తరగతుల ప్రధానోద్దేశం.

ఈ తరగతులకు పైన పేర్కొన్న ఆరు జిల్లాలకు చెందిన వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ, నీటి పారుదల, రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు, రహదారులు, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, వైద్య ఆరోగ్య, విద్యా, పౌర సరఫరాల శాఖలకు చెందిన అధికారులు 32 మంది హాజరైనారు.


**రెండో బ్యాచ్ శిక్షణ**

ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన అధికారులకు మరో విడతగా ఈ తరగతులను నిర్వహించారు. వీటికి 27 మంది డివిజన్ స్థాయి అధికారులు హాజరైనారు.

**ఉపద్రవ నిర్వహణపై ఆరోగ్య శాఖ అధికారులకు ప్రాథమిక శిక్షణ**

ప్రకృతి సిద్ధమైన లేదా మానవ తప్పిదాల వల్ల జరిగే ఉపద్రవాల వల్ల రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్టాలు జరుగుతున్నాయి. వీటివల్ల కొన్నిచోట్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతుండగా, మరికొన్ని చోట్ల ప్రజారోగ్యంపై దుష్ప్రభావం పడుతోంది. ఉపద్రవ నిర్వహణా చర్యలు సకాలంలో చేపడితే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చు. బాధితులు త్వరితగతిన కోలుకునేందుకు తగిన సహాయం అందించవచ్చు. సర్వదా సన్నద్ధంగా ఉండటం, ఉపద్రవాలు వస్తున్నాయని తెలియగానే సత్వర చర్యలు చేపట్టడం అతి ముఖ్యం.

ఉపద్రవం ముంచుకొచ్చాక తీసుకొనే చర్యల్లో ఆరోగ్య శాఖ అధికారులకు కొన్ని నిర్దిష్టమైన బాధ్యతలు ఉన్నాయి. ఆరోగ్య సంబంధమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఆరోగ్యశాఖ తత్సంబంధ శాఖలను అప్రమత్తం



చేయడం ద్వారా ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఉపద్రవాలు జరగటానికి వీలున్న తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల నుంచి 27 మంది ఆరోగ్యశాఖ అధికారులు ఈ శిక్షణా తరగతులకు హాజరైనారు.

**శిక్షణ లక్ష్యాలు**

1. ఉపద్రవ ప్రభావం గరించి అవగాహన కల్పించడం.
2. ఉపద్రవ ముప్పు నివారణలో ఆరోగ్యశాఖ పాత్రపై అవగాహన కల్పించడం.
3. సత్వర ఆరోగ్య ప్రణాళిక రూపొందించటానికి మార్గదర్శకాలను రూపొందించటం.
4. ఉపద్రవం సంభవించిన ప్రాంతాల్లో ప్రజారోగ్య స్థితిగతులపై సత్వర అంచనాలు రూపొందించడం, లక్ష్యాలను నిర్ధారించడం.
5. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ఘటనలపై తీసుకోవాల్సిన సత్వర చర్యలపై అవగాహన కల్పించడం.
6. ఉపద్రవం జరిగిన ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య సహాయక సిబ్బందికి మానసిక స్థైర్యం ఇవ్వడంపై అవగాహన కల్పించడం అతి ముఖ్యమైన లక్ష్యాలు.

**ఉపద్రవ నిర్వహణపై ప్రజా ప్రతినిధులకు శిక్షణ**

ఉపద్రవ నిర్వహణపై 14 జిల్లాలకు చెందిన 159 మంది ప్రజాప్రతినిధులను ఆరు బ్యాచ్‌లుగా విభజించి ఇటీవల జరిగిన ఆరు శిబిరాలలో అధికారులు శిక్షణనిచ్చారు.

ప్రజలపై ఉపద్రవ ప్రభావం, ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలపై పడే దుష్ప్రభావాన్ని ఈ శిబిరాల్లో ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఉపద్రవ నిర్వహణలో పాలుపంచుకునే వివిధ శాఖల పాత్రలను, ప్రజలను సన్నద్ధం చేయడానికి సంబంధించిన సమస్యలను ఈ శిక్షణా శిబిరాల్లో చర్చించారు.

**ఉపద్రవ నిర్వహణపై ఉపాధ్యాయులకు శిక్షణ**

కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ఎంపిక చేసిన కొందరు హైస్కూలు ఉపాధ్యాయులకు ఇటీవల జరిగిన శిక్షణా శిబిరంలో ఉపద్రవ నిర్వహణపై అవగాహన కల్పించారు.

**లక్ష్యాలు**

వివిధ రకాల ఉపద్రవాల గురించి విద్యావంతులకు అవగాహన కల్పించడానికి ఈ శిబిరాలను ఉద్దేశించారు. ఉపద్రవ నిర్వహణకు తగిన ప్రచారం కల్పించడం, స్కూళ్లలో అవగాహనా కల్పనకు ప్రణాళికలను సిద్ధం చేసుకోటానికి ఈ శిక్షణనుద్దేశించారు.

పై మూడు జిల్లాలకు చెందిన 30 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణా శిబిరానికి హాజరయ్యారు.

★

# అందరికీ అవసరమైందీ, కావల్సిందీ "ఓపెన్ సోర్స్"

కంప్యూటర్ అనేది నేడు ఒక ముఖ్యమైన ఉపకరణంగా మారిపోయింది. కంప్యూటరే లేనిదే క్షణమైన గడవని పరిస్థితి ఏర్పడింది. ఐతే, దీంతో ఒక పెద్ద చిక్కు లేకపోలేదు. పాత కాలంలో ఒక రేడియో కొంటే పది కాలాల పాటు పడి ఉంటుందా అని ఆలోచించి మరీ కొనేవాళ్ళు. పది కాలాల పాటూ అది పనిచేసేది కూడా! మరి నేడో! అంతా ఆధునికం పేరిట ప్రతి ఆరు నెలలకూ ఒక కొత్త పరిజ్ఞానం వస్తోంది. కంప్యూటర్ల పని తీరులో, వేగంలో ఇవి ఎన్నో మార్పులు తెస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ రంగమూ దీనికి మినహాయింపు కాదు. ఒక సాఫ్ట్‌వేర్ వేలకు వేలు పోసి కొంటాం, ఆరునెల్ల తర్వాత అది పనికి రాకుండాపోతుంది. కారణం, ఏదో ఒక కొత్త సౌకర్యం అంటూ జోడించి ఒక కొత్త వర్షన్ రిలీజ్ అవుతోంది. దాని మళ్ళీ కొనుక్కోకపోతే మనం అందరి దృష్టిలో 'ఔట్‌డేట్' అయినట్టే లెక్క.

సాఫ్ట్‌వేర్‌ను ఇలా నిత్యమూ కొంటూ పోలేం గనుక, ఎవరి వద్ద నుంచో కాపీ చేసి వాడటం జరుగుతుంది. దీన్ని 'పైరసీ' బెడద లేకపోలేదు. సాఫ్ట్‌వేరును కాపీ చేసి వాడుకోవడం తప్పే కాదు పెద్ద నేరం కూడా! మరి వీటన్నింటికీ సమాధానం లేదా? ఈ సమస్యకు పరిష్కారం లేదా? అంటే ఉంది అదే 'ఓపెన్ సోర్స్' సాఫ్ట్‌వేర్.

సాఫ్ట్‌వేర్‌ను ఇలా నిత్యమూ కొంటూ పోలేం గనుక, ఎవరి వద్ద నుంచో కాపీ చేసి వాడటం జరుగుతుంది. దీన్ని 'పైరసీ' బెడద లేకపోలేదు. సాఫ్ట్‌వేరును కాపీ చేసి వాడుకోవడం తప్పే కాదు పెద్ద నేరం కూడా! మరి వీటన్నింటికీ సమాధానం లేదా? ఈ సమస్యకు పరిష్కారం లేదా? అంటే ఉంది అదే 'ఓపెన్ సోర్స్' సాఫ్ట్‌వేర్.

### ఓపెన్ సోర్స్

'ఓపెన్ సోర్స్' అంటే సాఫ్ట్‌వేర్ 'మూల ప్రోగ్రామ్స్' లేదా సోర్స్ కోడ్‌ను బహిరంగంగా లభింపచేయడం. అంటే కేవలం ఒక సాఫ్ట్‌వేర్‌ను వాడటమే కాకుండా, అవసరమైతే మనం చేయగలిగితే దానిలోని లోపాలను సరిదిద్దగలం, కొత్త ఫీచర్లనూ జోడించగలం. ఐతే ఆ మార్పు చేర్పులను కలిగిన సోర్స్ కోడ్‌నూ అందరికీ అందుబాటులో ఉంచాలి. అంతా 'ఓపెన్'. 'ఓపెన్ సోర్స్' అనేది ఒక పరిపూర్ణమైన ప్రజాస్వామ్య రీతిని అనుసరిస్తుందన్నమాట.

వాణిజ్యపరంగా మనం వాడే 'ఆఫీస్' సాఫ్ట్‌వేర్ల నుంచి ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ల దాకా, డేటా ప్రెజంటేషన్ సాఫ్ట్‌వేర్ల నుంచి డేటాబేస్ సిస్టంల దాకా ఎన్ని రకాల సాఫ్ట్‌వేర్లున్నాయో, వాటన్నింటికీ సరిసమాన రీతిలో (ఇంకా చెప్పాలంటే, వాటికన్నా మెరుగైన ఫీచర్లతో) ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్లు ఎన్నెన్నో లభిస్తున్నాయి.

ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వాడుకోడానికి ఎలాంటి ఆటంకమూ ఉండదు. ముఖ్యంగా ఓపెన్ సోర్స్ లైసెన్సింగ్ విషయంలో ఎలాంటి టెక్నాలజీ సంబంధమైన షరతులూ ఉండవు. అంటే ఫలానా కంప్యూటరే వాడాలీ అనో, ఫలానా సీడీ డ్రైవ్ ఉంటేనే సీడీ పనిచేస్తుందనో ఇలాంటి షరతులు ఉండవు. 'ఓపెన్ సోర్స్' అనేదొక ఉద్యమస్ఫూర్తితో ఆరంభమైన విప్లవాత్మకమైన సౌకర్యం. లైనెక్స్, ఓపెన్ ఆఫీస్ వంటి వాటి మాదిరిగా నన్నమాట.

ఈ ఓపెన్‌సోర్స్ గురించి, ఆ వుద్యమం గురించి ఎప్పటికప్పుడు తాజావిశేషాలు తెలుసుకోవాలను కొనేవారు http://opensource.org/ అనే వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. నిజానికి ఈ ఓపెన్ సోర్స్‌కు ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఉద్యమం స్ఫూర్తినిచ్చింది. ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఉద్యమాన్ని రిచర్డ్స్ మాథ్యూస్ స్టాల్‌మాన్ అనేవ్యక్తి 1983 సంవత్సరంలో ఆరంభించాడు. ఆ స్ఫూర్తితో 1998లో ఓపెన్ సోర్స్ ఉద్యమ రీతిలో ఆరంభమైంది. 1999 ఆగస్ట్ నెలలో సన్ మైక్రో సిస్టమ్స్ అప్పటి దాకా వ్యాపారాత్మకంగా అమ్ముతూ ఉండిన 'స్టార్ ఆఫీస్' అనే ఆఫీస్ సూట్‌ను ఓపెన్ ఆఫీస్, ఓ.ఆర్.జి. అనే పేరుతో 'ఓపెన్ సోర్స్' కింద అందరికీ ఉచితంగా లభించేలా అందుబాటులోకి తెచ్చింది.

వెనీజులా, ఈక్వెడార్ దేశ ప్రభుత్వాలు ఈ 'ఓపెన్ సోర్స్', 'ఫ్రీ సాఫ్ట్‌వేర్' ల ప్రాధాన్యతను గుర్తించి వాటిని అందరికీ అందుబాటులో ఉంచేందుకు వీలుగా తమ దేశాల్లో ఫ్రీ సాఫ్ట్‌వేర్ కేంద్రాలను ఆరంభించబోతున్నాయి. స్పెయిన్ దేశంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఆధారంగా శిక్షణనివ్వడం జరుగుతోంది. వివిధ దేశాల్లో అనూహ్యమైన స్పందన తెచ్చింది ఫ్రీ సాఫ్ట్‌వేర్, ఓపెన్ సాఫ్ట్‌వేర్ ఉద్యమం. భారతదేశంలో సైతం చైతన్యం కలుగుతోంది. ముఖ్యంగా కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో 'ఓపెన్ సోర్స్' సాఫ్ట్‌వేర్‌ను వాడటం ఇప్పటికే ఆరంభమైంది. ఐతే ఇది చాలదు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్ర ప్రభుత్వమూ కూడా 'ఓపెన్ సోర్స్' సాఫ్ట్‌వేర్ల సత్తాను, అవి భవిష్యత్తులో ఇవ్వబోయే లాభాలను (ఆర్థిక, సామాజిక పరంగా కూడా) గుర్తించి వాటి వాడకాన్ని తీవ్ర తరం చేయాలి. ముఖ్యంగా మన దేశంలో అమలుకానున్న ఇ-గవర్నెన్స్ చొరవలన్నిటిలోనూ ఓపెన్ సోర్స్ సాఫ్‌వేర్నే

'ఓపెన్ సోర్స్' అంటే సాఫ్ట్‌వేర్ 'మూల ప్రోగ్రామ్స్' లేదా సోర్స్ కోడ్‌ను బహిరంగంగా లభింపచేయడం. అంటే కేవలం ఒక సాఫ్ట్‌వేర్‌ను వాడటమే కాకుండా, అవసరమైతే మనం చేయగలిగితే దానిలోని లోపాలను సరిదిద్దగలం, కొత్త ఫీచర్లనూ జోడించగలం. ఐతే ఆ మార్పు చేర్పులను కలిగిన సోర్స్ కోడ్‌నూ అందరికీ అందుబాటులో ఉంచాలి. అంతా 'ఓపెన్'. 'ఓపెన్ సోర్స్' అనేది ఒక పరిపూర్ణమైన ప్రజాస్వామ్య రీతిని అనుసరిస్తుందన్నమాట.

**సాఫ్ట్‌వేర్‌ను ఇలా నిత్యమూ కొంటూ పోలేం గనుక, ఎవరి వద్ద నుంచో కాపీ చేసి వాడటం జరుగుతుంది. దీన్ని 'పైరసీ' బెడద లేకపోలేదు. సాఫ్ట్‌వేరును కాపీ చేసి వాడుకోవడం తప్పే కాదు పెద్ద నేరం కూడా! మరి వీటన్నింటికీ సమాధానం లేదా? ఈ సమస్యకు పరిష్కారం లేదా? అంటే ఉంది అదే 'ఓపెన్ సోర్స్' సాఫ్ట్‌వేర్.**

వాడాలన్న నిబంధన విధించి, పాటించగలిగితే ఎన్నో వేలకోట్ల ప్రజాధనం ఆదా అవుతుంది. దాన్ని వేరే ప్రజా సంక్షేమ పథకాలకు వాడుకోవచ్చు. భారతరత్న డా. అబ్దుల్ కలాం, రాష్ట్రపతిగా ఉన్నప్పుడే స్టాల్‌మన్ ఆయన్ను కలిశారు. కలాం కూడా ఫ్రీ, ఓపెన్ సాఫ్ట్‌వేర్‌లను భారతీయ శాస్త్రజ్ఞులంతా తమ పరిశోధనాభివృద్ధి కార్యక్రమాల్లో వాడాలని కోరారు కూడా.

ఓపెన్ సాఫ్ట్‌వేర్‌లు వాడితే, భవిష్యత్తు లేదనీ, వాటికి సపోర్టులేదనీ వాణిజ్య సంస్థలు కొన్ని ప్రచారం చేస్తుండటం వల్ల జనాలకు అది నిజమేనేమో?, సపోర్టు ఇవ్వడానికి ఎవరూ ఉండకపోతే సమస్యలకు పరిష్కారం ఎవరిస్తారు? – ఇదంతా ఎందుకులే డబ్బులు ఖర్చు చేసి కొంటే సాఫ్ట్‌వేర్ సపోర్టు కూడా వస్తుందనే భ్రమలో సాఫ్ట్‌వేర్ కొంటారు. కొనని వారు పైరసీకి పాల్పడతారు.

నిజానికి, ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వాడటానికి, వాడటం మొదలు పెట్టడానికి ఎలాంటి సమస్యా ఉండదు. ఎందుకంటే, ప్రతి ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్‌కీ యూజర్ మాన్యువల్, ఇన్‌స్టాలేషన్ మాన్యువల్, ట్యుటోరియల్స్ ఎన్నెన్నో ఉచితంగా లభిస్తున్నాయి. కొనుక్కుని వాడే సాఫ్ట్‌వేర్‌లకు కూడా అంత వివరణ ఎక్కడా దొరకదు. అలాగే, 'యూజర్ డిస్కషన్ ఫోరమ్'ల పేరున ఆయా సాఫ్ట్‌వేర్‌లను వాడే యూజర్లంతా కలిసి బహిరంగంగా చర్చించుకోవడానికి ఆస్కారముంది. కొన్ని సమస్యలు వాటి పరిష్కారాలు రెడీగా ఇలాంటి సైట్లలో లభిస్తాయి. మనకు కొత్తగా ఒక సమస్య కల్గితే దాన్ని ఆయా ఫోరమ్‌లలో ఉంచితే క్షణాల నుంచీ, గంటలలోగానే పరిష్కారం దొరుకుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.

**ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వాడుకోడానికి ఎలాంటి ఆటంకమూ ఉండదు. ముఖ్యంగా ఓపెన్ సోర్స్ లైసెన్సింగ్ విషయంలో ఎలాంటి టెక్నాలజీ సంబంధమైన షరతులూ ఉండవు. అంటే ఫలానా కంప్యూటరే వాడాలి అనో, ఫలానా సీడీ డ్రైవ్ ఉంటేనే సీడీ పనిచేస్తుందనో ఇలాంటి షరతులు ఉండవు. 'ఓపెన్ సోర్స్' అనేదొక ఉద్యమస్ఫూర్తితో ఆరంభమైన విప్లవాత్మకమైన సౌకర్యం. లైనెక్స్, ఓపెన్ ఆఫీస్ వంటి వాటి మాదిరిగా నన్నమాట.**

**ఎలాంటి సాఫ్ట్‌వేర్‌లు ఉన్నాయి?**

ఓపెన్ సోర్స్, ఫ్రీ సాఫ్ట్‌వేర్‌లు అటు విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లలో, ఇటు లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోనూ పనిచేసేలా దొరుకుతున్నాయి. వీటిలో వుండే మహత్తరమైన సౌకర్యాన్ని చాలా మంది గుర్తించడం లేదు, మనం విండోస్‌పై పనిచేసే సాఫ్ట్‌వేర్‌లు (అంటే పవర్ పాయింట్ వగైరా) వాడి తయారు చేసుకొన్న డాక్యుమెంట్స్, ఫైల్స్, ప్రెజెంటేషన్స్ వంటి వాటిని ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లలోనూ వాడుకోవచ్చు. మార్పు చేర్పులు చేయవచ్చు. ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వాడి మనం ఒక డాక్యుమెంట్ (లేదా మరోటి) తయారు చేసుకొన్నా అది విండోస్ ప్రొప్రయిటరీ సాఫ్ట్‌వేర్ ఫార్మేటులో సేవ్ చేసుకోవచ్చు. చాలా మందికి తెలీదు. మైక్రో సాఫ్ట్ ఆఫీస్‌ను వాడి ఒక డాక్యుమెంటును (700 పేజీలు) తయారుచేస్తే అది డిస్క్‌లో 4.5 యం.బి. సైజును కలిగి ఉంటుంది. అదే ఓపెన్ ఆఫీస్ ద్వారా తయారుచేసి దాస్తే, అది కేవలం 435 కిలోబైట్లే ఆక్రమిస్తుంది. అలాగే, ఒక పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ను విండోస్‌లో నేరుగా ఫ్లాష్ ఫైలుగా మార్చడానికి యం.యస్. ఆఫీస్‌లో సౌలభ్యంలేదు. ఓపెన్ ఆఫీస్‌లో నేరుగా ఫ్లాష్ ఫైలుగా లేదా 'పి.డి.ఎఫ్' ఫైలుగా సేవ్ చేసుకోవచ్చు. (ఈ సౌకర్యం ఆఫీస్ సూట్ లేటెస్టు వర్షన్‌లో కూడా లేదంటే నమ్మకపోవచ్చు మీరు).

లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టంలలో పూర్తి స్థాయిలో పనిచేసే వాటిలో ఉబుంటు లైనెక్స్, డెబియన్‌లు ప్రసిద్ధి చెందాయి. రెడ్ హాట్ లైనెక్స్ కొత్తలో ఫ్రీగా లభించేది. ప్రస్తుతం కొంత రుసుము చెల్లించి వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉబుంటు లైనెక్స్ – డెస్క్‌టాప్ వర్షన్, సర్వర్ వర్షన్ ఉన్నాయి. ఇది అటు సపోర్టుతో ఎప్పటికప్పుడు తాజా వర్షన్లలో లభిస్తుంది. ప్రతి ఆరునెలలకూ ఒక కొత్త వెర్షన్ లభిస్తుంది కూడా.

మోజిల్లా ఫైర్ ఫాక్స్ అనేది పూర్తి స్థాయిలో లభించే బ్రౌజర్ సాఫ్ట్‌వేర్. వీటిలో ఎన్నెన్నో 'ప్లగిన్'లు వున్నాయి. ఒక్కో ప్లగిన్ ఒక్కో పనిని నిర్వహించే (ఫంక్షన్) రీతిలో రూపొందింది. ఫైర్ ఫాక్స్ లాంటిదే మరో ఉచిత బ్రౌజర్ 'ఒపెరా'. ఇందులో మౌస్ కదలికలకై ఉన్న సౌకర్యాలే (మౌజ్ జెస్చర్స్) దాని ఆదరణకు కారణమని అంతా అంటారు. ఇటీవల గూగుల్ సంస్థ 'క్రోమ్' అనే బ్రౌజర్‌ని ఈ రీతిలోనే ఆవిష్కరించింది. క్రోమ్ పని తీరు ఎంతో వేగంగా, సమర్థవంతంగా ఉంది.

వెబ్ పేజీలను రూపొందించుకోవడానికి NVU అనే HTML ఎడిటర్ చాలా మందికి సుపరిచితమే ఇదే కొద్ది పాటి మార్పులతో కంపోజర్ (Kompozer) అని కూడా దొరుకుతోంది. ఎన్నో రూపాయలు పోసి కొనే ఫ్రంట్ పేజి వంటి సాఫ్ట్‌వేర్‌లకు ఏ మాత్రం తీసిపోని విధంగా ఇది పనిచేస్తుంది. దీనికి ట్యుటోరియల్స్ నిచ్చే ఫ్రీ వెబ్ సైట్లున్నాయి. దీని యూజర్ గైడ్ కూడా సమగ్రంగా వివరణలతో ఉంది. మీరు సాఫ్ట్ వేర్ డెవలపర్లైతే, ఈ సాఫ్ట్‌వేర్ సోర్స్ కోడ్‌ను కూడా డౌన్‌లోడ్ చేసుకొని, కొత్త ఫీచర్లు జోడించవచ్చు. ఎలాంటి పరిమితులు లేకుండా వాడుకోగల ఈ సాఫ్ట్‌వేర్‌తో వెబ్ పేజీలు సులభంగా డిజైన్ చేసుకోవచ్చు. గ్రాఫిక్ ఇంటర్ ఫేస్‌తో వచ్చే NVU అటు వెబ్ డిజైనింగ్ నేర్చుకొనే వారికి, ఇటు వెబ్ డిజైనర్లకూ కూడా ఉపయుక్తంగా ఉంది.

**వాణిజ్యపరంగా మనం వాడే 'ఆఫీస్' సాఫ్ట్‌వేర్‌ల నుంచి ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్‌ల దాకా, డేటా ప్రెజంటేషన్ సాఫ్ట్‌వేర్‌ల నుంచి డేటాబేస్ సిస్టంల దాకా ఎన్ని రకాల సాఫ్ట్‌వేర్‌లున్నాయో, వాటన్నింటికీ సరిసమాన రీతిలో (ఇంకా చెప్పాలంటే, వాటికన్నా మెరుగైన ఫీచర్లతో) ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లు ఎన్నెన్నో లభిస్తున్నాయి.**

వెనీజులా, ఈక్వెడార్ దేశ ప్రభుత్వాలు ఈ 'ఓపెన్ సోర్స్', 'ఫ్రీ సాఫ్ట్‌వేర్'ల ప్రాధాన్యతను గుర్తించి వాటిని అందరికీ అందుబాటులో ఉంచేందుకు వీలుగా తమ దేశాల్లో ఫ్రీ సాఫ్ట్‌వేర్ కేంద్రాలను ఆరంభించబోతున్నాయి. స్పెయిన్ దేశంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఆధారంగా శిక్షణనివ్వడం జరుగుతోంది. వివిధ దేశాల్లో అనూహ్యమైన స్పందన తెచ్చింది ఫ్రీ సాఫ్ట్‌వేర్, ఓపెన్ సాఫ్ట్‌వేర్ ఉద్యమం. భారతదేశంలో సైతం చైతన్యం కలుగుతోంది.

అబివార్డ్ (Abiword) అనేది ఇంచుమించు Ms-Word లాగా పనిచేస్తుంది. ఎటొచ్చీ Ms-Word కొనుక్కోవాలి. అబివార్డ్ పూర్తిగా ఉచితం. ఒక ఓపెన్ సోర్స్ రంగంలో నోట్‌ప్యాడ్‌లాంటి టెక్స్ట్ ఎడిటర్‌లకు కొదవలేదు. కొన్ని వందల ఎడిటర్లు లభిస్తున్నాయి.

ఓపెన్ ఆఫీసు గురించి ప్రత్యేకంగా ఇక్కడ ప్రస్తావించాలి. పూర్తి కమర్షియల్ సాఫ్ట్‌వేర్ అయిన యం.యస్. ఆఫీస్ – ఆఫీస్ ఆటోమేషన్ టూల్స్ కల్గిన ఆఫీస్ సూట్. దీన్ని పైరసీ చేయకుండా, అచ్చంగా కొన్ని,

ఓపెన్ సాఫ్ట్‌వేర్‌లు వాడితే, భవిష్యత్తు లేదనీ, వాటికి సపోర్టులేదనీ వాణిజ్య సంస్థలు కొన్ని ప్రచారం చేస్తుండటం వల్ల జనాలకు అది నిజమేనేమో?, సపోర్టు ఇవ్వడానికి ఎవరూ ఉండకపోతే సమస్యలకు పరిష్కారం ఎవరిస్తారు? - ఇదంతా ఎందుకులే డబ్బులు ఖర్చు చేసి కొంటే సాఫ్ట్‌వేర్ సపోర్టు కూడా వస్తుందనే భ్రమలో సాఫ్ట్‌వేర్ కొంటారు. కొనని వారు పైరసీకి పాల్పడతారు.

వాడాలంటే కనీసం 12 వేల రూపాయలు వెచ్చించాలి. ముందే చెప్పినట్టు స్టార్ ఆఫీస్ అన్న ఆఫీస్ సూట్ 2000 నాటికే ఎంతో శక్తివంతమైన సాఫ్ట్‌వేర్‌గా, మైక్రోసాఫ్ట్ ఆఫీస్ సాఫ్ట్‌వేర్ కన్నా మెరుగైన సాఫ్ట్‌వేర్‌గా పేరుతెచ్చుకొంది. ఓపెన్ సోర్స్ ఉద్యమ స్ఫూర్తితో 'స్టార్ ఆఫీస్' పేరు మార్చుకొని 'ఓపెన్ ఆఫీస్'గా అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఇదేకాక KOffice అనీ ఒక ఆఫీస్ సూట్ విడుదలలో ఉంది. నిజం చెప్పాలంటే దాదాపు డజను పైగా ఆఫీసు సూటు సాఫ్ట్‌వేర్‌లు ఓపెన్ సోర్స్‌లో దొరుకుతున్నాయి. ఐతే, వాటన్నింటిలోకీ ఓపెన్ ఆఫీస్ ఎంతో ప్రాచుర్యాన్ని పొందింది. MS-Office సపోర్టు చేసే అన్ని ఫార్మెట్లతో సహా, ఫ్లాష్ ఫైలుగా సేవ్ చేసుకొనే వీలు, PDF ఫైలుగా సేవ్ చేసుకొనే వీలు ఓపెన్ ఆఫీస్‌లో ఉంది. ఈ సౌకర్యాలు MS-Office లో లేవు. ఓపెన్ ఆఫీసు సాఫ్ట్‌వేర్‌లో Writer అనేది MS-Office కు సమానమైన వర్డ్ ప్రాసెసర్. Calc అనేది Excel ను పోలిన స్ప్రెడ్ షీట్. Impress అనేది పవర్‌పాయింట్ సాఫ్ట్‌వేర్, Draw అనేది డయాగ్రమ్స్, ఫ్లోచార్ట్‌లను తయారు చేసుకొనే వీలునిచ్చే సాఫ్ట్‌వేర్. ఇలాంటిది MS-Office లో లేదని ఇప్పటికే మీకు తెలుసుండాలి. Base అనేది Access పోలిన డేటాబేస్ సాఫ్ట్‌వేర్. ఇది Access లో లాగా కాక వివిధ డేటాబేస్ ఇంజన్లకు కనెక్టయి వాడుకొనే వీలునిస్తుంది. దీనిలో రిపోర్ట్, ఫార్మ్ విజర్డులు చాలా బాగున్నాయి. ఓపెన్ ఆఫీస్ గురించిన యూజర్ మాన్యువల్స్, ట్యుటోరియల్స్, డిస్కషన్ ఫోరమ్‌లు ఎన్నో ఇంటర్నెట్‌లో లభిస్తున్నాయి. ఓపెన్ ఆఫీస్ వాడుకోవడంలో టిప్స్, ట్రిక్స్, సలహాలు, సూచనలూ ఎన్నో వెబ్ సైట్లలో లభిస్తున్నాయి కూడా. ఆమాట కొస్తే, కేవలం ఓపెన్ ఆఫీస్‌కే కాదు, దాదాపు అన్ని రకాల సాఫ్ట్ వేర్‌లకు అలాంటి సౌకర్యం ఇంటర్నెట్‌లో లభిస్తోందంటే, అది అతిశయోక్తి కాదు.

చాలా వరకు ఈ సాఫ్ట్‌వేర్‌లన్నీ లైనెక్స్, విండోస్ ఆపరేటింగ్ సిస్టంలలో పనిచేసేలా లభిస్తున్నాయి. ఆయా వర్షన్లు డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేసుకోవడమే తరువాయి. వాటిని సులభంగా వాడుకోవచ్చు.

GNU ఇమేజ్ మానిపులేషన్ ప్రోగ్రామ్ లేదా GIMP అనే ఫొటోస్‌ను రీటచింగ్ చేయడానికి, ఇమేజిని తయారు చేయడానికి, ఎడిట్ చేయడానికి పనికొస్తుంది. బ్రష్, పెన్సిల్, ఎర్ బ్రష్, రీటచింగ్ వంటి ఎన్నో సౌకర్యాలు ఈ సాఫ్ట్‌వేర్‌ని ఆర్టిస్టులకు తప్పనిసరి అనే భావననీ, నమ్మకాన్ని కల్గిస్తాయి. ఇందులోని ఎక్స్‌టర్నల్ ప్లగిన్‌లను జోడించుకోవడం, అడ్వాన్స్‌డ్ స్టెప్పింగ్ సౌకర్యం చాలా బాగుంది. GIMP వీటితో బాటు ఎన్నో ప్లగిన్‌లు ఇన్‌స్టాల్ అవుతాయి. మరిన్ని ప్లగిన్‌లు GIMP Plugin registry లో చూడవచ్చు. ఇది GNU జనరల్ పబ్లిక్ లైసెన్సు కింద లభ్యం అవుతోంది. విండోస్/లైనెక్స్ వర్షన్లూ, సోర్స్‌కోడ్‌తో సహా లభిస్తుంది.

ఓపెన్ సోర్స్, ఫ్రీ సాఫ్ట్‌వేర్‌లు అటు విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లలో, ఇటు లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోనూ పనిచేసేలా దొరుకుతున్నాయి. వీటిలో వుండే మహత్తరమైన సౌకర్యాన్ని చాలా మంది గుర్తించడం లేదు, మనం విండోస్‌పై పనిచేసే సాఫ్ట్‌వేర్‌లు (అంటే పవర్ పాయింట్ వగైరా) వాడి తయారు చేసుకొన్న డాక్యుమెంట్స్, ఫైల్స్, ప్రెజంటేషన్స్ వంటి వాటిని ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లలోనూ వాడుకోవచ్చు. మార్పు చేర్పులు చేయవచ్చు. ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వాడి మనం ఒక డాక్యుమెంట్ (లేదా మరోటి) తయారు చేసుకొన్నా అది విండోస్ ప్రొప్రయిటరీ సాఫ్ట్‌వేర్ ఫార్మేటులో సేవ్ చేసుకోవచ్చు. చాలా మందికి తెలీదు. మైక్రో సాఫ్ట్ ఆఫీస్‌ను వాడి ఒక డాక్యుమెంటును (700 పేజీలు) తయారుచేస్తే అది డిస్క్‌లో 4.5 యం.బి. సైజును కలిగి ఉంటుంది. అదే ఓపెన్ ఆఫీస్ ద్వారా తయారుచేసి దాస్తే, అది కేవలం 435 కిలోబైట్లే ఆక్రమిస్తుంది. అలాగే, ఒక పవర్‌పాయింట్ ప్రెజంటేషన్‌ను విండోస్‌లో నేరుగా ఫ్లాష్ ఫైలుగా మార్చడానికి యం.యస్. ఆఫీస్‌లో సౌలభ్యంలేదు. ఓపెన్ ఆఫీస్‌లో నేరుగా ఫ్లాష్ ఫైలుగా లేదా 'పి.డి.ఎఫ్' ఫైలుగా సేవ్ చేసుకోవచ్చు.

ఓపెన్ ఆఫీసు గురించి ప్రత్యేకంగా ఇక్కడ ప్రస్తావించాలి. పూర్తి కమర్షియల్ సాఫ్ట్‌వేర్ అయిన యం.యస్. ఆఫీస్ - ఆఫీస్ ఆటోమేషన్ టూల్స్ కల్గిన ఆఫీస్ సూట్. దీన్ని పైరసీ చేయకుండా, అచ్చంగా కొన్ని, వాడాలంటే కనీసం 12 వేల రూపాయలు వెచ్చించాలి. ముందే చెప్పినట్టు స్టార్ ఆఫీస్ అన్న ఆఫీస్ సూట్ 2000 నాటికే ఎంతో శక్తివంతమైన సాఫ్ట్‌వేర్‌గా, మైక్రోసాఫ్ట్ ఆఫీస్ సాఫ్ట్‌వేర్ కన్నా మెరుగైన సాఫ్ట్‌వేర్‌గా పేరుతెచ్చుకొంది. ఓపెన్ సోర్స్ ఉద్యమ స్ఫూర్తితో 'స్టార్ ఆఫీస్' పేరు మార్చుకొని 'ఓపెన్ ఆఫీస్'గా అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఇదేకాక KOffice అనే ఒక ఆఫీస్ సూట్ విడుదలలో ఉంది. నిజం చెప్పాలంటే దాదాపు డజను పైగా ఆఫీసు సూటు సాఫ్ట్‌వేర్‌లు ఓపెన్ సోర్స్‌లో దొరుకుతున్నాయి.

Scripting Language (Script-Fn) అనేది చాలా శక్తి వంతమైన టూల్. తరచూ చేయాల్సిన పనుల తాలూకు స్టెప్స్‌తో స్క్రిప్ట్‌ను తయారుచేసి ఉంచుకోవచ్చు. దీంతో బాటు కొన్ని రెడీమేడ్ స్క్రిప్ట్‌లు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి.

మోజిల్లా థండర్ బర్డ్ అనేది ఓపెన్ సోర్స్ మల్టీ ప్లాట్‌ఫారం ఇమెయిల్ క్లయింట్, న్యూఫీడ్, న్యూగ్రూప్ రీడర్ సాఫ్ట్‌వేర్. ఇది కూడా విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యాన్ని పొందింది. మోజిల్లా ఫైర్ ఫాక్స్, థండర్ బర్డ్ రెండూ అక్కా చెల్లెళ్ళ లాగా కలిసే ఉంటాయి ఏ పీసీలో నైనా! ఈ థండర్ బర్డ్ విండోస్, లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టంలోనే కాదు, Mac OSX లో కూడా లభ్యమౌతుంది.

FTP లేదా ఫైల్ ట్రాన్స్‌ఫర్ ప్రోటోకాల్ అనేది ఇంటర్‌నెట్‌లో రెండు కంప్యూటర్ల మధ్య ఫైళ్ళను అప్‌లోడ్/డౌన్‌లోడ్ చేసుకొనే వీలునిచ్చే ప్రమాణాలు. ఇది టి.సి.పి./ఐ.పి. ప్రోటోకాల్ ఆధారంగా పనిచేస్తుంది. దీనికి క్లయింట్ సాఫ్ట్‌వేర్‌లు పూర్తి GUI సౌకర్యాలతో లభిస్తున్నాయి. ఇంటర్నెట్‌లో ఎన్నో డెమో సాఫ్ట్‌వేర్‌లు ఉన్నాయి. ఐతే ఓపెన్ సోర్స్, ఫ్రీ సాఫ్ట్‌వేర్ తరగతిలో ఫైల్ జిల్లా అనేది చాలా పాపులర్. ఫైల్స్‌ను సులభంగా డ్రాగ్, డ్రాప్ పద్ధతిలో అప్‌లోడ్/డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తరచూ వాడేసైట్లను సైట్ మేనేజర్ ద్వారా దాచుకొని వాడుకోవచ్చు.

7-Zip అనేది ఫ్రీ, ఓపెన్ సోర్స్ బాపతు ఫైల్ కంప్రెషన్ యుటిలిటీ. ఇది 7Z అనే కొత్త హెచ్చు కంప్రెసింగ్ నిష్పత్తిలో పనిచేస్తుంది. ఇది Zip, Tar, Gzip, Rar లను, వాటి ఇతర ఫార్మెట్లనూ సపోర్టు చేస్తుంది.

AVG వంటివి ఎన్నో పూర్తి స్థాయిలో ఉచిత యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లు నెట్‌లో లభ్యం అవుతున్నాయి. కానీ, ఫ్రీ, ఓపెన్ సోర్స్ తరగతిలో యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌గా చెప్పుకోదగ్గది Cleanwin. ఇది విండోస్‌పై పూర్తి స్థాయిలో పనిచేసే సాఫ్ట్‌వేర్. వైరస్ డేటాబేస్‌ను రెగ్యులర్‌గా అప్‌డేట్ చేసుకొనే సౌకర్యం ఉంది. ఔట్‌లుక్ వంటి వాటికి యాడ్-ఇన్‌గా ఉంచుకోవచ్చు. దీనిని ఎవరైనా సరే ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిని GNU / GPL కింద పూర్తి స్థాయిలో కోర్స్‌కోడ్‌తో సహా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఓపెన్ ఆఫీస్ గురించిన యూజర్ మాన్యువల్స్, ట్యుటోరియల్స్, డిస్కషన్ ఫోరమ్‌లు ఎన్నో ఇంటర్నెట్‌లో లభిస్తున్నాయి. ఓపెన్ ఆఫీస్ వాడుకోవడంలో టిప్స్, ట్రిక్స్, సలహాలు, సూచనలూ ఎన్నో వెబ్ సైట్లలో లభిస్తున్నాయి కూడా. ఆమాట కొస్తే, కేవలం ఓపెన్ ఆఫీస్‌కే కాదు, దాదాపు అన్ని రకాల సాఫ్ట్ వేర్‌లకు అలాంటి సౌకర్యం ఇంటర్నెట్‌లో లభిస్తోందంటే, అది అతిశయోక్తి కాదు.

చాలా వరకు ఈ సాఫ్ట్‌వేర్‌లన్నీ లైనెక్స్, విండోస్ ఆపరేటింగ్ సిస్టంలలో పనిచేసేలా లభిస్తున్నాయి. ఆయా వర్షన్లు డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేసుకోవడమే తరువాయి. వాటిని సులభంగా వాడుకోవచ్చు.

సి.ఎం.ఎస్, లేదా కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం అనేది ఇప్పుడు ఎంతో ప్రాచుర్యమైన వ్యవస్థ. సౌకర్యవంతమైనది కూడా. వెబ్ సైట్ డిజైనింగ్, పోస్టింగ్, మేనేజిమెంట్ వంటి పనులను పూర్తి స్థాయిలో ఆటోమేట్ చేసే వీలునిస్తాయి. మైక్రోసాఫ్ట్ షేర్ పాయింట్ పోర్టల్ లాంటిదే. ఐతే ఎంతో ఖరీదైంది. ఫ్రీ, ఓపెన్ సోర్స్ రంగంలో దీనికన్నా శక్తివంతమైన సాఫ్ట్‌వేర్‌లు ఎన్నో ఉన్నాయి.

Wb, make, Web Gui, Twiki, Cascade, Callisto CMS, Mkdoc, GaNews, Back End CMS, Open PHP Nuke, Tiki, Metadot, Typo3, AWF, Bolinos, WebxAdmin, Bitflux CMS, SPIP, Post Nuke, Drupal, Midgard, Fire site, eZ Vanilla, Open ACS, Mod-Virgule ఇలా ఎన్నో ఓపెన్ సోర్స్ CMS లు అలరిస్తున్నాయి. వీటిలో Plone/Zope కంటెంట్ మేనేజ్ వ్యవస్థ అందర్ని ఆకట్టుకొంటుంది. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి డాక్యుమెంటేషన్, యూజర్ మాన్యువల్-అన్నీ లభిస్తున్నాయి. చాలా మటుకు ఇవన్నీ ఇటు లైనెక్స్ పైనా, అటు విండోస్‌పైనా పనిచేసేలా రెండు వర్షన్లూ అందుబాటులో ఉన్నాయి.

GIMP, Serif Photo Plus, Paint.NET, Piria, VCW Vicman's Photo Editor, Photo Filtre, Ultimate Paint, Image Forcge - ఈ 8 ఇమేజ్ ఎడిటర్లు టాప్ 8 లిస్టులో ఉన్నాయి.

**ఆడియో-వీడియో సాఫ్ట్‌వేర్లు:**

ఓపెన్‌సోర్స్‌లో ఆడియో ప్లేయర్, రికార్డర్ సాఫ్ట్‌వేర్‌లు, ఎడిటర్ సాఫ్ట్‌వేర్‌లు ఉన్నాయి. అడాసిటీ అనేది ఆల్ ఇన్‌వన్ ఆడియో సాఫ్ట్‌వేర్‌గా పేరుపొందింది. 2008లో 100 ఉత్తమ సాఫ్ట్‌వేర్‌లలో ఒకటిగా పత్రిక PC World ఎంచుకొంది.

వీడియో సాఫ్ట్‌వేర్‌ల విషయానికివస్తే కొస్తే జహ్‌శక (Jahshaka) అనేది చాలా శక్తివంతమైందిగా చెప్పుకొంటారు. దీనిలో అన్‌డూ, రీడూ సౌకర్యం అపరిమితం. Home, Hobby, Full Production అని మూడు రకాల మార్గాల్లో దీన్ని వాడుకోవచ్చు. ఆడియో, వీడియో మిక్సర్లతో కలిపి వాడుకొనే వీలునిచ్చే హార్డ్‌వేర్ కంట్రోలర్ సపోర్ట్, ఫిల్మ్ టూల్స్ - అంటే కలర్ కరెక్షన్, టెంపర్‌చెక్, రీసైజింగ్, ఫిల్టర్ వర్క్ వగైరాలు ఇందులో బాగున్నాయి. ఔట్‌పుట్ డివిడి, ఫ్లాష్, CORW లలోకి పంపే సౌకర్యాలలో వస్తుందీ సాఫ్ట్‌వేర్. డెస్కటాప్, యానిమేషన్, ఎడిటింగ్,

వీడియో, ఆడియో, ఎఫెక్ట్స్, పెయింట్, టెక్ట్స్, లైబ్రరీ, నెట్ వర్క్, కొలాబొరేషన్ అన్ని రకరకాల మాడ్యూల్స్ ఇందులో ఉన్నాయి.

**జి.ఐ.ఎస్.:**


జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ లేదా GIS రంగాలలో ఎన్నో అద్భుతమైన ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లు లభిస్తున్నాయి. Open Jump అనేది జావాలో రాసిన సాఫ్ట్‌వేర్. ఇది GIS రంగానికి కొత్తగా వచ్చిన వారికి GIS అప్లికేషన్లు సులభంగా అభివృద్ధి చేసుకొనే వీలునిస్తుంది. Map Server, Grass, Topas, Gstat, Photomap, ILWS, Mapwindows, Quantum GIS, IVSig, Ge GIS, Jump, Geo Server Earth 3D ఇలా ఎన్నో చెప్పుకోదగ్గ GIS Products ఓపెన్‌సోర్స్‌లో లభిస్తున్నాయి. Prime GIS అనేది Plone/Zope GIS తో ఇంటిగ్రేట్ చేయగలిగేలా ఉంది. మొబైల్ మ్యాప్స్ అనేది సెల్ ఫోన్లలో GIS అప్లికేషన్ల రూపకల్పనకు తోడ్పడుతుంది.

**ఓపెన్ సోర్స్ పరిమితి ఇంతేనా?**

ఓపెన్ సోర్స్‌లో లభించే సాఫ్ట్‌వేర్‌లు ఎన్నెన్నో ఉన్నాయి. వీటికి డైరెక్టరీ అంటే సమగ్రమైన జాబితా ఒక్కచోట లభించడం కష్టమే. ఐతే కేవలం పైన చెప్పుకొన్న అంశాలకు, రంగాలకు మాత్రమే ఓపెన్ సోర్స్ పరిమితం కాదు.

కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ రంగంలో CAX సాఫ్ట్‌వేర్ ప్రముఖంగా చెప్పుకోవచ్చు. లైబ్రరీ ఆటోమేషన్ కోసం Ever Green, Kobra, PMB, New Genlib, BibililoteQ అనేవి సమగ్రమైన లైబ్రరీసిస్టం సాఫ్ట్‌వేర్‌లు. ఇవిగాక డిజిటల్ కాపీల ఆర్కైవింగ్‌కీ, రిట్రైవల్‌కీ D Space లాంటి సాఫ్ట్‌వేర్‌లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.

మనలో చాలా మందికి తెలీదు. ERP సాఫ్ట్‌వేర్‌లు కూడా ఓపెన్‌సోర్స్‌లో దొరుకుతున్నాయి. Compiere అనేది ఒక పూర్తి స్థాయి ERP సొల్యూషన్. ERP5 అనేది మరో సొల్యూషన్ వీటిలో అకౌంటింగ్, సప్లై చెయిన్, ఇన్వెంటరీ, సేల్స్ ఆర్డర్స్ మాడ్యూల్స్ చెప్పుకోదగ్గవి. Grants, GNU Cash అనేది డబుల్ ఎంట్రీ బుక్ కీపింగ్‌కీ, Grisbi అనేది సింగిల్ ఎంట్రీకీ ఉపయుక్తంగా ఉండే సాఫ్ట్‌వేర్‌లు Kmy Money, SQL Ledger, Turbo Cash అనేవి కూడా డబుల్ ఎంట్రీ బుక్ కీపింగ్ సౌకర్యాన్నిచ్చే సాఫ్ట్‌వేర్‌లు.




**ఓపెన్ సోర్స్ రంగం అనే దాన్ని గురించి వివరించాలంటే, ఒక పెద్ద గ్రంథమే తయారౌతుంది. ఫ్రీ అంటే ఏదో ఫిట్టింగ్ లేకుండా ఉంటుందా అనే ఆలోచనా ధోరణి మారాలి. ఓపెన్ సోర్స్ ఉద్యమ స్ఫూర్తి ఎంతో ఉన్నతమైంది. వాణిజ్య, వ్యాపారపరమైన సాఫ్ట్‌వేర్‌లకుండే ప్రకటనల హోరు, జోరు వీటికి ఉండవు, అక్కర్లేదు కూడా. వ్యాపార పరమైన సంస్థలు తమ ఉనికిని నిలబెట్టుకోవడానికి ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ల గురించి వ్యతిరేక ప్రచారాలను సాగిస్తాయి. నిజానికి ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్‌లకు ఇంటర్నెట్‌లో ఎంతో సపోర్టు దొరుకుతుంది.**

గణిత శాస్త్రంలో సిమ్యులేషన్ మొడలింగ్ రంగంలో PDQ (Pretty Damn Quick), Simpy అనేవి చెప్పుకోదగ్గవి.

స్కానింగ్ ప్రోబ్ మైక్రోస్కోప్ రంగంలో Gwyddion, Gxsm అనేవి, మైక్రోస్కోప్ ఇమేజి ప్రాసెసింగ్ రంగంలో Cell Profiler, Image.J, Endrov అనేవి; మాలిక్యూల్ వ్యూయర్‌లలో Jmol, Molekel, PyMOL అనేవి, కెమ్‌ఇన్ఫర్మేటిక్స్ (కెమిస్ట్రీ) రంగంలో Chemistry Development Kit, JOElib, Open Babel అనేవి బాగా ప్రజాదరణ పొందుతున్నాయి. బయో ఇన్ఫర్మేటిక్స్ రంగంలో Bioclipse, Bio Rails అనేవి బాగా చెప్పుకోదగ్గవి.

స్పీచ్ రికగ్నిషన్, సింథసిస్ రంగంలో CMU Sphinx, Emacspeak, Text2Speech, Festival Speech Synthesis System, Modular Audio Recognition Framework అనేవి మంచి పేరునే సంపాదిస్తున్నాయి.

Dasher అనేది ఒక విశిష్టమైన టెక్ట్స్ ఇన్‌పుట్ సాఫ్ట్‌వేర్. అలాగే Gnopernicus అనేది పూర్తి ఆటో టెక్ట్స్ సూట్ – GNOME 2 కోసం ప్రత్యేకంగా రూపొందించింది. Power Talk, PVoice, Virtual Magnifying Glass కూడా ఈ టెక్ట్స్ ప్రాసెసింగ్‌లో చెప్పుకోదగ్గది. బ్యాకప్, రెస్టోర్, ఫైల్ ఆర్కైవింగ్ రంగాల్లో, డేటాబేస్ మేనేజిమెంట్ రంగాలలో కూడా ఎన్నో రకరకాల సాఫ్ట్‌వేర్‌లు లభ్యమౌతున్నాయి. పోస్ట్‌గ్రెస్ (Post Gres), MySQL వంటి డేటాబేస్ మేనేజిమెంట్ సాఫ్ట్‌వేర్‌లను ఇప్పటికే తప్పనిసరి సాఫ్ట్‌వేర్‌లుగా పరిశ్రమలో అందరూ అనుకొంటున్నారు.

Weka, Rapid Miner, Sriptella ETL, Java Machine Learning Library వంటివి డేటామైనింగ్ రంగంలోనూ Kneo base వంటి సాఫ్ట్‌వేర్‌లు ఎంటర్‌ప్రైజ్ సెర్చ్ ఇంజన్ల రంగంలోనూ పేరును సంపాదించుకొంటున్నాయి.

ఎడ్యుకేషన్‌లో సూట్‌లుగా పేరుపొందిన వాటిలో eFront, Ecompris, IUP Portfolio, Moodle, Tux Paint అనేవి ప్రాముఖ్యమైనవి. వీటిలో ఇ-ఫ్రంట్ అనేది వెబ్ ఆధారిత లెర్నింగ్ మేనేజిమెంట్ సిస్టం.

Kverbos, Kiten అనేది భాషకు సంబంధించి, K.Touch, Tux Typing, GNU Typist, Type faster Typing Tutor అనేవి టైపింగ్ సంబంధించిన సాఫ్ట్‌వేర్ సౌకర్యాలు లభిస్తున్నాయి. KGeography, KEdua అనే భౌగోళిక శాస్త్ర సాఫ్ట్‌వేర్స్, డ్రీమ్ డిఆర్ఎం రిసీవర్ అనే రేడియో సాఫ్ట్‌వేర్, UIRA అనే ఫ్లాష్ యానిమేషన్ సాఫ్ట్‌వేర్, KToon, Synfig, Pencil అనే 2డి యానిమేషన్ సాఫ్ట్‌వేర్‌లు చెప్పుకోదగ్గవి. ఆడియో ఎడిటర్స్, ఆడియోమేనేజి రంగంలో ముందే పైన చెప్పుకొన్నట్టు Audiocity మాత్రమే కాక Ardour, Bash Podder, CD-DAX - Tractor, Cdex, Grip Audio Ripper, Jack Audio Connection Kit, Jokosher, Linux Multimedia Studio, MuSE, Open Subj, Pure Data Rose Garden, Stream Ripper, Sox అన్నవి కూడా డౌన్‌లోడ్స్‌కి అందరికీ అందుబాటులో ఉన్నాయి. Eye of Grome, F-Spot, Gqview, Gthumb, Imgseak అనేవి మరికొన్ని ఇమేజ్ వ్యూయింగ్ సాఫ్ట్‌వేర్‌లు. వీడియో ఎడిటింగ్ రంగాలలో Avidemux,

> మన దేశంలో ముఖ్యంగా ఐటికి పెద్దపీట వేసిన రాష్ట్రంగా పేరుపొందిన మన ఆంధ్రప్రదేశ్‌లో ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ల వాడుక పెరగాలి. ఇంటింటి అవసరాలనుంచీ ఇ-గవర్నెన్స్ అవసరాల దాకా అన్ని రకాల స్థాయిల్లోనూ కావలసిన అన్ని రకాల సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటిని వాడటం ఆరంభించడం మొదలెట్టితే 'పైరసీ' గోల తగ్గుతుంది. అనవసర ప్రజాధన దుర్వినియోగమూ తగ్గుతుంది.

Avisynth, Cineirra, DScaler, DVDx, GNU VCD Imager, Kaltura, Kino, Kdenlive, LiVES, Mpeg2Schnitt, Virtual dub, virtual dubmod అనేవి బాగా అందుబాటులోకి వచ్చాయి. Celtx అనేది వీడియో ఫ్రీ ప్రొడక్షన్ సాఫ్ట్‌వేర్.

ఇవిగాక నెట్‌వర్కింగ్ రంగంలో RSS/Atom recorders/aggregators విభాగాలలో RSS Bandit, RSSocol, Vionna, Akregator, Sage, Liferea అనే సాఫ్ట్‌వేర్‌లున్నాయి. కమ్యూనికేషన్స్ విభాగాల్లో Video conference, AccessGrid, Asterisk, Ekiga, Free PBX, Free SWITCH, SIP Communicator, SlpX, Sirn, Speak Freely, Wengophone, YATE అనేవి లభిస్తున్నాయి. రిమోట్ యాక్సెసింగ్, నిర్వహణ విభాగంలో Free NX, Gencontrol, Open VPN, Rdesktop, Synergy, VNC, Purgos, Jrdesktop అనేవి లభిస్తుండగా, వెబ్ కామ్ విభాగంలో Dorgem, Fwink, Cheese అనేవి, Webgrabber విభాగంలో cURL, HTTrack, Wget అనేవి పోర్టల్ సర్వర్స్‌లో u Portal, Liferay, Sun Java System portal server అనేవి లభిస్తున్నాయి.

వెబ్ ఆధారితమైన ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లలో Apache అత్యంత ప్రజాదరణ పొందిన వెబ్‌సర్వర్ సాఫ్ట్‌వేర్. Apache, Jakarta, TomCat మిడిల్‌వేర్‌గా జావా అప్లికేషన్ సర్వర్ కూడా పాపులరే. AWStats, Apache Cocoon, Bookmart Sync, HTTP File Server, Lighttpd, Qcodo, Distributed ICDL Crawler, Net Kernel, Roxen Webserver, Squid Cache, Web Developer, Server Suite, XAMPP, Plone/Zope, అనేవి బాగా ప్రజాదరణ అయ్యాయి. Squirral Mail అనే మెయిల్ సర్వీస్ సాఫ్ట్‌వేర్‌ను సర్వత్రా విస్తృతంగా వాడుతున్నారు.

మిడిల్ వేర్‌గా చెప్పుకోవాలంటే Jakarta, TomCat, Apache Axis2, Apache Geronimo, Glassh Fish Application Server, JBoss Application Server, Object Web JOnAS, Smart Variables, JacORB, TAC, Webswell connect అనేవి సుప్రసిద్ధాలు.

ఇతర నెట్‌వర్కింగ్ రంగంలో ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లుగా చెప్పాలంటే, Open LDAP, JxPlorer, Open VXI, YaCy, Simple, Delicio Manager, Jonet Workwall, Sotrage IM అనేవి బాగా పాపులరౌతున్నాయి.

పాస్‌వర్డ్ నిర్వహణలో Keepass, password Safe, Ked Password Manager అనేవి, వ్యక్తిగత సమాచార నిర్వహణలో Chandler, KAddres Book, Konotes, Kontact, Konsole Kalendar, KOrganzer, Mozilla Calendar, Open Sync, Novell Evolution, Task Coach, Treeline అనేవి చెప్పుకోదగ్గవి.

బగ్ ట్రాకింగ్ విభాగంలో Bugzilla, Nontis, MindQuarry, Trac, Sharpforge Track +, Redmine లను చెప్పుకోవచ్చు. కోడ్ జనరేటర్లలో Bison, Code Synthesis XSD, XML Bean SXX, Code worker, Kodos, Phpcode Genie - ఇలా ఎన్నో ఉన్నాయి. ఇ బుక్స్ సాఫ్ట్‌వేర్లలో Open Berg Lector, Open Berg Rector అనేవి, స్క్రీన్ సేవర్లలో Electric Sheep, Flurry, Xcreen Saver, Banc అనేవి ఎక్కువగా వాడుతున్నారు. యాంటీ వైరస్‌లలో Clam AV యే కాకుండా Clam Wier, Gate way Antivirus అనేవి చెప్పుకోదగ్గవే.

ఎన్‌క్రిప్షన్ విభాగంలో Gnu PG, KG PG, AxCrypt, Neo Crypt, Seahorse, Windows Privacy Trass, Cross Crypt, Free OTFE, Tru Crypt అనేవి చెప్పుకోదగ్గవి.


ఫైర్ వార్ విభాగంలో Coyote Linux, EBox Platform, Fire starter, FW Builder, IP Filter, ipfw, IP Cop, Mono Wall, PF, Peer Guardian, pfsense, Rope, Smooth wall, Sharewall ఇలా ఎన్నో ఉన్నాయి. Astro 123 అనే ఆస్ట్రాలజీ సాఫ్ట్‌వేర్ కూడా ఓపెన్ సోర్స్‌లో లభిస్తుంది. GNUPOD అనేది ipod కు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ఇలాంటిదే gtkpod కూడా.

ఇలా చెప్పుకొంటూపోతే, దాదాపు అన్ని రంగాలలో అన్ని విభాగాలకు సంబంధించిన ఓపెన్‌సోర్స్, ఫ్రీ సాఫ్ట్‌వేర్‌లు ఎన్నో లభిస్తున్నాయి.

ఓపెన్ సోర్స్ రంగం అనే దాన్ని గురించి వివరించాలంటే, ఒక పెద్ద గ్రంథమే తయారౌతుంది. ఫ్రీ అంటే ఏదో ఫిట్టింగ్ లేకుండా ఉంటుందా అనే ఆలోచనా ధోరణి మారాలి. ఓపెన్ సోర్స్ ఉద్యమ స్ఫూర్తి ఎంతో ఉన్నతమైంది. వాణిజ్య, వ్యాపారపరమైన సాఫ్ట్‌వేర్‌లకుండే ప్రకటనల హోరు, జోరు వీటికి ఉండవు, అక్కర్లేదు కూడా. వ్యాపార పరమైన సంస్థలు తమ ఉనికిని నిలబెట్టుకోవడానికి ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ల గురించి వ్యతిరేక ప్రచారాలను సాగిస్తాయి. నిజానికి ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్‌లకు ఇంటర్నెట్‌లో ఎంతో సపోర్టు దొరుకుతుంది.

మన దేశంలో **ముఖ్యంగా ఐటికి పెద్దపీట** వేసిన రాష్ట్రంగా **పేరుపొందిన మన ఆంధ్రప్రదేశ్‌లో ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ల** వాడుక పెరగాలి. **ఇంటింటి అవసరాలనుంచీ ఇ-గవర్నెన్స్ అవసరాల** దాకా అన్ని రకాల **స్థాయిల్లోనూ కావలసిన** అన్ని రకాల సాఫ్ట్‌వేర్‌లు **అందుబాటులో ఉన్నాయి**. వాటిని **వాడటం ఆరంభించడం** మొదలెట్టితే 'పైరసీ' గోల తగ్గుతుంది. **అనవసర ప్రజాధన దుర్వినియోగమూ** తగ్గుతుంది. ఈ రీతిలో మేధావులే కాదు, మనతోటి సామాన్యులూ ఆలోచించి, ఓపెన్ సోర్స్ వైపు నడిస్తే, పది మందికి తెలియజేసి వారిని నడిపిస్తే, నేను సైతం అన్న శ్రీశ్రీ మాటలను స్థాకం చేసిన వారమౌతాము. ఐటి రంగంలో ఇప్పటికీ, ఎప్పటికీ ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం అన్నది నిజం చేసిన వారమౌతాము.

**– డా. వి.వి. వెంకటరమణ, టెక్నికల్ డైరెక్టర్, NIC హైదరాబాద్**



# వృధాగా పోయే నీటికి అడ్డుకట్ట

ఏదేని ఒక ప్రాంతంలో ఎత్తు ప్రదేశంలో పడిన వర్షపునీరు పల్లపు ప్రదేశం ద్వారా ఒక కాల్వలోనికి ప్రవేశించి, ఆ ప్రదేశంలో పడిన వర్షపు నీరు ప్రవహించటానికి ఒక ముఖద్వారం లాగా పనిచేస్తుంది. వర్షపు నీటిని కాలువ లోనికి చేర్చు పల్లపు ప్రదేశాన్నంతటినీ కలిపి 'వాటర్ షెడ్' (నీటి నిల్వ) అంటారు. భౌగోళికంగా ప్రతీ అంగుళం నేల అతా ఏదో ఒక వాటర్ షెడ్‌లోని భాగం గానే ఉంటుంది. సాధారణంగా 500 హెక్టార్ల భూమిని వాటర్ షెడ్‌గా పరిగణించి భూ సంరక్షణ, నీటి సంరక్షణ పనులను అమలు చేయాలని నిర్ణయించడమైనది.

"ఆకాశంభు నుండి శంభుని శిరంబు" అనగా పూర్వము భగీరధుడు తపస్సు చేసి ఆకాశం నుండి గంగను భూమిపైకి తీసుకువచ్చు సమయమున శివుడు తన శిరస్సునందు బంధించుట జరిగినది అని వినికిడి.

"సిరిగల వానికి చెల్లును తరుణులు పదివేవుర తిరిపెము గల వానికి ఇద్దరాండ్ర ఈశా గంగ వదులు పార్వతి చాలున్". అనగా డబ్బు ఉన్నవారు పదివేల మంది ఆడవారిని భరించగలరు. శ్మశానంలో దిరుగువానికి నీకు ఇద్దరు భార్యలా గంగ మాకు వదులుము. పార్వతి నీకు చాలున్ అని ప్రార్థించగా శివుడు తన శిరస్సు నుండి ఒక పుట ద్వారా నీటిని భూమికి తీసుకొని వచ్చుట జరిగినది. దీనివల్ల ఐఔరిజి ఖిజీఔరీరిఔదీ నిర్మూలించుట జరిగినది. మరియు పూర్వం నారద మహర్షి ధృతరాష్ట్రునకు పెద్ద పెద్ద చెరువులు, తటాకములు త్రవ్వించుట వలన నీరు నిల్వ ఉండి దేశం సస్యశ్యామలం ఆగునని సలహా ఇచ్చుట జరిగినదని వినికిడి.

వర్షపు నీటిని నియంత్రించకుంటే అది నీటి ప్రవాహంతో పాటు భూసారమును కొట్టుకెళ్ళుటయే కాక పడిన వర్షపునీరు కాలువల ద్వారా నదిలోనికి, సముద్రంలోనికి ప్రవహించి ఉపయోగం లేకుండా పోతుంది. నీటి పరివాహక ప్రాంతంలో ఉన్న మట్టి కాలువల ద్వారా చెరువుల లోనికి చేరి, చెరువు పూడికకు గురి అవుతుంది. దీనివల్ల చెరువుకు నీటి సామర్థ్యం తగ్గిపోతుంది. ఇట్లాంటి పరిస్థితుల్లో ఎత్తుప్రాంతాలను, పల్లపు ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

ఈవిధంగా భూసారాన్ని, నీటిని పరిరక్షించడానికి ఎత్తు ప్రాంతం నుండి నీటి వేగంను తగ్గించడానికి కాంటూరు కందకాలు, రాతి కట్టలు, ఇంకుడు గుంటల ద్వారా భూగర్భజలాలను అభివృద్ధి చేయటం, చెక్‌డ్యాంల నుండి మళ్ళింపు కాలువల ద్వారా అదనపు భూమిని సాగులోనికి తేవటం, చెరువులను బాగుచేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచటం జరుగుతున్నది.

**ర్యాక్ ఫిల్ డ్యాంలు:** తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం మండలం, రంప ఎర్రపాలెం, తిరుమలాయపాలెంలో వాగుకు అడ్డుగా రాతికట్టలు నిర్మించటం వలన ఎగువనున్న రాతికట్టడం పాదం దిగువనున్న రాతికట్టడం శీర్షంతో సమానముగా ఉండటం వలన భూసారం కొట్టుకుని పోకుండా అరికట్టటం జరిగింది.

**"వృధాగా పోయే నీటికి చెక్"**

ఇక్కడ గోకవరం మండలము తంటికొండ గ్రామంలో వృధాగా పోయే నీటికి చెక్ డ్యాం నిర్మించటం వలన ఎడమ ప్రక్క, కుడి ప్రక్క భూములను సాగులోనికి తెచ్చుటయే గాక రెండవ పంట కూడా పండించటం జరిగింది. గత 50 సంవత్సరాలుగా రెండవ పంట వేయలేదని లబ్ధిదారులు చెప్పారు. దీనివలన సమీప నూతులలో నీటి మట్టం పెరిగింది. పశువులకు మేత పెరిగింది. పాల దిగుబడి పెరిగింది. వాటర్ షెడ్ పనుల వల్ల భూములను సాగులోనికి తేవటం వలన కూలీల వలస తగ్గింది. రైతులు ధాన్యం పండించుట వల్ల మిల్లులకు పని పెరిగింది. ఈ వాటర్ షెడ్ మంచి సత్ఫలితాలను ఇచ్చింది.

ఇక్కడ రాజుపేట లొద్ది గంగవరం మండలంలో కాంటూరు కందకం నిర్మించటం వలన నీరు నిలువ వుండటమే గాక ఏటా పోడు ప్రాంతంలోని జీడిమామిడి మొక్కలనుండి మంచి దిగుబడి వచ్చుటయే గాక యూకలిప్టస్ మొక్కలు మంచి ఏపుగా పెరుగుతున్నాయి. ఏటవాలు ప్రాంతంలోని మొక్కలకు ఎగువభాగాన (W.A.T) water Absorption Trench నిర్మించటం వలన, నీరు భూమిలో ఇంకుటవలన చెట్లు ఏపుగా పెరుగుచున్నవి. మరియు RIDF - VI మరియు $IWDP_2$ Water Sheds లో రాతికట్టడములు సాధారణ వ్యవసాయ భూములలో ఏటవాలు తక్కువ ఉండుట వలన 50 నుండి 100 మీటర్ల ఎడములో రాతికట్టడములు నిర్మించుట వలన ప్రవాహ వేగం తగ్గి భూమిలోని నీరు ఇంకి సారవంతమైన భూమిపై పొర కొట్టుకుపోకుండా ఉండటం జరిగింది. ఉమ్మెత్త గ్రామంలో ఊట చెరువులు, ఫారం పాండుల నిర్మాణం వలన నీటి ప్రవాహ వేగం తగ్గి భూమిపై పొరలో నున్న నీరు నెమ్మదిగా పల్లపు ప్రదేశాలకు చేరుకుని దాని ద్వారా వాగులో ఎక్కువ కాలం ప్రవహించటం ద్వారా నీటిని మరింత ఉపయోగించటం జరిగింది. చెరువునందు ఎగువ భాగం నిర్మించటం వలన చెరువుకు పూడిక ప్రమాదం తగ్గటమే కాక చెరువునందు నీరు నిలువ సామర్థ్యం పెరుగుతుంది.

**వరుస చెరువులు:** గంగవరం మండలంలో జగ్గంపాలెం గ్రామంలో వీటిని నిర్మించటం జరిగింది నీటిని వాగునుండి మళ్లించి దాదాపు 13 చెరువులకు ఒక చెరువు నుండి మరియొక చెరువునకు కాలువల నీరు సరఫరా చేసి పునరుద్ధరించటం జరిగింది. తరువాత చెరువు చుట్టూ కట్టకు దూరంగా ఊజీలిదీబీనీ కటింగు చేసి నీటిని భూమిలో ఇంకింపచేసే ప్రక్రియను కూడా చేపట్టటం జరిగింది.

**ఉత్పాదకత పెరుగుదల:** భూమి యొక్క సారాన్ని పెంచి అధిక దిగుబడి సాధించటం వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుటకు దోహదపడింది. ఉత్పాదకత పెంపుదల క్రింద స్ప్రేయర్లు, విత్తనాలు సరఫరా చేయటం జరిగింది. మేలురకపు విత్తన ఉత్పత్తి, వానపాముల తయారీకి, విత్తన పొట్టేళ్ళు, విత్తన పోతుల కొనుగోలు నిమిత్తం ప్రణాళిక తయారు చేసి గ్రామ సమైక్య సంఘాలకు నిధులు ఇవ్వటం జరిగినది. వాటర్ షెడ్‌ల నిర్వహణలో కొందరికి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించటం జరిగింది.

**జీవనోపాధి అభివృద్ధి:** ఈ అంశంలో భూమిలేని పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి చిన్న చిన్న వ్యాపారాలు, కూరగాయల పెంపకం, పశువుల పెంపకం చేతివృత్తులు మొదలైన వాటిలో ప్రణాళిక తయారుచేసి గ్రామసంఘం ద్వారా స్వయం సహాయక సంఘాలకు నిధులు విడుదల చేయుట జరిగింది.

**– కె.ఎస్.ఎస్.వి. సుబ్బారావు**, ఉప పథక సంచాలకులు,
జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రత్తిపాడు

# దూర విద్యా విధానంలో 'అపార్డ్' శిక్షణ

*స్థానిక సంస్థలకు ప్రాతినిధ్యం నిర్వహించే ప్రజాప్రతినిధులు, ఆ సంస్థలలో పనిచేసే సిబ్బంది సామర్థ్యం పెంచుకోవడానికి అవకాశాలు కల్పించడం, 'అపార్డ్' ముఖ్య ఉద్దేశ్యం. ఈ లక్ష్యానికి అనుగుణంగా 'అపార్డ్' లో పంచాయితీ రాజ్, గ్రామీణాభి సంస్థలలో పనిచేసే వారికి వివిధ అంశాలపై శిక్షణలు ఇస్తారు. ఈ శిక్షణా కార్యక్రమాలు వివిధ స్థాయిలలో నిర్వహిస్తున్నారు. మూడు రకాలుగా ఈ శిక్షణ ఉంటున్నది. (1) 'అపార్డ్' ఆవరణలో నేరుగా శిక్షణ ఇవ్వడం, (2) 'అపార్డ్' ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఐదు విస్తరణ శిక్షణ సంస్థలు (Extension Training Centre) లో శిక్షణా తరగతులు నిర్వహించడం, (3) జిల్లా స్థాయిలో శిక్షకులను గుర్తించి వారి ద్వారా జిల్లా, మండల స్థాయిలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం.*

అయితే, 'అపార్డ్' శిక్షణలు నిర్వహించవలసిన వారి సంఖ్య చాలా అధికంగా ఉంది. రాష్ట్రం మొత్తం మీద సుమారుగా 2,61,000 మంది ప్రజాప్రతినిధులు, 10,000 మంది మండల స్థాయి ఉద్యోగులు, 50,000 పై చిలుకు గ్రామ స్థాయి ఉద్యోగులు వివిధ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. వీరందరికి పలు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించి సామర్థ్యం పెంపొందించవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా ఈ శిక్షణా కార్యక్రమాలను క్రమబద్ధంగా అందరూ పాల్గొనే విధంగా రూపొందించాలి.

ఈ విషయం పరిగణనలోకి తీసుకొని శిక్షణా కార్యక్రమాలను దూర విద్యా విధానంలో నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించాలి. దూర విద్య అంటే శిక్షకులు, శిక్షితులు ఒక చోట కాకుండా దూర ప్రాంతాలలో ఉండి సాంకేతిక పరిజ్ఞానం / పరికరాల సహాయంతో విద్య నేర్పే విధానం.

దూర విద్య కొరకు ఈ క్రింది విధానాలు అవలంబిస్తారు.

1. ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా
2. ఇంటర్ నెట్ ద్వారా
3. రేడియో / టెలివిజన్ ద్వారా
4. ఇంటరేక్టివ్ సిడి / డివిడి ల ద్వారా
5. మొబైల్ టెలిఫోన్ / పాకెట్ పి.సి ల ద్వారా
6. సమగ్ర దూర విద్య ప్రత్యక్ష ప్రసారం, గ్రూపు చర్చ, విద్యా సామాగ్రి సరఫరా.

73వ రాజ్యాంగ సవరణ ఫలితంగా 3 అంచెల పంచాయితీ రాజ్ సంస్థలకు జరిగే ఎన్నికలలో వార్డు సభ్యులు, సర్పంచ్, ఎం.పి.టి.సి., జడ్.పి.టి.సి.లకు ప్రత్యక్ష ఎన్నికలు తప్పనిసరి కావటంతో పంచాయితీ రాజ్ సంస్థలకు ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధుల సంఖ్య గణనీయంగా పెరిగింది. దేశవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తుండగా మన రాష్ట్రం నుండి 2.61 మంది ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

దీనిలో ఆఖరిదైన దూర విద్యా పద్ధతిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని 'అపార్డ్' నిర్ణయించడం జరిగింది. దీనికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కె.యు. బ్యాండ్ టెలివిజన్‌ను ఉపయోగించుకొని, ప్రత్యక్ష ప్రసారం, వీడియోల ద్వారాను, చర్చల ద్వారా శిక్షణా అందించటం జరుగుతుంది.

దీని కొరకు ప్రతి మండల పరిషత్తు కార్యాలయం నందు కె.యు. బ్యాండ్ ప్రసారాలు అందుకోగల టెలివిజన్ ఏర్పాటు చేయడమైంది. హైదరాబాద్ ప్రభుత్వ SAPNET నిర్వహిస్తున్న 'మన' టి.వి. లో ఒక ఛానల్‌ను దీని కొరకు కేటాయించారు. 'మన' టి.వి. స్టూడియో నుండి ఒక్కొక్క అంశంపై శిక్షణ నిర్వహింపబడుతుంది. ఒక్కొక్క రోజు ఒక కేటగిరి వ్యక్తులకు (ఉదా॥ వార్డు సభ్యులు, సర్పంచులు మొదలగువారు) శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షణాంశం పరిచయం తరువాత ఈ అంశంపై వీడియో టెలికాస్ట్ ద్వారా వివరించడం జరుగుతుంది. తరువాత ఫోనులో సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. టెలికాస్టు ముగిసిన తరువాత దీనిపై స్థానికంగా చర్చ జరుగుతుంది. స్థానిక మండల స్థాయి అధికారులు ఈ చర్చలో పాల్గొంటారు.

ప్రతి మండలంలోను ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడానికి మండల లిటరసి ఆర్గనైజర్ వంటి మండల స్థాయి అధికారిని సమన్వయ కర్తగా నియమిస్తారు. వారు ముందుగా నిర్వహించే కార్యక్రమం గురించి శిక్షకులకు తెలియచేసి వారిని మండలానికి రప్పిస్తారు. తరువాత నిర్ణీత సమయానికి 'మన' ప్రసారాలను ప్రారంభిస్తారు. వాటిని విన్న తరువాత అభ్యాసకులు టెలిఫోను ద్వారా చర్చలో పాల్గొనేలాగా సమన్వయ కర్త ప్రోత్సహిస్తారు. హైదరాబాద్ లోని రిసోర్స్ పర్సన్స్ అభ్యాసకుల అనుమానాలను నివృత్తి చేస్తారు. అది ముగిసిన తరువాత మండలంలో ఈ చర్చా విషయంపై అవగాహన కల్గిన అధికారి / రిసోర్స్ పర్సన్‌ను పిలిచి చర్చను నిర్వహిస్తారు. చర్చ ముగిసిన తరువాత ఈ విషయమై చదువుకునేందుకు విద్యా సామాగ్రి అందచేస్తారు.

ఈ విధానంలో ఇన్‌ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీలను ఉపయోగించుకొని దూర విద్య ద్వారా సమగ్ర శిక్షణ ఇవ్వడానికి అవకాశం ఉంది. దీనిలో దూర విద్యా విధానంలోని లోపాలు అంటే ముఖాముఖి శిక్షణ లేకపోవడం, అనుమానాలను నివృత్తి చేసుకునే అవకాశం లేకపోవడం వంటి వాటిని పరిష్కరించి, దూరవిద్యను మరింత సమగ్రంగా రూపొందించడం జరిగింది.

దీనివలన తక్కువ ఖర్చుతో, ఎక్కువ శ్రమతో ప్రత్యక్ష శిక్షణ, దూరవిద్యా విధానం పద్ధతులను కలిపి సమగ్ర శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటు చేస్తారు. ★



# ఆంధ్రులకు చిరస్మరణీయుడైన ఆంగ్లేయుడు

# సి.పి. బ్రౌన్

భారతదేశ చరిత్రలో ఆంగ్లపాలనా కాలం అనటం కంటే ఆంగ్లపాలకుల దోపిడీ కాలం అనటం సమంజసంగా వుంటుంది. రాజకీయ బలాన్ని మరింత లాభములకు వినియోగింపవలనన్నదే నాటి కంపెనీ ప్రభుత్వ లక్ష్యం. మరుభూములలో మంచినీటి బావులవలె కొందరు ఆంగ్లేయులు భారతీయ సంస్కృతిని, నాగరికతను అర్థం చేసుకొని మనకు మహోపకారం చేశారు. వారిలో తెలుగు ప్రజలకు సంబంధించినంతవరకు చిరస్మరణీయులు నలుగురు.



ఆనాడు దత్తమండలాలుగా పేరుగాంచిన రాయలసీమ జిల్లాల మొదటి కలెక్టరుగా, ఈ ప్రాంతంలో శాంతిభద్రతలను నెలకొల్పి, పాళెగాళ్ల ఆరాచకాలను అణచివేసి, 'మంద్రోలయ్య' గా ప్రజల మన్ననలందుకున్న వాడు సర్‌థామస్ మన్రో.

మన దేశ చరిత్రకు కావలసిన ముడి సరుకును కైఫియత్తుల రూపంలో అందించిన మహనీయుడు కల్నల్ కాలిన్స్‌మెకెంజీ.

అపారమైన గోదావరీ జలాలకు అడ్డంగా ఆనకట్ట నిర్మింపజేసి తెలుగు ప్రజలకు అన్నదాతగా విఖ్యాతుడైనవాడు సర్ ఆర్థర్‌కాటన్.

మినుకుమినుకు మంటున్న తెలుగు వాఙ్మయదీపాన్ని స్నేహసిక్తం చేసి ప్రజ్వలింప చేసిన ఆంధ్రభాషోద్ధారకుడు సి.పి.బ్రౌన్.

ఈ నలుగురు కారుమేఘాల్లో మెరుపులాంటి మహనీయులు.

ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తండ్రి రెవరెండ్ డేవిడ్ బ్రౌన్ క్రైస్తవ మత ప్రచారకుడిగా 1786 లో కలకత్తా వచ్చాడు. హిందూ మతాచారాలను అవగతం చేసుకొనే లక్ష్యంతో భారతీయ భాషలను నేర్చుకున్నాడు. ప్రాచ్యభాషా సంస్కృతులపట్ల ఆదరాభిమానాలు కలవాడు డేవిడ్ బ్రౌన్.

డేవిడ్ బ్రౌన్, కౌలే దంపతుల రెండవ కుమారుడిగా సి.పి. బ్రౌన్ 1798 నవంబరు 10వ తేదీన కలకత్తాలో జన్మించాడు. తండ్రి మరణం తర్వాత బ్రౌన్ కుటుంబం ఇంగ్లాండుకు వెళ్ళిపోయింది. ఇండియాలో, ఈస్టిండియా కంపెనీ ఉద్యోగానికి మొదటి మెట్టుగా బ్రౌన్‌ను లండన్ (హెర్ట్‌ఫర్డ్)లోని హెయిల్ బరీ కాలేజీలో చేర్పించారు. ఈ కాలేజీలో సంస్కృతం బోధించేవారు. సంస్కృతంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 'బంగారుపతకాలు' యిచ్చేవారు. ఆ పతకం అంచు చుట్టూ "తత్ సుఖం సాత్వికం ప్రోక్తం ఆత్మబుద్ధి ప్రసాదజం" అన్న సంస్కృత సూక్తి ఒకవైపు, మరోవైపు 'శ్రీవిద్యా వరాహ' అని చెక్కబడి వుండేది. ఆవిధంగా బ్రౌన్ సంస్కృతాభ్యాసం సాగించి బంగారు పతకం పొందాడు.

కంపెనీ ప్రభుత్వం బ్రౌన్ సోదరులిద్దరినీ ఎన్నుకొని బెంగాల్ సర్వీసుకు, మద్రాసు సర్వీసుకు ఎంపిక చేసింది. తెలుగు వారి అదృష్టం కొద్దీ సి.పి. బ్రౌన్ మద్రాసుకు కేటాయింపబడ్డాడు.

1817లో ఆగస్టు 4వ తేదీన బ్రౌన్ మద్రాసులో కాలుపెట్టాడు. అప్పటికి ప్రపంచంలో తెలుగు భాష ఒకటి వుంది అనేది కూడా అతనికి తెలియదు. అప్పటికాతని వయసు పందొమ్మిదేళ్ళు. ఫోర్ట్‌సెంట్ జార్జి కాలేజీలో శిక్షణ కోసం చేరాడు. వెలగపూడి కోదండరామ పంతులు వద్ద తెలుగు అక్షరాలు నేర్చుకొన్నాడు. పదహారు నెలల్లో తెలుగులో మంచి ప్రావీణ్యం సంపాదించాడు. తెలుగు నేర్పే పండితులకు ఇంగ్లీషు బొత్తిగా తెలియని రోజులివి.

1820లో సర్ థామస్ మన్రో మద్రాసు గవర్నరుగా చేరాడు. కంపెనీ ఉద్యోగులందరూ దేశ భాషలలో ప్రావీణ్యం సంపాదించాలనీ, ప్రజల భాషలోనే ప్రభుత్వ వ్యవహారాలను సాగించాలని ఆదేశించాడు. మన్రో తన 'కాన్వొకేషన్' ఉపన్యాసంలో చేసిన ప్రబోధం బ్రౌన్ మనసులో మంత్రోపదేశంగా నాటుకొన్నది.

1820 ఆగస్టులో బ్రౌన్ కడపలో ఉద్యోగ జీవితం ప్రారంభించాడు. కడప కలెక్టరుకు అసిస్టెంటుగా వుండేవాడు. అప్పటి కలెక్టర్ హన్‌బరి తెలుగులో అనర్గళంగా మాట్లాడేవాడు. ఆయనలాగా మాట్లాడాలని నిశ్చయించుకున్నాడు బ్రౌన్.

1820-22 చివరి వరకు కడపలో పనిచేశాడు. కొంతకాలం మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునల్వేలి మున్నగు చోట్ల పనిచేశాడు. 1826-29 మధ్య కడపలో మరోసారి ఉద్యోగం చేశాడు.

తెలుగు సాహిత్యానికి సుక్షేత్రమైన కడపలో ప్రధాన కార్యస్థానాన్ని నెలకొల్పాడు. ఆయన పలుచోట్ల పని చేసినా ఎక్కడా స్థిరాస్తి సంపాదించలేదు. కడపలో పెద్ద బంగళా, తోట కొన్నాడు. అప్పట్లో అతని వేతనం 516 వందలకు మించదు. బంగళాలో పెద్ద గ్రంథాలయం నెలకొల్పాడు. సొంత డబ్బుతో పండితులను నియమించాడు. బంగళాను 'సాహిత్య కర్మాగారం' గా రూపొందించాడు.

అవిద్య ఆకాండతాండవం చేస్తున్న కాలమది. చదుకుకొన్న తెలుగు యువకులు చాలా అరుదుగా వున్న కాలమది. 1821లో కడపలో రెండు బళ్ళు పెట్టాడు. ఉచితంగా తెలుగు, హిందూస్తానీలలో చదువు తెప్పించాడు. ఆ బళ్ళలో దేశీయ ఉపాధ్యాయులను నియమించాడు. విద్యార్థులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించాడు.

కడపలోని బంగళా, తోట వ్యవహారాలన్నింటినీ బ్రౌన్‌కు అత్యంత విశ్వాస పాత్రుడైన అయోధ్యాపురం కృష్ణారెడ్డి చూచుకొనేవారు. బ్రౌన్ ఎక్కడ పనిచేస్తున్నా కడపలోని బంగళా, తోట గ్రంథ పరిష్కరణ, గ్రంథ సేకరణ మున్నగు విషయాలను అయోధ్యాపురం కృష్ణారెడ్డి ద్వారా జాబుల మూలంగా తెలుసుకొనేవాడు.

మచిలీపట్నంలో కూడా రెండు పాఠశాలలను ప్రారంభించాడు. అక్కడ కూడా ఉచిత భోజన వసతి కల్పించాడు.

1824లో అచేదుబాయ్ వ్రాసిన "హిందూ మేనర్స్, కస్టమ్స్ అండ్ సెర్మనీస్" పుస్తకం చదువుతుండగా వేమన ప్రస్తావన కన్పించింది. వేమన పట్ల శ్రద్ధ పెరిగింది. వేమన పద్యాలు గల తాటాకు ప్రతులెన్నో తెప్పించాడు. మచిలీపట్నం కోర్టు పండితుడు తిప్పాభట్ల వెంకట శివశాస్త్రి, వఠ్యం అద్వైత బ్రహ్మశాస్త్రి ఆ దశలో సాహిత్య విద్యా గురువులయ్యారు. వేమన పద్యాలకు అర్థతాత్పర్యాలు బోధించారు. తెలుగు వ్యాకరణ, ఛందస్సూత్రాలు నేర్చుకొన్నాడు బ్రౌన్.

1825లో రాజమండ్రికి బదిలీ అయి ఆంధ్ర మహాభారతం చదవసాగాడు. అప్పకవీయం, కవిజనాశ్రయం మున్నగు వాటిని జీర్ణించుకున్నాడు. తెలుగు భాషా సాహిత్యాల అధ్యయనం ముమ్మరంగా సాగించాడు. అగ్గి పురుగులకు ఆహుతి కానున్న తెలుగు కావ్యాల వ్రాత ప్రతులను సేకరించాడు. కొంత డబ్బుతో పండితులను, వ్రాయసగాళ్ళను పెట్టి కావ్య పరిష్కరణ, శుద్ధప్రతులు తయారు చేయించాడు. ఆంధ్ర మహాభారతాన్ని, భాగవతాన్ని పరిష్కరింప చేసి అచ్చు వేయించినవాడు బ్రౌన్. 'నిలువ నీడ లేకుండా పోయిన తెలుగు సరస్వతిని ఆహ్వానించి, తన బంగళాలో ఒక సాహిత్య పర్ణశాల ఏర్పరచి, ఆ వాగ్దేవిని నిండు ముత్తైదువ లాగా నడయాడేటట్లు చేయగలిగాడు బ్రౌన్' అన్నాడు పరిశోధక సాహసి బంగోరె.

తెలుగుదేశాన్ని ముఖ్యంగా రాయలసీమను కృంగదీసిన కరువులెన్నో వచ్చాయి. వాటిలో ధాత కరువు (1876-77) అంతకుముందు వచ్చిన నందన కరువు (1832-33) మహాఘోరమైనవి. నందన కరువునే 'గుంటూరు కరువు'గా చరిత్రకారులు చిత్రించారు. కరువు పరిస్థితులను గురించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వ్రాసిన జాబులోని పదజాలం ప్రభుత్వానికి నచ్చలేదు. కరువు (ఫ్యామిన్) అన్న పదానికి బదులుగా 'కొరత' అని వ్రాయమన్నారు. కరువు కాలంలో గుంటూరు జిల్లాలో ఎన్నో గంజి కేంద్రాలు ఏర్పాటు చేయించి ప్రజలను ఆదుకొన్నాడు.

1835-38 మధ్య సెలవుపై లండన్ వెళ్ళాడు. అక్కడ కూడా విశ్రాంతి లేకుండా తెలుగు భాష కొరకు శ్రమించాడు. 'ఇండియా హౌస్ లైబ్రరి'లో గుట్టలుగా పడివుండిన 2106 దక్షిణ భారత భాషల గ్రంథాల (లిఖిత ప్రతులు) ను మద్రాసు గ్రంథాలయానికి పంపాడు. తిరిగి వచ్చిన తర్వాత వసుచరిత్ర - మనుచరిత్రలకు వ్యాఖ్యాలు వ్రాయించాడు. కళాపూర్ణోదయం, పల్నాటి వీర చరిత్ర మున్నగు 25 ప్రబంధాలను పరిష్కరింపజేశాడు. సంస్కృత గ్రంథాల సేకరణ, పరిష్కరణ చేశాడు.

దాదాపు 2 వేల వేమన పద్యాలను సేకరించి వాటిలో 693 పద్యాలను ఇంగ్లీషులోకి అనువాదం చేసి అచ్చు వేయించాడు. అలా వేమన పద్యాలకు ప్రపంచంలో విస్తృత ప్రచారం కావించాడు.

ఇదంతా పండిత భాషకు సంబంధించిన కృషి. ప్రజా భాషకు మరింత ఎక్కువ కృషి చేశాడు. ప్రజల నోళ్ళలో నానుతూ వచ్చిన చాటువులను, సామెతలను, కథలు, గాథలు, పలుకుబడులను సేకరించాడు. తెలుగు నేర్చుకోదలచిన ఆంగ్లేయుల కోసం ఎన్నో వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు వ్రాశాడు. అన్నిటికన్నా మిన్నగా చెప్పవలసిన పని, నిఘంటు నిర్మాణం. తెలుగు-ఇంగ్లీషు, ఇంగ్లీష్ తెలుగు నిఘంటువులు వ్రాశాడు. ఈనాటికీ అవి ప్రామాణికంగా వున్నాయి. జిల్లా నిఘంటువు వ్రాశాడు. తెలుగు సాహిత్యం గురించి శిల్పము, జ్యోతిష్యము, కలిశకం, హిజరి మున్నగు వాటిపై పెక్కు వ్యాసాలు వ్రాశాడు. రాజుల యుద్ధము అను అనంతపురం చరిత్ర తాతాచారి కథలు, పంచతంత్ర కథలు యిలా ఎన్నో రచనలు చేశాడు.

బ్రౌన్‌కు ఆనాటి పండితులు, యితరులు వ్రాసిన జాబుల సంపుటాలు 20కి పైగా వున్నాయి. ఒక్కొక్క సంపుటంలో 400 పేజీలున్నాయి. ఇవన్నీ మద్రాసు ఓరియంటల్ మేన్యుస్క్రిప్టు లైబ్రరీలో వున్నాయి. వీటిలో విలువైన చారిత్రక విషయాలున్నాయి.

ప్రతి పైసా కూడబెట్టి తన కింద పనిచేసే పండితులకు నెలనెలా జీతాలిచ్చేవాడు. ఆర్థికంగా కటకటలాడుతున్నా పుస్తకాల సేకరణ, ప్రచురణ పథకాలను నెలనెలా వందలు ఖర్చు చేసేవాడు. చివరికి 60 వేల రూపాయలు అప్పులు చేశాడు. ఇందులో సగం వడ్డీ. ఇదంతా తెలుగు భాషోద్ధరణ కోసమే. చివరి దశలో అప్పులన్నీ తీర్చాడు.

బ్రౌన్ మానవతావాది. ప్రతి నెలా 100 - 130 మంది గుడ్డి, కుంటి వారికి సాయం చేసేవాడు. అప్పులు చేసి జైలుపాలైన పదకొండు మందికి 355 రూపాయలిచ్చి విడిపించాడు. ఒక దశలో నెలకు సగటున రూ. 500 రూపాయలు దానధర్మాలకు ఖర్చు చేసేవాడు. కడపలో జరుగనున్న సహగమనాన్ని ఆపు చేయించాడు.

ఆంధ్ర సాహిత్యాన్ని ప్రజ్వలింపచేసిన బ్రౌన్ దొర సేవను ప్రశంసిస్తూ, నాటి పండితుడు. అద్వైత బ్రహ్మశాస్త్రి యిలా అన్నాడు.

"సరస్వతికి ప్రస్తుతమందు తమరు ఒకరే నివాసస్థానముగా కనబడుతున్నారు. ఎక్కడ ఏ ఏ విద్యలు దాచబడి వున్నవో అవి అన్నీ తమంతట తామే తమ సన్నిధికి వస్తూ వున్నవి. . . తమరు పుచ్చుకొన్న ప్రయాసల వల్ల తేలిన పరిష్కారగ్రంథములు అకల్పాంతమున్ను తమ యొక్క కీర్తిని విస్తరిస్తూ వుంటవి."

కడపలో బ్రౌన్ నివసించి, సాహిత్యయజ్ఞం జరిపిన భవనం, మొండి గోడలతో వున్నప్పుడు, ఆరుద్ర, బంగోరెల విన్నపం మేరకు 1976లో కలెక్టర్‌గా వుండిన డాక్టర్ పి.యల్. సంజీవరెడ్డి, బ్రౌన్ బంగళా శిథిలాలున్న స్థలాన్ని, బ్రౌన్ మెమోరియల్ ట్రస్టుకు ఉచితంగా ఇప్పించారు. స్థలదాత సి.కె. సంపత్‌కుమార్, కార్యదర్శి జానమద్ది హనుమచ్ఛాస్త్రిలను భవన నిర్మాణానికి ప్రోత్సహించారు.

1987 జనవరి 29వ తేదీన, కలెక్టర్ జంధ్యాల హరినారాయణగారు శంకుస్థాపన చేశారు. 1992లో భవనం ఏర్పడింది. ఎందరో దాతల నుండి విరాళాలతో ఈ కృషి సాగింది. కలెక్టర్ కె.వి. రమణాచారి ప్రభుత్వం నుండి రూ. 7 లక్షల ఆర్థిక సహాయం అందించారు.

క్రమక్రమంగా ఎదిగిన, బ్రౌన్ గ్రంథాలయాన్ని 2005లో ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి దర్శించి, కార్యదర్శి హనుమచ్ఛాస్త్రిని అభినందించారు. తననేమి చేయమంటారని అడిగారు.

వయోభారం, నిర్వాహణకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిర్వహణ కోసం దీనిని నిలబెట్టమని విన్నవించారు. ముఖ్యమంత్రి సంతోషంగా ఇక ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఏటా రూ. 30 లక్షలు గ్రాంటు మంజూరు చేశారు.

నాటి గ్రంథాలయం, నేడు కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం గొడుగు కింద సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంగా పేరు మార్చుకొంది.

ఈనాటికి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో దాదాపు 40 వేల గ్రంథాలున్నాయి. మెకంజీ కైఫీయత్తుల 5 సంపుటాలు ప్రచురింపబడినాయి. ఈ గ్రంథాలయ సేకరణలో పెక్కు తాళపత్ర గ్రంథాలు, వ్రాతప్రతులు, తామ్రపత్రాలు, పురాతన నాణెములు చోటు చేసుకున్నాయి.

తెలుగు భాషాజీవి సి.పి బ్రౌన్ సంస్మరణ చిహ్నంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏకైక గ్రంథాలయం కడపలోని సి.పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం.

**- జానమద్ది హనుమచ్ఛాస్త్రి**

ఆయన ఆంధ్ర, కన్నడాలు ఎంతో సమగ్రంగా అధ్యయనం చేసిన పండితోత్తముడు. అంతకు మించి మంచి పరిశోధకుడు కూడా. మహాపురుషుల జీవితాల్ని – వారి ఆదర్శాల్ని భావితరాలు మరచిపోని విధంగా రసవత్తరమైన సన్నివేశాల్ని వారి "సుప్రసిద్ధుల జీవిత విశేషాలు" గ్రంథంలో ఆవిష్కరించారు. సి.పి. బ్రౌన్ పేరు వినగానే తెలుగు వారికి గుర్తుకొచ్చేది ఆయన పేరే. కడపలో ఆయన కృషితో నెలకొల్పిన సి.పి. బ్రౌన్ గ్రంథాలయం ఈ రోజు ప్రపంచంలోని ఎందరినో ఆకర్షిస్తున్నది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సైతం లేని గ్రంథాలు బ్రౌన్ గ్రంథాలయంలో వున్నాయంటే దానికి వెనుక కనుపించేది ఆయన అకుంఠిత దీక్ష, కార్యదక్షత. తెలుగుభాషా, సాహిత్య వికాసానికి, అక్షరాస్యుల్లో పఠనాభిలాషను పెంపొందించడానికి ఆయన చేస్తున్న స్వచ్ఛంద కృషికి చేతులెత్తి నమస్కరించాల్సిందే. తెలుగుభాషకు బ్రౌన్ ప్రాణంపోస్తే – బ్రౌన్‌కు ప్రాణం పోసింది ఈయనే. ఆంధ్రజాతికి అందిన అపూర్వవరం ఆయన. ఆయన కృషితో ఆవిర్భవించిన సి.పి. బ్రౌన్ గ్రంథాలయం ముమ్మాటికీ తెలుగు భాషామతల్లి కంఠాభరణం అనడం అతిశయోక్తి కాదు. పుట్టటం, గిట్టడం సహజం. పుట్టినందుకు ఏదో సాధించాలన్న కృషీవలురే మహనీయుల జాబితాలో చోటు సంపాదించుకుంటారు. నేడు కనుపించకపోయినా – రేపటి మహనీయుల విశేషాల పుస్తకాల్లో మాత్రం ఆయన పేజీ ఒకటి భావితరాల్లో తప్పక దర్శనమిస్తుంది.

# అక్షరాల వత్తులను వెలిగిస్తున్న జానమద్ది హనుమచ్ఛాస్త్రి

తెలుగుభాషకు వెలుగులిస్తున్న నిజమైన "తెలుగు సూర్యుడు" ఆయన. ఆయనే జానమద్ది హనుమచ్ఛాస్త్రి. తన గతంలోకి తొంగిచూసి వెల్లడిచేసిన జ్ఞాపకాల నీడలు ఆయన అక్షరాల్లోనే...

'అక్షరాల వత్తి ఆరిపోతే విశ్వమంతా గాఢాంధకారమవుతుంది. అదే అసలైన ప్రళయం' అన్నారు సి.పి. బ్రౌన్ మహాశయుడు. నా జీవితంలో నేను చేసిన వాటిలో శాశ్వతంగా గుర్తుండిపోయే ఓ మంచి పని ఆయన చెప్పిన ఆ అక్షరాల వత్తిని వెలిగించడం. ఆ అక్షరదీపం... సి.పి. బ్రౌన్ స్మారక గ్రంథాలయం. అసలు ఆ ఆలోచనకు స్ఫూర్తి గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారయితే, నన్ను ప్రోత్సహించిన మహానుభావులు ఆరుద్ర, బంగోరె. ఒకసారి వారిద్దరూ కడపకు వచ్చినపుడు శిథిలావస్థలో వున్న బ్రౌన్ బంగళాను చూసి చాలా బాధపడ్డారు. ఆయన గుర్తుగా ఏదో ఒకటిచేయాలని నన్ను ప్రేరేపించారు. ఆ తర్వాత మద్రాసులో బ్రౌన్ వసంతోత్సవాలు జరిగినపుడు నా అభిప్రాయం బలపడింది. ఇక్కడికి వచ్చాక బ్రౌన్ మెమోరియల్ ట్రస్టు తరపున ఎంతో కృషి చేసి 1987లో లైబ్రరీ నిర్మాణానికి పునాది వేయగలిగాం. రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి జంధ్యాల హరినారాయణ అప్పట్లో కడపజిల్లా కలెక్టరుగా వుండేవారు. ఆయన గ్రామీణక్రాంతి పథకం కింద ఈ గ్రంథాలయం కోసం రూ.3.50 లక్షలు ఇచ్చి మమ్మల్ని ప్రోత్సహించారు. ఆ తర్వాత వచ్చిన ప్రతి కలెక్టరూ గ్రంథాలయం కోసం ఆర్థికంగా సాయం అందించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది. విద్యార్థుల గురించి... జిల్లాలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థీ దీని నిర్మాణం కోసం ఒక్కోరూపాయి చొప్పున రూ.25 వేలు పోగేసి ఇచ్చారు. ఇలా అందరి సాయంతో 1992 నాటికి భవన నిర్మాణం పూర్తయి పాఠకులకు అందుబాటులోకి వచ్చినా...1995 నవంబరు 23న స్వాతంత్ర్య సమర యోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య ఆ పుస్తకాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ రోజున ఆ గ్రంథాలయం 42 వేల పుస్తకాలతో సరస్వతీ మందిరంగా విశ్వవిద్యాలయ పరిశోధన కేంద్రంగా రూపుదిద్దుకున్న క్రమంలో ఎందరో సహకరించారు. వారందరికీ రుణపడి వున్నాను.

ఆంధ్రా కర్ణాటక సరిహద్దులో ఉన్న 'జానమద్ది' మా ఊరు. రెండు రాష్ట్రాల ప్రభావం ఉండే ప్రాంతం కావడంతో అక్కడి ప్రజలు తెలుగు, కన్నడం రెండు భాషలు మాట్లాడగలిగే వారు. ఉపాధి కోసం మా తాతగారు అనంతపురం జిల్లా రాయదుర్గం వచ్చి స్థిరపడ్డారు. అక్కడే 1926 సెప్టెంబరు 5న జన్మించాను. మా తల్లిదండ్రులు సుబ్రహ్మణ్య శాస్త్రి, జానకమ్మ. ఆ ఊళ్లోని వీరభద్రస్వామి ఆలయంలో నడిపే వీధిబడిలో నా చదువు మొదలైంది. నెలకు అర్ధరూపాయి ఫీజు. ఇసుకలో ఓనమాలు దిద్దే వాళ్ళం.. ఇక వాచకాల సంగతి అడిగేదేముంది? మా మాస్టారు తెల్లకాగితాలపై రాసిచ్చిందే పాఠ్య పుస్తకం. మూడో తరగతి తర్వాత ప్రభుత్వ పాఠశాలలో చేరి ఎస్.ఎస్.ఎల్.సి వరకూ చదివాను. చిన్నప్పటి నుంచి జ్ఞాపక శక్తి ఎక్కువ. దానికి తోడు నాకు కన్నడం బాగా రావడంతో... నేను ఆరోతరగతిలో ఉండగానే ఎనిమిదో తరగతి పిల్లలకు బోధించమనేవారు. హైస్కూలులో చదువుతున్నపుడే మా చరిత్ర ఉపాధ్యాయుడు నేత్రపల్లి సంజీవరావు దేశ నాయకుల గురించి చెప్పేవారు. సాయంత్రం కాగానే కమ్యూనిస్టు నేత నిప్పాణి రంగారావు (సినీనటి జమున బాబాయి) వచ్చి స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించి ఉపన్యాసాలు ఇచ్చేవారు. ఆయన బోధనలకు ఆకర్షితులమై బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కరపత్రాలు పంచేవాళ్ళం. 'డూ ఆర్ డై' క్విట్ ఇండియా అనే నినాదాలతో కొండరాళ్లను నింపేసే వాళ్లం.

ఎస్.ఎస్.ఎల్.సి. అయ్యాక నేను కోరుకున్న సైన్స్ గ్రూపులో సీటు రాలేదు. ఆర్ట్సులో చేరడం ఇష్టంలేదు. దాంతో... మా మేనమామ భాగస్వామిగా ఉన్న 'విన్సెంట్ టూరింగ్ టాకీసు'లో అసిస్టెంటు మేనేజరుగా ఉద్యోగంలో చేరాను. భోజనంపెట్టి 20 రూపాయలు జీతం ఇచ్చేవారు. అయితే... సినిమాలకు దగ్గరగా ఉంటే చెడిపోతానన్న భయంతో ఆర్నెల్ల తర్వాత నన్ను బళ్ళారిలోని సెకండరీ ట్రైనింగ్ స్కూల్లో ఉపాధ్యాయ శిక్షణలో చేర్పించారు. మరి ఆ ఊళ్ళో ఉండటం ఎక్కడ? ఆ వూరి ప్రముఖుడు భాస్కరాచార్య రామచంద్రస్వామి దగ్గర ఆయుర్వేదం నేర్చుకొనే మిషతో ఆయన ఇంట్లో ఆశ్రయం పొందాను. వారింటికి ప్రముఖ రంగస్థల నటుడు బళ్ళారి రాఘవ తరచూ వచ్చేవారు.

ఆయనతో పరిచయ ప్రభావం వల్ల నాటకాల వైపు వెళ్లా. రాఘవగారు దశరథుడిగా నటించిన 'పాదుకా పట్టాభిషేకం'లో చిన్నవేషం వేశాను. 'చంద్రగుప్త' అనే మరో నాటకంలో ఆడవేషం 'ముర'వేశా. కానీ నాటకాల వల్ల నా ఏకాగ్రత దెబ్బతినలేదు. రెండేళ్లలో ట్రైనింగ్ పూర్తి చేశాను. ఎస్జీటీలో మంచి మార్కులే వచ్చాయి. ఉద్యోగమూ అక్కడే దొరికింది. 30 రూపాయలు జీతం. వెంటనే చేరాను.

తెలుగుతో పాటు కన్నడం బాగా రావడంతో నన్ను బళ్లారి జిల్లా కూడ్లిగి తాలూకాలో కన్నడ పాఠశాలల పర్యవేక్షకుడిగా నియమించారు. ఆ సమయంలోనే నా జీవితంలో మేలిమలుపు అన్నదగ్గ సంఘటన జరిగింది. అది.. స్వాతంత్రోద్యమంలో జైలు కెళ్లిన దేశభక్తిపరుడూ పత్రికా సంపాదకుడూ అయిన గాడిచర్ల హరిసర్వోత్తమరావుతో పరిచయం. రాయల సీమలోనే ఎం.ఎ పాసయిన మొదటి వ్యక్తి ఆయన. గ్రంథాలయ ఉద్యమం కోసం బళ్లారి ప్రాంతానికి వచ్చిన గాడిచర్ల వారి వెంట గ్రామాల్లో తిరుగుతూ ఆయన ప్రసంగాలను కన్నడంలోకి అనువదించే వాడిని. నాకు గ్రంథాలయాల పట్ల ఆసక్తి ఏర్పడటానికి ఆ మహనీయుడే స్ఫూర్తి. ఓ వ్యాన్‌లో చిన్న ప్రొజెక్టరు, ఫిల్ముతో ఆయనతో కలిసి ఊరూరా తిరిగిన ఆ ఎనిమిది రోజులనూ నా జీవితంలో మర్చిపోలేను. ఆ తర్వాత దర్శి, గుంటూరు, నెల్లూరు, బాపట్ల ప్రాంతాల్లో స్కూళ్ల ఇన్‌స్పెక్టరుగా పనిచేశాను. బాపట్ల ప్రాంతాల్లో స్కూళ్ల ఇన్‌స్పెక్టరుగా కడప డిఈవో కార్యాలయానికి బదిలీపై వచ్చాను. కడప జిల్లాలో ఉన్నప్పుడే... నేను మరిచిపోలేని మరో సంఘటన జరిగింది. 1964లో తాళ్లపాక గ్రామంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఏర్పాటు చేయాలని ఆ ఊరివారు నన్ను అడిగారు. పదకవితా పితామహుడైన అన్నమాచార్యులవారికి గుడి కట్టిస్తే వాళ్ల ఊళ్లో బడి కట్టిస్తానని షరతు పెట్టాను. సాధు వెంకట కృష్ణయ్య అనే ఆసామీ అప్పటికప్పుడు అందుకు తాను నూటపదహార్లు ఇస్తానని ముందుకు వచ్చారు. అప్పుడు గీసిన అన్నమయ్య చిత్రాన్ని బెజవాడ గోపాలరెడ్డి ఆవిష్కరించారు. అది నాకెంతో సంతృప్తి నిచ్చిన విషయం. చిత్రలేఖకుడు మైనంపాటి సుబ్రహ్మణ్యం.

1973న చిత్తూరుజిల్లా రచయితల సభలు జరిగినపుడు దానికి హాజరైన కథకుడు పి. రామ కృష్ణారెడ్డి, కడపలో మనం మాత్రం ఎందుకు సంఘం పెట్టకూడదన్నారు. అలా ఆవిర్భవించిందే కడప జిల్లా రచయితల సంఘం. తొలుత నేను ఆ సంఘానికి కార్యదర్శిని. సంఘం తరపున మూలనిధి ఏర్పాటు చేసుకుని సాహిత్య సభలను ఘనంగా నిర్వహించే వాళ్లం. అలా మొదటిసారి 1973 ఆగస్టులో రెండు రోజుల పాటు కడప జిల్లా రచయితల మహాసభలు అత్యంత వైభవంగా నిర్వహించాం. 1973 నుండి 83 దాకా ఆ సంఘానికి కార్యదర్శిగా, అధ్యక్షునిగా నా సేవలందించాను. ఆ సమయంలో ఎందరో సాహితీ ప్రముఖులతో పరిచయ భాగ్యాలు కలిగాయి. కరుణశ్రీ, బోయిభీమన్న, దాశరథి, పురిపండా అప్పలస్వామి వంటి సాహితీ దిగ్గజారు మా రచయితల సంఘం నిర్వహించిన సభ (1976) లో కొలువుదీరడం కన్నుల పండగ కాక మరేమిటి?

1979 లోనో 80 లోనో ... కడప రచయితల సంఘం తరపున కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారికి సత్కారసభ ఏర్పాటు చేశాం. ఆ సమయంలో... రాయవరం గ్రామానికి చెందిన రైతు బైరపురెడ్డి నారాయణరెడ్డి నన్ను కలిశారు. అయిదో తరగతి వరకు చదివిన ఆయన తాను రాసిన 'రాయలసీమ రైతు' కావ్యానికి విశ్వనాథ వారి చేత ముందుమాట రాయించాలని కోరారు. దానికేముంది తీసుకెళ్లవచ్చు గానీ... విశ్వనాథవారు కోపిష్టనీ, అహంకారి అనీ విన్నాను. సరే తటపటాయిస్తూనే బంగ్లాకు తీసుకెళ్లా. ఆ కావ్యాన్ని ఆయన కాసేపు అటూ ఇటూ తిప్పి కొన్ని పేజీలు చదివారు. తరువాత 'రాసుకో' అంటూ ఓ పదినిమిషాల పాటు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. నారాయణరెడ్డి ఎంతగానో సంబరపడి పోయాడు. నేనయితే ఆశ్చర్యపోయాను. ఇక ఉండబట్టలేక... 'నేను మీ గురించి మరో రకంగా విన్నాను స్వామీ' అంటే, దానికాయన 'నాఖర్మ ఏం చేయమంటావు? అయినా... అయిదో తరగతి చదివిన రైతు ఇలాంటి కావ్యం రాయడమే గొప్ప. దాంట్లో యతిలేదు, ఛందస్సు లేదు అనడం తప్పు' అన్నారు. ఎంత మంచితనం! ఇదే సందర్భంలో కడప సీ.ఎస్.ఐ. హైస్కూలులో జరిగిన ఓ కార్యక్రమానికి విశ్వనాథ హాజరయ్యారు. అపుడు అక్కడి విద్యార్థులు తెలుగు పద్యాలు చెప్తే ఆనందపడిపోయి... పద్యం చెప్పిన ప్రతి విద్యార్థికీ పది రూపాయల చొప్పున ఇచ్చారు. పిల్లలకు ఇలా నేర్పాలయ్యా' అంటూ ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయునికి శాలువ కప్పి సత్కరించారు. చాలా మందికి తెలీని మరో విషయం ఏమిటంటే... విశ్వనాథ వారు కొంత మంది ముస్లిం విద్యార్థులకు కూడా డబ్బిచ్చి చదివించేవారు. అదీ వారి గొప్పదనం.

1984లో సాహిత్య అకాడమి సభ్యత్వానికి 'మల్లెమాల' వేణుగోపాలరెడ్డి నేనూ పోటీచేశాం. ఓట్ల కోసం అంతకుముందు పోటీచేసిన వారిని కలవాల్సి రావడంతో, ఎం.ఎస్ రెడ్డిగారు నన్ను వెంటబెట్టుకొని భానుమతి, బాపు, రమణ, గొల్లపూడి, ఎ.ఎస్.రామన్, మోదుకూరి జాన్సన్ వంటి ప్రముఖులకు పరిచయం చేశారు. అలాగే...1953 నాటికే రాయదుర్గంలో నాకు పుట్టపర్తి నారాయణాచార్యులు గారితో పరిచయమైంది. సి. నారాయణరెడ్డి నన్ను 'బ్రౌన్ శాస్త్రి' అని ఆప్యాయంగా పిలుస్తారు. ఎంపి ల్యాడ్స్ కింద ఆయన మంజూరు చేసిన రూ.10 లక్షలతోనే గ్రంథాలయంలో ఓ అంతస్తు కట్టాం. రాయలసీమలో మరుగున ఉండిపోయిన కవుల చరిత్ర వెలుగులోకి తెద్దామనే ఆశయంతో 'మా సీమ కవులు' రాస్తే నా ప్రయత్నాన్ని రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ అభినందించారు. ఇలా ఎందరో మహానుభావులు నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించడం నా అదృష్టం.

నా సాహితీ వ్యాసంగం విషయానికొస్తే... తెలుగు, ఇంగ్లీషు, కన్నడ పత్రికలన్నింటిలో కలిపి నేను రెండు వేలకు పైగా వ్యాసాలు రాశాను. 25 పుస్తకాలు ప్రచురించబడినాయి. 1984లో ఏపీ సాహిత్య అకాడమీ సభ్యుడిగా ఎన్నికయ్యా. నాకు వెలుగుబాటు చూపిన మహనీయుడు గాడిచర్ల జ్ఞాపకార్థం 'గాడిచర్ల ఫౌండేషన్' స్థాపించాను. దాని తరపున ఏటా సెప్టెంబరు 14న ఆయన జయంతి సందర్భంగా... పత్రికా రచన, సంఘసేవ రంగాల్లో కృషి చేస్తున్న ప్రముఖులను సన్మానిస్తున్నాం. కాళోజీ, వావిలాల, వెలగా వెంకటప్పయ్య, పొత్తూరి వంటి వారు ఈ సత్కారాన్ని అందుకొన్న వారిలో వున్నారు. చదవటం నాకిష్టమైన వ్యాపకం. ఏనాడూ ఎవరి దగ్గర చేయిజాచలేదు. నాకున్నదాంట్లోనే పేద విద్యార్థులకు సాయం చేశాను. నా భార్య పేరు సుబ్బరత్నమ్మ. పిల్లలు కూడా జీవితంలో బాగానే స్థిరపడ్డారు. 2005 లో బ్రౌన్ గ్రంథాలయాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర రెడ్డి దానికి ఏటా రూ.30 లక్షల గ్రాంటు ప్రకటించడం, 'పరిశోధన కేంద్రం' స్థాయి కల్పించి తిరుపతి ఎస్వీ యూనివర్సిటి అనుబంధ సంస్థగా మార్చడంతో నా బాధ్యత తీరి పోయిందని భావించాను.

2006 నవంబర్‌లో, కడపలోని యోగివేమన విశ్వవిద్యాలయం బ్రౌన్ గ్రంథాలయాన్ని అనుబంధం కావించుకొన్నది.

★

# అపార్డ్, టాటా ఇన్స్టిట్యూట్ల /అవగాహనా ఒప్పందం



పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి రంగాలను బలోపేతం చేసే దిశలో వికేంద్రీకృత ప్రణాళికలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ ముంబైలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌తో ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి రంగాలలో సర్టిఫికెట్, డిప్లమో కోర్సులు నిర్వహించడానికి చేసుకున్న ఈ అవగాహనా ఒప్పందంపై 2009 జనవరి 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ కె.రాజు, ఐ.ఎ.ఎస్. సమక్షంలో రెండు సంస్థలు సంతకాలు చేసాయి. ఎ.ఎమ్.ఆర్. గ్రామీణాభివృద్ధి అకాడమీ తరపున ఆ సంస్థ కమీషనరు శ్రీ. ఫణికుమార్, ఐ.ఎ.ఎస్., టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ తరపున ఆ సంస్థ డైరక్టరు ప్రొఫెసర్ పరశురామ్ సంతకాలు చేసారు.

గ్రామీణాభివృద్ధి, విద్యారంగాలలో 50 సం॥ పై బడి అనుభవం గల ఈ రెండు సంస్థల మేలు కలయికతో ప్రారంభించబోయే కోర్సులు, గ్రామీణాభివృద్ధి రంగంలో పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, గ్రామీణాభివృద్ధి రంగంలో స్థిరపడదలచిన వ్యక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఈ ఒప్పందంలో భాగంగా తొలుత వికేంద్రీకృత ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి అంశాలపై 15 వారాల సర్టిఫికేట్ కోర్సును జనవరి నెల చివరి నుండి ప్రారంభించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ.కె.రాజు తెలిపారు.

★

# బడుగుల 'సామాజిక సాధికారత-సమానత్వం' కోసం 'అపార్డ్'లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు

రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాలు - తెగలకు చెందిన వారికి సామాజిక సాధికారత - సమానత్వం అందించేందుకై కృషి చేసేందుకు గానూ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి విద్యాసంస్థకు అనుబంధంగా ఓ ప్రత్యేక కేంద్రానికి ఏర్పాటు చేశారు. ఈ కేంద్రానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ రఘువంశ ప్రసాద్ సింగ్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.


సుమారు 7.8 కోట్ల జనాభాగా వున్న మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారి జనాభా కోటీ ఇరవై మూడు లక్షలు. అంటే రాష్ట్ర జనాభాలో 16.6 శాతం. ఇక షెడ్యూల్డ్ తెగల జనాభా ఏభై లక్షల ఇరవై నాలుగు వేలు. రాష్ట్ర జనాభాలో వీరి శాతం 6.6. అయితే రాజకీయ రంగంలో వీరి ప్రాతినిధ్యాన్ని పరిగణిస్తే, రాష్ట్ర పార్లమెంటు స్థానాల్లో 42 కి గానూ ఐదుగురు షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు, ఒకరు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్ర శాసన సభా ప్రాతినిధ్యంలో 35 మంది షెడ్యూల్డ్ కులాల ప్రతినిధులు, 15 మంది షెడ్యూల్డ్ తెగల ప్రతినిధులు వున్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల్లో వీరికి 15 శాతం సీట్లు కేటాయించడం జరిగింది. ఫలితంగా జిల్లా పరిషత్ స్థాయి నుంచి గ్రామ సర్పంచ్ స్థాయి వరకూ 53, 416 మంది ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికై రాష్ట్రం వెచ్చించే నిధుల్లో వీరి అభివృద్ధికై రూపొందించిన ప్రత్యేక పథకాల ద్వారా షెడ్యూల్డ్ కులాలకు 15 శాతం, షెడ్యూల్డ్ తెగలకు ఆరు శాతం నిధులను వెచ్చించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వరంగ సంస్థలు - అనుబంధిత శాఖల ప్రణాళికా నిధులు ఇందుకు అదనం. 2008-09 ఆర్థిక సంవత్సరంలో ప్రణాళికా బద్ధమైన పథకాల ద్వారా, నలభై వేల కోట్ల రూపాయలు కేటాయించగా, స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ ద్వారా ఎనిమిదివేల ఆరువందల కోట్ల రూపాయలు, ట్రైబల్ సబ్-ప్లాన్ ద్వారా మూడువేల ఆరు వందల కోట్ల రూపాయలను వీరి అభివృద్ధికై కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపుల సక్రమ వెచ్చింపులను ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ఆధ్వర్యంలో పర్యవేక్షించడం జరుగుతూవుంది.

ఎస్సీ, ఎస్టీలో నూటికి నూరుశాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతోనే కాకుండా, ప్రత్యేక నీటిపారుదల సౌకర్యాలు, సాధారణ వాణిజ్య సహకారం, జీవనోపాధి మెరుగుదల పథకాలు, పిల్లల్లో పౌష్టికాహార సరఫరా, పేదరిక నిర్మూలన ఆరోగ్య సంరక్షణా పథకాలను చేపట్టడం జరుగుతూవుంది. వీటన్నింటి లక్ష్య సాధనను ఇప్పుడు నూతనంగా ఏర్పాటైన 'సామాజిక సాధికారత-సమానత్వ కేంద్రం' పర్యవేక్షణా బాధ్యతను తీసుకోనుంది.

ఈ కేంద్ర స్థాపన రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖా ప్రధాన కార్యదర్శి శ్రీ కె.రాజు గారి వినూత్న ఆలోచన మేరకు సాధ్యమైందని చెప్పవచ్చు.

ఈ విశిష్ట లక్ష్యాలను సాధించే క్రమంలో... సామాజిక సాధికారత సమానత్వాన్ని ఆచరణాత్మక కృషి క్రమంలో చేపట్టేందుకై ఈ కేంద్రం ఏర్పాటు ఓ సముచిత యోచన. ఇందుకై రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి



ఓ ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వును జి.వో.నెం:489 ను డిసెంబరు 17, 2008 న విడుదల చేసివున్నారు. రూ.53.17 లక్షల ప్రాథమిక నిధులలో సామాజిక సాధికారత - సమానత్వ కేంద్రానికి అంకురార్పణ చేశారు.

**కేంద్రం విధులు:**

★ శాఖాపరంగా చేపడుతున్న పథకాల వివరాలను సేకరించి, నిధుల సక్రమ పంపిణీని పర్యవేక్షించాలి.

★ జిల్లా వారీ, మండలవారీగా కేటాయింపులను - లబ్దిదారులను మదింపు చేయాలి.

★ సచివాలయ ఆర్థిక శాఖ నుంచి సక్రమ బడ్జెట్ కేటాయింపులు జరిగేలా వారధిగా వ్యవహరించాలి.

★ సంబంధిత శాఖల కేటాయింపులను పర్యవేక్షిస్తూ సక్రమ నిర్వహణ జరిగేలా చూడాలి.

★ నెలకు రెండు జిల్లాల్లో తనిఖీలు నిర్వహిస్తూ... నిధుల కేటాయింపులను పర్యవేక్షిస్తూ లబ్దిదార్ల అభిప్రాయాలను తెలుసుకుంటూ వుండాలి.

★ జిల్లా పరిషత్ సభ్యుల నుంచి మండలస్థాయి వార్డు సభ్యులు... స్థాయి వరకూ తగు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలి.

★ భారత రాజ్యాంగం - ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాలు రాష్ట్ర విధివిధానం - రిజర్వేషన్లు తదితర అంశాలతో పాటు అత్యాచార నిర్వాహక చట్ట పరిధి లక్ష్యాలక్ష్యాలు - సంక్షేమ పథకాల వివరాలతో ... శిక్షణా కార్యక్రమాన్ని నిర్దేశించాలి. ఇందుకై ప్రత్యేక సిబ్బంది ఏర్పాటును ఈ ఉత్తర్వు ప్రతిపాదించింది. సకాల నిర్ణయాలు సమున్నత ఫలితాలనే ఇవ్వగలవు. కృషితో నాస్తి దుర్భిక్షం! ★

# మన మాటలు పోగులు పెడుతున్నాయ్!

*ఈ విషయం తెలుసా మీకు? సుమారు 16 కోట్ల మొబైల్స్ వినియోగంతో అమెరికన్ల తరువాత వున్నాం మనం. టాక్‌టైమ్‌ను నిమిషాల్లో లెక్కగడితే ఆసియా-పిసిఫిక్ ప్రాంతంలో మనమే నెంబర్‌వన్. అమెరికన్లు నెలకు 838 నిముషాల టాక్-టైమ్ తో ముందుంటే, మనం 500 నిముషాల టాక్‌టైమ్‌తో రెండో స్థానం లో వున్నాం. చైనీయులు మాత్రం 300 నిముషాల టాక్-టైమ్ తో సరిపెట్టుకుంటూ - అభివృద్ధిలో మనకంటే ముందున్నారు. ఇక రానున్న మూడు నాలుగేళ్ళలో సెల్‌ఫోన్ సర్వీసులు మన దేశంలో రెండు రెట్లు విస్తరించే వీలుందని విశ్లేషకుల అంచనా. అంతేకాదు విస్తరణకు పల్లెలే కేంద్రాలట. .*

ఎప్పుడు ఎక్కడ ఎవర్ని చూసినా సెల్‌ఫోన్‌తో కన్పించడం సర్వసాధారణ విషయమై పోయింది. ఇందుకు వయసుతోగాని, లింగపరంగా గాని, స్థాయితో గాని బేధమే లేదు. ప్రతి ఒక్కరికీ సెల్-ఫోన్ నేడు అత్యంత అవసరమై, తప్పనిసరై పోయింది. వినియోగ అవసరంతో నిమిత్తం లేకుండానే. . . ఇక చదువుకుంటున్న విద్యార్థుల్లో అయితే యిదో కాలక్షేపం. . పాటలు, రింగ్‌టోన్స్, వీడియోగేమ్స్, పజిల్స్ యిలా యిలా ఎన్నో ఎన్నెన్నో. . తమ అమూల్యమైన సమయాన్ని కేవలం కాలక్షేపానికే వదిలేసి బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారు. కనీసం పదో తరగతికి వస్తే చాలు, వారికి మొదటి డిమాండు సెల్-ఫోన్. పుస్తకాలకని యిచ్చిన డబ్బుల్ని సైతం మొబైల్ కార్డులకు వెచ్చించే వారు సైతం తయారవుతున్నారు. క్లాసురూమ్‌లో సైతం సెల్‌ఫోన్‌ను వినియోగిస్తూ వారి చదువును చట్టుబండలు చేసుకుంటున్నారు. అందుకే కేరళ లాంటి రాష్ట్రంలో విద్యా సంస్థల్లో సెల్‌ఫోన్ల వినియోగాన్ని నిషేధిస్తూ చట్టాన్నే తీసుకు రావాల్సి వచ్చింది.

ఇక, దైనందిన జీవితంలో ఆఫీసుల్లోనూ, రెస్టారెంట్లలోనూ, లైబ్రరీల్లోనూ, సినిమాహాల్స్ లోనూ. . . ఎక్కడపడితే అక్కడ సెల్‌ఫోన్ వినియోగం వారి జన్మహక్కనుకునేలా వ్యవహరిస్తూన్నారు. ఈ వినియోగదారులకు తమ సెల్‌ఫోన్ వినియోగం ఎదుటివారికెంతగా అసౌకర్యాన్ని కలిగిస్తోందన్న



విచక్షణ ఉండదు. . . చివరికి వాహనాలను నడుపుతూ సెల్‌ఫోన్ కాల్‌కు ప్రాధాన్యత నిచ్చి ఎదుటివారికి, తమకు ప్రాణాల మీదకు తెచ్చుకున్న వైనాలు ఎన్నో వున్నాయి. .

సాంకేతిక విస్తృతిని ఆహ్వానిద్దాం! కాని వినియోగంలో తగు నిబంధల్ని పాటించకుంటే అవి ప్రాణాంతకంగా మారుతుందనే విషయాన్నీ మనం గుర్తెరగాల్సి వుంది. . .

**సెల్‌ఫోన్స్ వినియోగానికి కనీస నిబంధనలు:**

1. బహిరంగ స్థలాల్లో పదిమంది మధ్య వ్యక్తిగత విషయాలను బిగ్గరగా మాట్లాడరాదు. కనీసం ఓ పది అడుగుల దూరానికి పోయి అవతలి వ్యక్తికి విన్పించే స్థాయిలోనే ఫోన్‌లో మాట్లాడాలి.
2. వాహనాల్ని నడిపిస్తూ సెల్ ఫోన్‌లో మాట్లాడే యావలో పడితే, మన దృష్టి మళ్ళి తగు నిర్ణయం తీసుకోలేని కారణంగా ప్రమాదాలను కొని తెచ్చుకున్న వారమౌతాము. వాహనంపై వెళ్తూ మరీ అంత అర్జంటుగా ఫోన్‌లో మాటాడాల్సి వస్తే వాహనాన్ని నిలిపి మాట్లాడాలి.
3. అధికార, అనధికారిక సమావేశాల్లో పాల్గొన్నప్పుడు తప్పనిసరిగా సెల్-ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసి వుంచాలి. మరీ అంత ముఖ్యమైన ఫోన్ వస్తుందనుకుంటే, సెల్‌ను వైబ్రేషన్‌లో వుంచుకోవాలి. ఫోన్ కాల్ వచ్చినప్పుడు బయటకు వెళ్ళి మాట్లాడుకోవాలి. యిదే విషయం రెస్టారెంట్లలోనూ, లైబ్రరీల లోనూ, సెమినార్‌లలోనూ వర్తిస్తుంది.
4. నలుగురిలో వున్నప్పుడు ఫోన్‌కాల్‌కు సమాధానమీయాల్సి వస్తే సాధ్యమైనంత క్లుప్తంగా ముగించాలి. అదీ సాధ్యమైనంత మంద్ర స్థాయిలో మాటాడుకోవాలి.
5. అవసరం వున్నా లేకున్నా, కాలక్షేపం కోసం సెల్‌ఫోన్‌ను వినియోగిస్తే అనవసర వ్యయంతో పాటు, అవసరంగా ఫోన్ చేస్తే వారికి సిగ్నల్స్ జామ్ అయి అసౌకర్యంగా మారుతుంది. ఫోన్ చేసిన వ్యక్తి అవసరపు పనుల్లోనూ వుండొచ్చు. అందుకే ఫోన్ చేసి, మాట్లాడొచ్చా? అని అడగడం కనీసపు మర్యాద.
6. ప్రయాణాల్లోనూ, లేదా పదిమంది వున్నప్పుడు ఫోన్‌కాల్ వస్తే, వ్యక్తిగత విషయాలను ఫోన్ ద్వారా బహిరంగ పర్చుకోవడం విజ్ఞత కాదు. . . మరీ సమాధానాన్ని యివ్వాల్సి వస్తే సింపుల్‌గా ఎస్.ఎమె.ఎస్ చేయడం మంచిది.
7. కోర్టుల్లోనూ, గ్రంథాలయాల్లోనూ, ప్రార్థనా స్థలాల్లోనూ, చనిపోయిన వారిని పరామర్శించేందుకో, చూసేందుకో వెళ్ళే సమాయాల్లోనూ. . . విధిగా సెల్‌ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసి వుంచాలి. . యిది కనీస మర్యాద.
8. సాధ్యమైనంత మేరకు సెల్ వినియోగాన్ని తగ్గించే యత్నాన్ని అందరూ చేయాలి... గంటల తరబడి సెల్ ఫోన్‌ను వినియోగించడం ఆరోగ్య రీత్యా హానికరమంటూ పలువురు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే వున్నారు.
9. సమావేశాల్లో సెల్‌ఫోన్‌కు సమాధానం ఇవ్వాల్సి వస్తే, విధిగా సాటి సభ్యుల అనుమతి తీసుకుని, బయటకు వెళ్ళి మాట్లాడటం మర్యాదగా వుంటుంది.
10. టీనేజ్ పిల్లలకు సెల్‌ఫోన్ వెసులుబాటు కల్పిస్తే, వారి జీవితాన్ని సగం పాళ్ళు నాశనం చేసేసినట్లేనని పెద్దలు గుర్తెరగాల్సి వుంది.

(40వ పేజీ తరువాతి భాగం...)
పర్యవేక్షణలో కొన్ని మార్పులు తీసుకొని రావడం జరుగుతున్నది. వీటిని సమర్థవంతంగా అర్థం చేసుకొని పేదలకు ఉపాధి కల్పించడం ముఖ్య ఉద్దేశ్యంగా పరిగణించి జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీలు ఉపాధి హామీ ప్రణాళికల అమలును, పర్యవేక్షణను పటిష్ట పరుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అంతే కాకుండా సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, మస్టరు నిర్వహణను పటిష్ట పరుస్తూ ఉపాధి కోరుతున్న పేదలకు ఈ పథకాన్ని అందించాల్సిన గురుతర బాధ్యత ఈ పథకం అమలులో పాలు పంచుకుంటున్న ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యంత్రాంగం అందరిపైనా ఉంది.

### ఉపాధి అమలులో పటిష్టత కొరకు చేపట్టిన విధానాలు

**1. ఉపాధి హామీ క్యాలెండరు:**

ఈ క్యాలెండర్ రెండు సంవత్సరాలకు రైతులు, కూలీల సమక్షంలో గ్రామ స్థాయిలో తయారు చేయబడి పంచాయితీ తీర్మానంతో మండల పరిషత్‌కు పంపించబడుతుంది. దీని ద్వారా ముందుగా రైతులకు వ్యవసాయ పనులు ఎప్పుడు ఉంటాయో గుర్తించి, అవి లేని సమయంలో లేదా తక్కువ పనులు దొరుకుతున్న సమయంలో ఉపాధి హామీ పథకం పనులు కూలీలకు కల్పించేందుకు వీలుగా ప్రణాళికలు తయారు చేసుకొనడం జరుగుతుంది.

**2. ప్రాజెక్టు పద్ధతి:**

పేద రైతులల పొలాలను సాగులోనికి తీసుకొని రావడం ద్వారా వారికి ఉపాధి కల్పించడం, ఉపాధి హామీ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. 15 రోజులలో పేదలకు ఉపాధి కల్పించడం దానితో పాటు రైతుల కమతాలలో మన్నికగల పనులు జరగడం అనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం. కానీ గత రెండు సంవత్సరాలుగా ఒకేసారి వందల మంది కూలీలు రావడం, అక్కడక్కడా పనులు జరగడం వల్ల పనుల నాణ్యతపై పర్యవేక్షణ కష్టతరంగా ఉంది. కూలీలు తేలిక పనులే ఎన్నుకొనడం, కొన్ని అవసరమైన పనులు చేప్టటకపోవడం వల్ల వ్యవసాయ భూములు అభివృద్ధి చెందక, సాగు చేసుకొనడానికి అనుకూలంగా మారకపోవడం జరుగుతున్నది. అందువల్ల ప్రాజెక్టు పద్ధతి ద్వారా గ్రామ పంచాయితీ తన పరిధిలో ఉన్న భూముల పరిస్థితిని బట్టి, అసైన్డ్ భూములు, పేద రైతుల భూములన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రతి 100 హెక్టార్ల (250 ఎకరాల) భూమిని బ్లాక్‌గా పరిగణించి ఈ క్రింది పనులను ఆ భూమి బట్టి పరిస్థితిని గుర్తించి షెల్ఫ్‌లో ఉంచుకొని, ఆమోదాలు పొంది ప్రాధాన్యతాక్రమంలో అమలు జరిగేలాగా పర్యవేక్షణ జరపాలి.

1. పూర్తి భూమి అభివృద్ధి ప్రాజెక్టు (ఫేలో ల్యాండ్సు నందు)
2. పండ్ల తోటల పెంపకం (హార్టీకల్చరు, ప్లాంటేషన్)
3. మైనరు ఇరిగేషను ట్యాంకుల అభివృద్ధి
4. డ్రైనేజి ట్రీట్‌మెంట్ ప్రాజెక్టు (పంట పొలాలకు సంబంధించి)
5. సాగు నీటి కొరకు దిగుడు బావులు
6. వరదను అరికట్టడానికి ప్రాజెక్టు
7. అటవీకరణ ప్రాజెక్టు (అటవీశాఖ సహకారంతో)
8. అడవుల సంరక్షణ ప్రాజెక్టు (అటవీశాఖ సహకారంతో)
9. సేంద్రియ ఎరువుల యాజమాన్యం (ఎన్.పి.యం.)
10. కాలువలు, ఛానల్స్
11. బయోడీజిల్ మొక్కల పెంపకం
12. రోడ్ల ప్రాజెక్టు

ఎక్కడైతే పూర్తి భూమి అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందో ఆ బ్లాకులో డ్రైనేజీలైను ట్రీట్‌మెంట్ రెండవ ప్రాధాన్యతగా పరిగణించాలి.

> **పేద రైతులల పొలాలను సాగులోనికి తీసుకొని రావడం ద్వారా వారికి ఉపాధి కల్పించడం, ఉపాధి హామీ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. 15 రోజులలో పేదలకు ఉపాధి కల్పించడం దానితో పాటు రైతుల కమతాలలో మన్నికగల పనులు జరగడం అనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.**

★ రాతి కట్టలు
★ రోడ్ల మరమ్మత్తులు
★ మట్టి, గ్రావెల్ రోడ్లు
★ తూడి కాడ తీయడం, గుర్రపు డెక్క తీయడం
★ గ్రామంలో సమాచార గోడ
★ ఫారంపాండ్ - రివిట్ మెంట్‌లో
★ 1 మీటరు కన్నా తక్కువ ఉన్న ఫీల్డు ఛానల్స్
★ ఫీడర్, ఫీల్డ్ ఛానల్స్, కాలువలలో సిల్టు తీయడం మొదలగునవి.

**3. కొత్త మస్టరు రోల్ (మెజరుమెంటు బుక్):**

అక్టోబరు 1 నుండి ఒక కొత్త ఐ.డి.తో, హోల్‌గ్రామ్‌తో రాష్ట్ర స్థాయిలో రూపొందించబడిన మస్టర్లు ప్రాజెక్టు డైరెక్టరు ద్వారా మండలాలకు చేరుతాయి. మస్టర్లు ఎ.పి.ఓ. వద్ద తాళం వేసిన ప్రదేశంలో జాగ్రత్త చేయబడతాయి. మస్టరు ఫీల్డ్ అసిస్టెంటుకు అందజేయబడి అన్ని వివరాలతో టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా మండలానికి చేసిన మస్టర్ రోల్ రిజిష్టరులో నమోదు చేయబడి ఉండాలి. 15 రోజుల లోపు మాత్రమే మస్టరును పనివారీగా ఉపయోగించాలి. సకాలంలో తిరిగి రాని మస్టర్లపై నిఘా ఉంచి పర్యవేక్షణ జరపాలి. ప్రోగ్రామ్ ఆఫీసరు, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు కనీసం 3 పని ప్రదేశాలకు ఆకస్మిక తనిఖీల ద్వారా మస్టరును పర్యవేక్షించాలి. వాడని మస్టర్లను సకాలంలో రికార్డులో వ్రాసి భద్రపరచాలి.

మెజరుమెంటు (కొలతల పుస్తకం) బుక్ ద్వారా టెక్నికల్ అసిస్టెంట్ ఎప్పటికప్పుడు పని కొలతలు, వస్తు సామాగ్రి వివరాలు అన్నీ నమోదు చేసి ఏ.పి.ఓ.కు మస్టరు రోల్స్‌తో పాటు అందజేయాలి. అంతేగాక మండల ఇంజనీరు జరిపిన చెక్ మెజరుమెంటు వివరాలు నమెదు కాబడి ఉండాలి. మండల అభివృద్ధి అధికారి పేమెంటు చేసేముందు పర్యవేక్షణ చేసి మెజరుమెంటు బుక్ నందు పాస్ ఆర్డరు వేయాలి. 'కొలతల పుస్తకం వాచ్ రిజిష్టరు' ఏ.పి.ఓ వద్ద నిర్వహించాలి.

**సామాజిక తనిఖీ:**

సామాజిక తనిఖీ రిపోర్టు ఆధారంగా సూచించబడిన అంశాలపై వివిధ స్థాయిలలో సత్వర చర్యలు తీసుకొనడానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి పథకం అమలును పటిష్ట పరుచుకొనాలి.

**సాంకేతిక పరమైన నాణ్యతలు:**

మొత్తం మేట్ దగ్గర నుండి ఫీల్డు అసిస్టెంట్‌లకు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు సాంకేతిక పరమైన అంశాలపై శిక్షణలు ఏర్పాటు చేయడం జరిగింది. మండల, జిల్లా స్థాయి యంత్రాంగం సాంకేతిక నాణ్యతల పట్ల శ్రద్ధ పెట్టినట్లయితే పేద రైతుల భూమిని సాగులోనికి తీసుకువచ్చి రైతుకు జీవనోపాధి కల్పించడం జరుగుతుంది. కనుక ప్రతి క్షణం పర్యవేక్షణ జరపడం ద్వారా ఈ పథకాన్ని పటిష్టపరుచుకొని ప్రజల స్థితిగతుల మెరుగుకు, ఆహార భద్రతకు తోడ్పడదాం....

**- సుమమాలిని,** అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (C.B),
గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్

# మన గ్రామం, మన సమస్యలు, మన ప్రణాళికలు

"దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అన్నాడు మహాకవి గురజాడ. గ్రామాభివృద్ధి అంటే ఆ గ్రామంలోని మానవులు అభివృద్ధి చెందడం. ఆ మానవులు ఎలా ఉండాలి?

'తిండి కలిగితే కండ కలదోయ్
కండ కలవాడే మనిషోయి
ఈసురో మని మనుజులుంటే
దేశమేగతి బాగుపడునోయి'

అందుకే గ్రామాలు బాగు పడాలి. అంటే ఆ గ్రామంలోని వ్యక్తులందరికి కనీస అవసరాలు తీరాలి. కనీస అవసరాలు తీరాలంటే ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూపులు చూడటం కాకుండా మనకోసం మనం కదులుదాం అని ప్రజలు ఆలోచించాలి.

**మానవుడు తన జీవన పరిస్థితులను మెరుగు పర్చుకోవడం కోసం గ్రామంలో ఉన్న వనరులను గుర్తించి, వాటిని ఉపయోగించుకొని గ్రామాభివృద్ధి కోసం తగిన ప్రణాళికను తయారు చేసుకోవాలి. మనకున్న సమస్యల ఆధారంగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. వాటిలో ఏది ముందు, ఏది తర్వాత అనే ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి.**

మానవుడు తగిన జ్ఞానం, మంచి ఆరోగ్యం సాధించుకోవాలి. అప్పుడే తన నైపుణ్యాన్ని, శక్తిని పెంచుకోగనిలడు. తద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించగలడు. శుభ్రమైన, ఆరోగ్యదాయకమైన వాతావరణంలోనే మానవుడు శారీరకంగా, మానసికంగా ఎదగగలడు.

ఈ అభివృద్ధి సాధించబడాలంటే ఆచరణలో ప్రజల భాగస్వామ్యం పెంచడమే కాకుండా నిర్ణయాలు చెయ్యడంలో ప్రజలు భాగస్వాములు





కావాలి. ప్రజలు తమ అభివృద్ధికి తమ గ్రామాభివృద్ధికి ఏమి చెయ్యాలో తామే ఆలోచించి ఆచరణీయ కార్యక్రమాలు రూపొందించుకోవాలి.

మానవుడు తన జీవన పరిస్థితులను మెరుగు పర్చుకోవడం కోసం గ్రామంలో ఉన్న వనరులను గుర్తించి, వాటిని ఉపయోగించుకొని గ్రామాభివృద్ధి కోసం తగిన ప్రణాళికను తయారు చేసుకోవాలి. మనకున్న సమస్యల ఆధారంగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. వాటిలో ఏది ముందు, ఏది తర్వాత అనే ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి.

**గ్రామంలో త్రాగు నీటికోసం ఉన్న వసతులు ఏవి? ఉదాహరణకు బావులు, బోర్లు, చెరువులు, వీటి ద్వారా ప్రజలందరికి కావల్సిన నీళ్ళు అందుతున్నాయా లేదా అన్నది గమనించాలి.**

### మంచినీటి సమస్య

మంచినీటి సమస్యను ప్రాధాన్యతాక్రమంలో ముందుగా పరిష్కరించ తగినదని అనుకుంటే ఆ సమస్యను మనం ఎలా పరిష్కరించాలో ఆలోచిద్దాం.

గ్రామంలో త్రాగు నీటికోసం ఉన్న వసతులు ఏవి? ఉదాహరణకు బావులు, బోర్లు, చెరువులు, వీటి ద్వారా ప్రజలందరికి కావల్సిన నీళ్ళు అందుతున్నాయా లేదా అన్నది గమనించాలి. ఒక గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటే ఆ గ్రామంలో అయిదు లేదా ఆరు బోర్లు వేసినా ప్రజలకు నీరు లభించక ఊరికి దూరంగా వెళ్ళి తెచ్చుకోవాల్సివస్తుంది. ఎందుకని? కారణాలు పరిశీలిస్తే ఆ బోర్లు చెడిపోయి అయినా ఉండాలి. వాటిలో ఉప్పునీరు అయినా ఉండాలి. బోర్లలో నీటిమట్టం పూర్తిగా తగ్గిపోయి అయినా ఉండాలి. ఇప్పుడు ఈ సమస్యను ఎలా పరిష్కరించాలి.

బోర్లు చెడిపోవడం గ్రామాలలో సాధారణంగా జరుగుతుంది. బోర్లు చెడిపోయినప్పుడు బోరు మెకానిక్ వచ్చి బాగు చేయాలని ఆశించి అతని కోసం నెలల తరబడి తిరుగుతూ ఉంటాం. ఎంత సమయం, ఎన్ని పని దినాలు వృధా అవుతున్నాయి? అలా కాకుండా మన గ్రామంలో ఉన్న మానవ వనరులలో యువతీ, యువకులు ఉన్నారు. వారికి బోరు రిపేరు చేయడంలో శిక్షణ ఇప్పిస్తే మనం బోరు బాగు చేయించడం కోసం మండల ఆఫీసుల చుట్టూ తిరిగే బాధ తప్పుతుంది కదా. యువతీ యువకులను గ్రామీణాభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములను చేసిన వారము కూడా అవుతాం.

మరి బోర్లలో ఉప్పునీరు ఉన్నా, సరిగ్గా నీరు పడక పోయినా అయిదార్లు బోర్లు వేయడం వలన ఎంత డబ్బు వృధా! ఇది ప్రభుత్వం డబ్బే కదా అని అనుకుంటాం. ప్రభుత్వం డబ్బు అంటే, అది మన డబ్బే.

అందుకే మన డబ్బు వృథా కాకుండా మనమే జాగ్రత్త పడాలి. జియాలజిస్టు నీరు పడుతుందో లేదో చెప్పగలడు. కాని ఉప్పునీరు పడుతుందా, మంచినీరు పడుతుందా అనే విషయం చెప్పలేడు. ఇది ఎవరు చెప్పాలి. గ్రామ ప్రజలే తమ అనుభవంతో ఆ గ్రామంలో మంచి నీరు పడుతుందా ఉప్పు నీరు పడుతుందా అనే విషయం చెప్పగలరు. అందుకే సాంకేతిక విజ్ఞానానికి మానవుని అనుభవం తోడైతే మంచి ఫలితాలు సాధించగలం.

బోర్లు వేసిన తరువాత అయ్యో ఉప్పునీరు పడిందే, మంచి నీరు పడలేదే అని బాధపడేకన్నా అసలు మనకు బోర్లు కావాలా? మంచినీరు కావాలా అనేది ఆలోచించాలి. వీలైనంత తక్కువ ఖర్చుతో ఊరికి దూరంగా మనం నీళ్ళు తెచ్చుకుంటున్న ప్రాంతం నుండి బోరు వేసి పైపుల ద్వారా నీరు

తేగలమా ఆలోచించాలి. ఏది చేసినా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, ఎక్కువ మందికి ఉపయోగపడేలా చూచుకోవాలి.

ముందుగా శాశ్వత పరిష్కారం అనే ఆలోచనతో పెద్ద పనులను ప్లాను చేసుకుని వాటిని పూర్తి చేయలేక నిరాశా, నిస్పృహలతో మునిగి పోయేకంటే చిన్న పనిని అయినా చేపట్టి దానిని పూర్తి చేసే ప్రణాళికను తయారు చేసుకొని వాటి ఆధారంతో మా సమస్యలను మేమే పరిష్కరించుకోగలం అనే విశ్వాసం కలిగించుకోవాలి. అందుకని ఎవరికైతే నీళ్ళు అవసరమో వాళ్ళకు నీరు ఎలా అందాలి అనేదే మన లక్ష్యంగా ఉండాలి. కాని శాశ్వత పరిష్కారమే కావాలనుకొని వెంటనే మంచినీటిని పొందే పనిని మరిచిపోవద్దు. అయితే పరిష్కారాలు ఆలోచించవద్దు అనికాదు. తాత్కాలిక పరిష్కారం సాధించడం ద్వారా మనకు విశ్వాసం కలుగుతుంది. అప్పుడు శాశ్వత పరిష్కారం గురించి ఆలోచించవచ్చు.

అదే విధంగా గ్రామంలో ఉండే ఉప్పునీరు మంచి నీరుగా మారడానికి భూగర్భ జలమట్టం పెరిగితే నీటిలో ఉప్పు సాంద్రత తగ్గుతుంది. భూగర్భజలాలు అడుగంటి పోయిన చోటుకూడా భూమిలోపల నీటిమట్టం పెరిగేలా చూడాలి. ఇందుకోసం నీటి సంరక్షణ పద్ధతుల గురించి కూడా ప్లాను చేసుకోవాలి.

**ప్రతి వానచుక్కను దాచుకుందాం**

మన గ్రామంలో ఉన్న జలవనరులు ఏమిటి అనే విషయం పరిశీలించాలి. వానలొచ్చినప్పుడు నీరు పరిగెత్తుతూ వరదలై నదులలో లేక సముద్రంలో వృధాగా కలిసిపోతున్న విషయం పరిశీలించాలి. పల్లపు ప్రాంతాలు, వంపులు ఎక్కడ ఉన్నాయి అనేది చూడాలి. భూమిపై పడిన ప్రతి వానచుక్కను ఎలా దాచుకొని ఉపయోగించుకోవాలనేది ఆలోచించాలి.

భూమిపై పడిన వాననీరు ప్రవాహంగా మారి వేగంగా వెళుతుంది. ఈ నీటి వేగాన్ని మధ్యమధ్యలో రాళ్ళతో చిన్న చిన్న కట్టల ద్వారా తగ్గించాలి. వేగంగా పరుగెత్తే నీటికి అడ్డుకట్టలు వేయడం ద్వారా భూమిలో నీటి మట్టం పెరగడమే కాకుండా భూసారం కొట్టుకుపోకుండా ఆపగలం. చెట్లను పెంచడం ద్వారా కూడా నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించగలం. వాన నీటిని

> బోర్లు వేసిన తరువాత అయ్యో ఉప్పనీరు పడిందే, మంచి నీరు పడలేదే అని బాధపడేకన్నా అసలు మనకు బోర్లు కావాలా? మంచినీరు కావాలా అనేది ఆలోచించాలి. వీలైనంత తక్కువ ఖర్చుతో ఊరికి దూరంగా మనం నీళ్ళు తెచ్చుకుంటున్న ప్రాంతం నుండి బోరు వేసి పైపుల ద్వారా నీరు తేగలమా ఆలోచించాలి. ఏది చేసినా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, ఎక్కువ మందికి ఉపయోగపడేలా చూచుకోవాలి.



నిల్వ ఉంచడానికి చెరువులను, కుంటలను ఊట చెరువులుగా మార్చుకోవచ్చు.

అదే విధంగా నీటి ప్రాజెక్టులున్న చోట ఎక్కువ శాతం నీరు వృథా అవుతుంది. పంట కాలువలు సరిగా ఉండేలా చూసుకోవడం ద్వారా నీరు వృధా కాకుండా ఆపాలి. కాల్వల నీరు ఎక్కడైతే వృధాగా పోతున్నదో ఆ భూమి నిస్సారంగా మారుతుంది. నీటి వృధాను అరికట్టడం ద్వారా భూసారాన్ని కాపాడటమే కాకుండా సాగు భూమి విస్తీర్ణాన్ని కూడా పెంచుకోవచ్చు.

గ్రామాలలో జల వనరులకు గాని, ఇతర సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నించేటప్పుడు గాని వాటికి మనం పెడుతున్న ఖర్చు ఎంత? వాటి ద్వారా పొందే ప్రయోజనాలు ఏమిటి? అని బేరీజు వేసుకోవాలి. కొన్ని సార్లు కొన్ని పనులు చేసుకోవడం వలన ఉత్పత్తి పెరుగుతుంది. కాని వాటిని చేయకుండా నిర్లిప్తంగా ఉంటాము. దానితో వాస్తవంగా చాలా నష్టపోతాము.

ఉదాహరణకు గ్రామంలో ఒక చెరువు ఉంది అనుకుందాము. ఆ చెరువు పూడిపోయి ఉంది. దానిలో చాలా తక్కువ నీరు నిల్వ ఉంటుంది. చాలా తక్కువ భూమి సాగు అవుతుంది. వీటితో వచ్చే నష్టం ఎంత అని అంచనా వేసుకోవాలి. ఇది కొన్ని సంవత్సరాలు కొనసాగితే వచ్చే నష్టం ఎంత? ఈ నష్టంతో పోలిస్తే తక్కువ ఖర్చుతో చెరువులోని పూడికను తీయగలం. ఈ రకంగా ఏమేమి చేయగలమో ఆలోచించాలి. ఆ చెరువులో నీటిమట్టం పెరగడానికి చిన్న చిన్న కాల్వల ద్వారా గాని, వాగుల ద్వారా కాని వృథాగా పోతున్న నీటిని చెరువులోనికి మళ్ళించాలి. దీని ద్వారా అధిక ప్రయోజనాలు సాధించవచ్చు.

ఒక జలవనరులే కాకుండా ఏ సమస్య పరిష్కారానికి అయినా మనం ఉపయోగించే శ్రమ ఎంత? పెడుతున్న పెట్టుబడి ఎంత? తద్వారా ఎంత ప్రయోజనాన్ని సాధిస్తున్నాం అనేదే గుర్తించాలి. పెట్టుబడి పెట్టి పరిష్కారం కోసం కృషి చేయవలసిన చోట పెట్టుబడి పెట్టక పోవడం వలన జరిగే నష్టం ఎంతో అంచనా వేసుకోవాలి.

### శ్రమ – పెట్టుబడి – ప్రయోజనం

ఒక జలవనరులే కాకుండా ఏ సమస్య పరిష్కారానికి అయినా మనం ఉపయోగించే శ్రమ ఎంత? పెడుతున్న పెట్టుబడి ఎంత? తద్వారా ఎంత ప్రయోజనాన్ని సాధిస్తున్నాం అనేదే గుర్తించాలి. పెట్టుబడి పెట్టి పరిష్కారం కోసం కృషి చేయవలసిన చోట పెట్టుబడి పెట్టక పోవడం వలన జరిగే నష్టం ఎంతో అంచనా వేసుకోవాలి. అందుకని ఏ సమస్య పరిష్కారానికి అయినా మనం ఉపయోగించే శ్రమతో, పెట్టే పెట్టుబడితో ఎక్కువ ప్రయోజనాన్ని సాధించుకునే గ్రామ ప్రణాళికలు ఉండాలి.

### నీటి వనరుల సమర్థ వినియోగం

నీటి వనరులను సమర్థంగా ఎలా ఉపయోగించుకోవాలి అనే దానికి ఇజ్రాయెలు దేశం ఉదాహరణ. అక్కడ వర్షపాతం తక్కువ. సారవంతమైన భూములు కూడా తక్కువ. తమ దేశంలోని నిస్సారమైన, నీటి సౌకర్యం లేని, అధిక ఉష్ణోగ్రత గల భూముల్లో ఒక నిర్దిష్ట ప్రణాళిక ద్వారా సమస్యలను అధిగమించి పంటలను పెంచుకోవడం జరిగింది. అంచెలంచెలుగా ఇప్పటికే అభివృద్ధి చెంది, ఇతర దేశాలకు ఆహార ఉత్పత్తులను ఎగుమతి చేసే దశకు చేరుకుంది. పడిన ప్రతి వాన చుక్కను ఒక ప్రణాళిక ద్వారా ఎలా వినియోగించుకోవచ్చో ఇజ్రాయిల్ ఉదాహరణ వలన తెలుసుకోవచ్చు.

భూమిపై పడిన వాననీరు ప్రవాహంగా మారి వేగంగా వెళుతుంది. ఈ నీటి వేగాన్ని మధ్యమధ్యలో రాళ్ళతో చిన్న చిన్న కట్టల ద్వారా తగ్గించాలి. వేగంగా పరుగెత్తే నీటికి అడ్డుకట్టలు వేయడం ద్వారా భూమిలో నీటి మట్టం పెరగడమే కాకుండా భూసారం కొట్టుకుపోకుండా ఆపగలం. చెట్లను పెంచడం ద్వారా కూడా నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించగలం. వాన నీటిని నిల్వ ఉంచడానికి చెరువులను, కుంటలను ఊట చెరువులుగా మార్చుకోవచ్చు.

### కుటుంబాలకు పోషకాహారం

ఒక గ్రామంలో కొన్ని కుటుంబాలు ఉంటాయి. ఆ కుటుంబాలు తమ పెరట్లో కూరగాయలు, ఆకుకూరలు, బొప్పాయి వంటివి పెంచుకుంటే ఆ కుటుంబాలకు పోషకాహారం లభిస్తుంది. తమ అవసరాలు పోను మిగిలినవి అమ్మడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. అంతే గాకుండా కూరగాయల కొనుగోలుకై ఆ కుటుంబం వినియోగించే డబ్బును ఇతర అవసరాలకు వినియోగించవచ్చు. ఆ విధంగా గ్రామ ప్రణాళిక ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ కుటుంబాలు ఎక్కువ లాభాలు పొందవచ్చు. గ్రామంలో ఉండే బంజరు భూములు, ఇతర ప్రభుత్వ భూములు కొన్ని మహిళా గ్రూపులకు కూరగాయలు, గడ్డి, సీతాఫలం, రేగు లాంటి పండ్ల చెట్లు పెంచడానికి ఇవ్వడం ద్వారా వారికి ఆదాయ మార్గాలు కల్పించవచ్చు. గ్రామ పంచాయితీకి కూడా ఆదాయం లభిస్తుంది.

నీటి వనరులను సమర్థంగా ఎలా ఉపయోగించుకోవాలి అనే దానికి ఇజ్రాయెలు దేశం ఉదాహరణ. అక్కడ వర్షపాతం తక్కువ. సారవంతమైన భూములు కూడా తక్కువ. తమ దేశంలోని నిస్సారమైన, నీటి సౌకర్యం లేని, అధిక ఉష్ణోగ్రత గల భూముల్లో ఒక నిర్దిష్ట ప్రణాళిక ద్వారా సమస్యలను అధిగమించి పంటలను పెంచుకోవడం జరిగింది. అంచెలంచెలుగా ఇప్పటికే అభివృద్ధి చెంది, ఇతర దేశాలకు ఆహార ఉత్పత్తులను ఎగుమతి చేసే దశకు చేరుకుంది. పడిన ప్రతి వాన చుక్కను ఒక ప్రణాళిక ద్వారా ఎలా వినియోగించుకోవచ్చో ఇజ్రాయిల్ ఉదాహరణ వలన తెలుసుకోవచ్చు.

ఈ విధంగా గ్రామ ప్రజలు తమ అభివృద్ధి కోసం తమ గ్రామాభివృద్ధి కోసం అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలో ప్రణాళికలు రూపొందించుకోవాలి. గ్రామ ప్రణాళికలు లెక్కలు చెప్పడం కోసమో, ప్రచారం కోసమో కాకుండా ఏ పేద ప్రజలకైతే అవసరమో వారి సమస్యలను పరిష్కరించి వారి జీవిత పరిస్థితులు మెరుగు పరిచేవిగా ఉండాలి. ★

# ప్రతి చేతికి పని ప్రతి బిడ్డకి చదువు

చదువు మనిషిలోని అంతర్గత శక్తులను వెలుపలికి తీసి మనిషిలో మార్పుకు లేదా మనిషి అభివృద్ధి చెందడానికి సాయపడే ఆయుధం వంటిది. అంతేకాక, సమాజాభివృద్ధికి, వ్యక్తిగత వికాసం పెరగడానికి, నైపుణ్యం మెరుగు పరుచుకోవడానికి, విజ్ఞానం పెంచుకోవడానికి సహాయపడేది చదువు.

ఇంకా సులువుగా చెప్పాలంటే శ్రమను తగ్గించుకుని ఎక్కువ పనిని తేలికగా చేసి ఎక్కువ ఫలితాన్ని సాధించడంలో మనిషి అనుభవాల సారమే విద్య. తనను ముందుకు సాగకుండా అడ్డుకునే వాటితో ఎలా పోరాడాలో నేర్చుకోవడమే విద్య. సరైన చదువు మనిషి అభివృద్ధికి తోడ్పడటమే కాక సామాజిక స్పృహ పెంచడానికి దోహదపడుతుంది.

ప్రపంచంలో మూడవ వంతు మంది నిరక్షరాస్యులు మన దేశంలో ఉన్నారు. ఎక్కువ మంది అసలు బడి ముఖం చూడని వారు. ఒకవేళ కొంతమంది బడిలో చేరినా మధ్యలో మానివేస్తారు. ఈ పిల్లల్లో అత్యధికులు సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారేనని తెలుస్తున్నది. భారతదేశం లాంటి వనరులు పరిమితంగా ఉన్న, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మానవ వనరుల అభివృద్ధి జరగాలంటే విద్యపై ప్రత్యేక శ్రద్ధ అత్యవసరం. ఎవరెవరు ఏయే కారణాల వల్ల చదువుకోలేక పోతున్నారో ఆయా కారణాలు పరిశీలించి అందుకవసరమైన వనరులు సమకూర్చాలి.

నానాటికి విద్యను వ్యాపారం చేసే ధోరణిని అరికట్టాలి. ఆసక్తికరంగా సృజనాత్మక విద్యను బోధించే పద్ధతులు ప్రవేశ పెట్టి వాటిని అమలు చేయాలి. పిల్లలను బడికి పంపడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని, వనరులను పెద్దలకు కలిగించేందుకు శ్రద్ధ చూపాలి. పేదవారి కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలు అవసరం అయిన వారికి చేరడం లేదనేది ఓ చేదు నిజం.




**ఇప్పటికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా అ,ఆ లు రాని వారు ఎందరో. సగం మంది కూడా చదవని మన దేశంలో 4 కోట్ల మంది నిరుద్యోగులుగానే ఉన్నారు. ప్రపంచంలో 90 కోట్ల మంది నిరక్ష్యరాస్యులలో 45 కోట్ల మంది నిరక్ష్యరాస్యులు భారతదేశంలో ఉన్నారు.**

పూర్వకాలంలో విద్య అంటే వేటాడటం. ఆహార సేకరణ. ఇవి తండ్రి నుండి బిడ్డ నేర్చుకునేవాడు. ఇవే తరువాత తరాలకు నేర్పబడేవి. చదువు నేర్చుకోవడం అంటే మనం చేసే పనిలో సులువు నేర్చుకోవడమే. పురాణ కాలంలో విద్య రాజులకు, కొందరికి మాత్రమే పరిమితమైంది. స్త్రీలు, ఇతర కులాల వారికి విద్య నేర్పడం నిరాకరించడమైంది. బ్రిటిష్ వారి కాలంలో వారికి కావలసిన క్రింది స్థాయి ఉద్యోగాలకు కావలసిన చదువులకు మాత్రమే అవకాశముండినది.

నేటి విద్యా విధానంలో మనం రాజ్యాంగంలో రాసుకున్నట్టు 14 సంవత్సరాల వయస్సున్న బాలబాలికలందరికి ప్రాథమిక విద్య అమలు జరపాలనుకున్నాం. ఇప్పటికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా అ,ఆ లు రాని వారు ఎందరో. సగం మంది కూడా చదవని మన దేశంలో 4 కోట్ల మంది నిరుద్యోగులుగానే ఉన్నారు. ప్రపంచంలో 90 కోట్ల మంది నిరక్ష్యరాస్యులలో 45 కోట్ల మంది నిరక్ష్యరాస్యులు భారతదేశంలో ఉన్నారు. విద్యకోసం కేంద్రం, రాష్ట్రం చేసే ఖర్చు తక్కువగానే ఉంది. విద్యారంగాన్ని అనుత్పాదక రంగంగా భావించడం వల్ల ఇలాంటి పరిస్థితి ఎదురవుతున్నది.

ఇంగ్లీషు వాడు పోయి ఇంతకాలమైనా, ఇంగ్లీష్ పై మోజు పోలేదు. నానాటికీ పెరిగిపోతున్నది. ఎల్.కె.జి నుండి ఇంగ్లిష్ మీడియం అంటూ పసిపాపల సహనానికి పరీక్ష పెడుతున్నారు. దీనివల్ల 2 సం॥ నుండి చదువుల కోసం ఉరుకులు, పరుగులు, ఆటలు పాటలు ఉండవు. బాల్యమంతా భయంతో గడపడం, పరీక్షలే పరీక్షలు. స్కూలులోనూ, ఇంట్లోనూ ఎప్పుడూ హోంవర్కు, గొంతులు కోసుకునే పోటీ, ర్యాంకు రాకపోతే కుప్పకూలిపోవడం, పేదపిల్లలకంటే, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారి కంటే తామే గొప్పవారనుకోవడం. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన పిల్లలు రేపు పెరిగిన తరువాత సమానత్వపు భావనలు ఎలా కలిగి ఉంటారు?

ఇంగ్లీష్ మీడియం చదువులు ఇలా ఉంటే బడి మానివేసే పిల్లలు ఒకవైపు. మానివేసే పిల్లల్లో అత్యధికులు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారు. చదువుకు అవసరమైన వనరులు లేకపోవడం ఒక కారణం. అయితే అంతంత మాత్రంగా ఉండే వారి ఆసక్తిని చంపే విధంగా మన బోధనా పద్ధతులు, విద్య తీరు తెన్నులు ఉండటం, సంబంధంలేని చదువు, పాఠశాల వాతావరణం సరిగా లేక, ఉపాధ్యాయులు సరిపడినంత లేక, ఇంటి పనుల వల్ల మానివేసే వారెందరో.




ఇక బాలికల విద్య విషయానికి వస్తే మన సమాజం పరస్పర వైరుద్యాలకు పెట్టిందిపేరు. ఒకవైపు ఆదిశక్తి, చదువుల తల్లి అంటూ స్త్రీని అందల మెక్కించేది ఇక్కడే. అంట్లు తోముకుంటూ, ఇల్లాలిగా, తల్లిగా, బాధ్యతలు నెరవేర్చుకుంటే చాల్లే అని చిన్న చూపు చూసేది ఇక్కడే.

మహిళా నిరక్షరాస్యత సామాజిక వ్యవస్థలోని అనేక రుగ్మతలకి దారి తీస్తుంది. స్త్రీ చదువుకుని పరిపాలనా సంబంధిత వ్యవహారాల్లోకి రావడం వలన వైవాహిక బంధాలు, పిల్లల పెంపకం, ఆరోగ్యం, చదువు, కుటుంబ నియంత్రణ వంటివే కాక సమాజం అభివృద్ధి చెందుతుంది.

బాలికలు ఎక్కువగా బడి మానివేయడానికి కారణాలు తల్లిదండ్రుల ఆర్థికస్థోమత, ఇంటి పనులు పిల్లల పెంపకం, ఆడపిల్లకు చదువు అక్కరలేదు అనే భావన, బడిలో సరైన వసతులు లేకపోవడం, ఆచారాలు కట్టుబాట్లు.

స్వేచ్ఛగా, సంతోషంగా ఆటలాడుకుంటూ పెరగవలసిన స్థితిలో బాలికలేకాక బాలురు కూడా కుటుంబం బ్రతకడం కోసం చిన్న తనంలోనే నౌకర్లుగా, సేవకులుగా జీవనం గడుపుతూ దుర్భర పరిస్థితులలో జీవిస్తున్నారు.

చదువుకోవాల్సిన వయస్సులో చదువు లేకుండా పని చేసే బాలలను బాలకార్మికులు అంటారు. దురాశాపరులయిన యజమానులు పిల్లల శ్రమను చౌకగా దోచుకుంటున్నారు. హోటళ్ళలో కప్పులు కడుగుతూ, ప్లేట్లు మోస్తూ, బీడీలు చేస్తూ, నాపరాయి గనులు, సున్నపు బట్టీలు, బాణసంచా తయారీ, పురుగుమందులు, పాదరసం తగరం, బెంజీన్ మొదలయిన ప్రమాదకరమయిన పనుల్లో ఉన్నారు.

**పూర్వకాలంలో విద్య అంటే వేటాడటం. ఆహార సేకరణ. ఇవి తండ్రి నుండి బిడ్డ నేర్చుకునేవాడు. ఇవే తరువాత తరాలకు నేర్పబడేవి. చదువు నేర్చుకోవడం అంటే మనం చేసే పనిలో సులువు నేర్చుకోవడమే.**

ప్రపంచంలో మూడవ వంతు మంది నిరక్షరాస్యులు మన దేశంలో ఉన్నారు. ఎక్కువ మంది అసలు బడి ముఖం చూడని వారు. ఒకవేళ కొంతమంది బడిలో చేరినా మధ్యలో మానివేస్తారు. ఈ పిల్లల్లో అత్యధికులు సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారేనని తెలుస్తున్నది.

**ఇక బాలికల విద్య విషయానికి వస్తే మన సమాజం పరస్పర వైరుధ్యాలకు పెట్టిందిపేరు. ఒకవైపు ఆదిశక్తి, చదువుల తల్లి అంటూ స్త్రీని అందల మెక్కించేది ఇక్కడే. అంట్లు తోముకుంటూ, ఇల్లాలిగా, తల్లిగా, బాధ్యతలు నెరవేర్చుకుంటే చాల్లే అని చిన్న చూపు చూసేది ఇక్కడే.**

ప్రపంచ వ్యాప్తంగా 80 మిలియన్లు ఉంటే, భారత దేశంలో 1.8 కోటి మంది, ఆంధ్రప్రదేశ్‌లో 18 లక్షల మంది బాల కార్మికులు వివిధ రంగాలలో ఉన్నారు. 70 శాతం బాల కార్మికులు వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారు.

"బాల కార్మిక వ్యవస్థ ఉన్నది. అది రాను రాను వికృత రూపం ధరిస్తున్నదీ అంటే అది బిడ్డల పట్ల నమ్మక ద్రోహం. మన నాగరికతకు ఇది మానని గాయం" – యూనిసెఫ్.

ఈ బాల కార్మికులు ఆటపాటలు లేకుండా,చదువు లేకుండా వినోదం, తీరిక సమయం ఏ మాత్రంలేక ఆరోగ్యం, ఆహార పోషణ, ఆరోగ్యకర వాతావరణం లేక వయస్సుకు తగ్గట్టు శరీర తత్వం లేక, నిరాశా నిస్పృహలతో ఉంటున్నారు.

వీరికి శ్రమ ఎక్కువ ఫలితం తక్కువ. నిర్ణీత వేతనం ఉండదు. అమూల్యమైన బాల్యం కోల్పోతున్నారు. నిరాదరణ, నిర్లక్ష్యానికి గురి కావడం జరుగుతున్నది. వీరిపై హింస ఎక్కువ. అరాచక శక్తుల చేతుల్లో పావులుగా మారుతున్నారు.

*పాపం పుణ్యం ప్రపంచ మార్గం*
*కష్టం సౌఖ్యం శ్లేషార్థాలూ*
*ఏమీ ఎరుగని పూవుల్లారా*
*అయిదారేడుల పాపల్లారా*
*మెరుపు మెరిస్తే*
*వానకురిస్తే*
*ఆకసమున హరివిల్లు విరిస్తే*
*అవి మాకే అని ఆనందించే*
*కూనల్లారా! పిట్టల్లారా! పిల్లల్లారా*
*మీదే మీదే సమస్త విశ్వం*
*మీరే ఈ లోకపు భాగ్య విధాతలు*
*మీ హాసంలో మెరుగులు తీరును*
*వచ్చే నాళ్ళ విభా ప్రభాతములు*

*– శ్రీశ్రీ*

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం వల్ల ఖచ్చితంగా భవిష్యత్తులో వ్యక్తుల ఉత్పాదక శక్తి పెరిగి పేదరికం తగ్గుతుంది. ఎవరి మీదో జాలిపడో, అయ్యో పాపం అనుకునో కాక సమాజాభివృద్ధికి, సమానావకాశాలను అందుబాటులోకి తేవడానికోసమైనా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అవసరమని మనం గుర్తించాలి.

ప్రస్తుత సమాజం వ్యక్తిత్వం వికసించని మనుషులతో నిండిన అసంపూర్ణ సమాజం. అందుకే సమిష్టి జీవనం అసాధ్యమయింది. అన్ని వాయిద్యాలు సరిగ్గా వుంటే ఎన్ని వాయిద్యాలు వాయించినా అపశృతి పలకదు. అలాగే ప్రతి వ్యక్తి సంపూర్ణమైన వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటే సమతా సమాజం సాధ్యమవుతుంది. ఈ వ్యక్తిత్వ వికాసం బాల్యదశనుండి విద్య నుండి ప్రారంభం కావాలి."

– గిజుభాయి



**స్వేచ్ఛగా, సంతోషంగా ఆటలాడుకుంటూ పెరగవలసిన స్థితిలో బాలికలేకాక బాలురు కూడా కుటుంబం బ్రతకడం కోసం చిన్న తనంలోనే నౌకర్లుగా, సేవకులుగా జీవనం గడుపుతూ దుర్భర పరిస్థితులలో జీవిస్తున్నారు.**

గ్రామంలో ప్రతీ ఒక్కరినీ విద్యావంతులను చేసే బాధ్యత గ్రామ పంచాయితీలు చేపట్టాలి. అందుకోసం అందుబాటులో ఉన్న అన్ని కార్యక్రమాలను చేపట్టి ప్రతి ఒక్కరి విజ్ఞానాన్ని పెంపొందించాలి.

గ్రామ పంచాయితీలు ఈ కర్తవ్యాలు చేపట్టాలి:

- గ్రామ పంచాయితీ పాలకులకు, ఉపాధ్యాయులకు మధ్య పరస్పరం మంచి సహాయ సహకారాలు, సత్ సంబంధాలు ఉంటే ఆ గ్రామంలో విద్యాభివృద్ధి ఎంతో గణనీయంగా పురోగమిస్తుంది.
- అందరికి ప్రాథమిక విద్య నందించడంలో పాఠశాల కమిటీలు కీలక పాత్ర వహిస్తాయి. పాఠశాల భవన నిర్మాణాలు, ఉపాధ్యాయుల నియామకం. భౌతిక వసతులు సమకూర్చుకోవడం, ఆడపిల్లలకు మరుగుదొడ్ల నిర్మాణం, చంటి పిల్లలను సంరక్షించుకునే కేంద్రాల ఏర్పాటు, వృత్తి విద్యను ప్రవేశ పెట్టడం వంటివి చేయాలి.
- బాలకార్మికుల యజమానులపై కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి.
- తల్లిదండ్రులలో ఆడపిల్లల చదువు పట్ల సరి అయిన అవగాహన కల్పించాలి.
- బాలికలకి 18 సంవత్సరాలు నిండని వారికి పెండ్లి చేయకూడదని హెచ్చరించాలి.

★



అప్పటి కేంద్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్, పంచాయితీరాజ్, కో ఆపరేషన్ శాఖ సహాయ మంత్రి
శ్రీరామ్ సుభాష్ సింగ్ (కుడి నుంచి మొదటి వ్యక్తి) సంస్థను సందర్శించినప్పటి చిత్రం







Printed at: Caxton Printers, Hyd.



1954లో నెలకొల్పిన డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ భవనం.
ఈ శిక్షణా సంస్థే అనేక పరిణామాల అనంతరం “అపార్డ్”గా మారింది.